
సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక
తెలుగు

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | మంగళవారం 21 జనవరి, 2025 | సంపుటి : 03 / సంచిక : 354/ పేజీలు : 8 / వెల : రూ.5/-

గుడ్ న్యూస్.. అరకులోయలో పారాగ్లైడింగ్ ట్రయల్ రన్ సక్సెస్

## ప్రిన్సిపల్ అవినీతి బాగోతానికి...

# అడ్డు లేదా..?

### స్కూల్ ప్రారంభంలోనే అవినీతి అక్రమాలు..!

- ఒకరు హాజరు 70 మందికి ఆన్లైన్ అటెండెన్స్..!
- మద్దికేర ఏపీ మోడల్ బాలికల వసతి గృహంలో అవినీతి..?
- ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్

**కర్నూలు బ్యూరో జనవరి 20 సూర్య న్యూస్** : జిల్లా పరిధిలో ని మద్దికేర





ఏపీ మోడల్ స్కూల్ బాలికల వసతి గృహం లో స్కూల్ ప్రారంభం లోనే ఒకరు హాజరుకాగా,70 మందికి ఆన్లైన్ హాజరు శాతం వేసి, ఉన్నతాధికారులను పక్కదో పట్టిస్తున్న దృశ్యం వెలుగులోకి వచ్చింది. ఈ తతంగం చాలా నెలల నుండి జరుగుతున్నట్లు తెలుస్తోంది. సోమవారం ప్రభుత్వ ఆదేశాల మేరకు స్కూల్ ప్రారంభం కాగా, ఏపీ మోడల్ స్కూల్ గర్ల్స్ హాస్టల్ కు ఒక్కరు హాజరయ్యారు. అయితే 70 మంది ఆన్లైన్ అటెన్షన్ వేయమని, తాత్కాలిక వార్డెన్ ద్వారా ప్రిన్సిపల్ వేయించడం ఏమిటని పలువురు పలు రకాలుగా పేర్కొంటున్నారు. ప్రభుత్వ ధనాన్ని, ప్రభుత్వ సొమ్మును దర్జాగా ఉన్నతాధికారులు ఎవరు అడగాలి, ఎవరు తెలుసుకోవాలని, దృఢ సంకల్పంతో ఈ తతంగం కొన్ని నెలల నుండి జరుగుతున్నట్లు సమాచారం. తాజాగా ఉన్నతాధికారులు సోమవారం అటెండెన్స్ ఎంతమంది వచ్చారు, ఎంతమందికి హాజరు వేశారు అనే వివరాలు విచారణ చేస్తే నిజానిజాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. ఒక విద్యార్థినికి రోజుకు 53.33 పైసలు చొప్పున ప్రభుత్వం నిధులను హాస్టల్కు మంజూరు చేస్తుంది. వారంలో ఐదు రోజులు గుడ్డు, 60 గ్రాములకు పైగా ఉండే విధంగా ప్రభుత్వం నిర్ణయించింది. వారానికి ఒకసారి విద్యార్థినులకు చికెన్ 100 గ్రాములు ఇవ్వాల్సి ఉంది. కానీ వీటిలో కోత విధిస్తూ, ప్రిన్సిపల్ తాత్కాలిక వార్డెన్ ద్వారా బలవంతంగా దొంగ హాజరు వేయిస్తూ, ప్రభుత్వ నిధులను నొక్కేస్తున్నట్లు సమాచారం. ఇందుకు నిదర్శనం పాఠశాల ప్రారంభపు రోజే ఒక విద్యార్థిని రాగా, ఆ విద్యార్థికి కేజీబీవీ నుండి మిడ్ డే మీల్స్ తెప్పించి పెట్టి, 70 మంది హాజరు వేయడం ఏమిటో ఉన్నతాధికారులు సంబంధిత జిల్లా కలెక్టర్, డీఈవో, ఏపీసి,జి సి డి వో, అధికారులు విచారణ జరిపించి నిజాలను తేల్చాలని అవినీతిని లేకుండా చేయాలని ప్రజలు, విద్యార్థినిల తల్లిదండ్రులు కోరుతున్నారు. మద్దికేర ఏపీ మోడల్ స్కూల్ గర్ల్స్ హాస్టల్ లో ప్రారంభపురోజే ఒక విద్యార్థిని హాజరుకాగా 70 మంది హాజర శాతం వేయడం ఏమిటని, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు ఫిర్యాదును చేస్తున్నట్లు కూడా కొందరు పేర్కొంటున్నారు.

---


### మరో జన్మ ఉంటే తెలుగువాడిగానే పుట్టించాలని

# దేవుడిని కోరుకుంటున్నా..

- ఏ దేశమైనా యువత వల్లే అభివృద్ధి చెందుతుంది
- అందుకే రాజకీయాల్లోకి వచ్చేలా యువతను ప్రోత్సహిస్తున్నాం
- యూరప్‌లోని 12 దేశాల నుంచి వ్యాపారవేత్తలు
- ఈ సమావేశానికి రావడం ఎంతో ఆనందంగా ఉంది
- ప్రపంచంలోని అన్ని దేశాల్లోనూ తెలుగువారుంటారని,
- అవకాశం ఉన్న ప్రతిచోటుకీ మనవాళ్లు వెళ్లిపోతారు
- అన్ని దేశాల్లో తెలుగువాళ్ల ఫుట్ ప్రింట్ ఉంటుంది
- నేను జైల్లో చేసిన న్యాయ పోరాటానికి మద్దతుగా నిలిచారు
- అప్పుడు ఇన్ని దేశాల్లో తెలుగువాళ్లు ఉన్నారా? అని ఆశ్చర్యపోయా
- మరో జన్మ ఉంటే తెలుగువాడిగానే పుట్టించాలని దేవుడిని కోరుకుంటున్నా..
- యువతలో సరికొత్త ఆలోచనలు రావాలి. చైతన్యవంతులు కావాలి
- ఆ రోజుల్లో ఐటీకి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చా..
- హైదరాబాద్‌లో భూములు అమ్ముకోవద్దని అనేకమందికి చెప్పా..
- ఇక్కడి భూములకు మంచి ధర వస్తుందని ఆనాడే చెప్పా..
- తెలంగాణలో అత్యధిక తలసరి ఆదాయానికి హైదరాబాద్ సంపదే కారణం
- చదువులో ఆడపిల్లలపై వివక్ష చూపించొద్దని ఆనాడే చెప్పాను..
- ఇప్పుడు ఏ ఐటీ కంపెనీకి వెళ్లినా అమ్మాయిలు కనిపిస్తున్నారు
- ప్రస్తుతం యువకుల కంటే యువతులకే ఎక్కువ ఆదాయం వస్తోంది
- వాస్తవానికి పురుషుల కంటే మహిళలే తెలివైన వాళ్లు..: సీఎం చంద్రబాబు

..2వ పేజీలో

**జ్యూరిచ్:** ఏ దేశమైనా యువత వల్లే అభివృద్ధి చెందుతుందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. అందుకే రాజకీయాల్లోకి వచ్చేలా యువతను ప్రోత్సహించినట్లు చెప్పారు. రాష్ట్రానికి పెట్టుబడులు సాధించడమే లక్ష్యంగా ప్రపంచ



---



### ఆ సమయం నా జీవితంలో

# అత్యంత కష్టమైన కాలం

**: మంత్రి లోకేశ్**

ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులు సాధించడమే లక్ష్యంగా ప్రపంచ ఆర్థిక సదస్సులో పాల్గొనేందుకు దావోస్ వెళ్లిన సీఎం చంద్రబాబు బృందం జ్యూరిచ్‌లో అక్కడి తెలుగు పారిశ్రామికవేత్తలతో భేటీ అయింది. 2

ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులు సాధించడమే లక్ష్యంగా ప్రపంచ ఆర్థిక సదస్సులో పాల్గొనేందుకు దావోస్ వెళ్లిన సీఎం చంద్రబాబు బృందం జ్యూరిచ్‌లో అక్కడి తెలుగు పారిశ్రామికవేత్తలతో భేటీ అయింది. సీఎం చంద్రబాబు ఏం చెబుతారోనని వచ్చిన వ్యాపారవేత్తలు, యూరప్ ఎన్నారై తెదేపా సభ్యులకు ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ కృతజ్ఞతలు తెలిపారు. పిలవగానే ఇంత మంది వస్తారని తాను ఊహించలేదన్నారు. ఇక్కడి తెలుగు పారిశ్రామికవేత్తలను చూస్తుంటే జ్యూరిచ్‌లో ఉన్నామా.. లేక జువ్వలపాలెంలో ఉన్నామా అర్థం కావడం లేదని హర్షం (నవ్వుతూ) వ్యక్తం చేశారు. "తెలుగు జాతి సత్తా ప్రపంచానికి తెలియజేసిన వ్యక్తి చంద్రబాబు. ఆయన.. చేతిలో ఫైళ్లు పట్టుకొని న్యూయార్క్ వీధుల్లో తిరిగారు. ఆనాడు ఆయన విజన్-2020 అంటే ఎంతో మంది ఎగతాళి చేశారు. కానీ, ఇవాళ హైదరాబాద్‌ను చూస్తే.. ఆయన ఆనాడు చెప్పిన ప్రతి మాట నిజమని నమ్మాల్సిందే. ఐటీ అభివృద్ధికి చంద్రబాబు ఎంతో కృషి చేశారు. చంద్రబాబు ఒక ఎనర్జీ. ఆయన వద్ద ఎన్నో గొప్ప ఆలోచనలుంటాయి. ఆయన జీవితం చూస్తే.. అనేక ఇబ్బందులు ఎదుర్కొని పైకి ఎదిగిన వ్యక్తి"

**అప్పుడూ ప్రజల గురించే ఆలోచించారు..** "కేవలం

---

'నారా లోకేశ్‌కు డిప్యూటీ సీఎం' అంశం..

## తెదేపా అధిష్ఠానం

# కీలక ఆదేశాలు

- ఈ అంశంపై ఎవరూ మాట్లాడవద్దని పార్టీ నేతలను ఆదేశం
- ఎవరూ మీడియా వద్ద బహిరంగ ప్రకటనలు చేయవద్దు
- ఏ నిర్ణయమైనా కూటమి నేతలు కూర్చొని మాట్లాడుకుంటారని స్పష్టం చేసింది
- వ్యక్తిగత అభిప్రాయాలను పార్టీపై రుద్దవద్దు

**అమరావతి:** ఏపీ మంత్రి నారా లోకేశ్‌ను డిప్యూటీ సీఎం చేయాలన్న డిమాండ్లు వినిపిస్తోన్న నేపథ్యంలో తెదేపా అధిష్ఠానం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ అంశంపై ఎవరూ మాట్లాడవద్దని పార్టీ నేతలను ఆదేశించింది. ఎవరూ మీడియా వద్ద బహిరంగ ప్రకటనలు చేయవద్దని సూచించింది. ఏ నిర్ణయమైనా కూటమి నేతలు కూర్చొని మాట్లాడుకుంటారని స్పష్టం చేసింది. వ్యక్తిగత అభిప్రాయాలను పార్టీపై రుద్దవద్దని పేర్కొంది. ఇటీవల సీఎం చంద్రబాబు మైదుకూరు పర్యటనలో ఉన్నప్పుడు కడప జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. నారా లోకేశ్‌కు ఉపముఖ్యమంత్రి పదవి ఇవ్వాలని తన అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. ఆ తర్వాత పలువురు నేతలు ఇదే అంశంపై బహిరంగంగా మాట్లాడారు. పార్టీతో సంబంధం లేకపోయినప్పటికీ.. ఎవరి వ్యక్తిగత అభిప్రాయాలను వారు చెబుతున్నారు. మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ, రాజమండ్రి అర్బన్ ..2వ పేజీలో

---

## రాష్ట్రానికి పెట్టుబడులు..

# సాధించడమే లక్ష్యం..!!

రాష్ట్రానికి పెట్టుబడులు సాధించడమే లక్ష్యంగా ప్రపంచ ఆర్థిక సదస్సులో పాల్గొనేందుకు దావోస్ వెళ్లిన సీఎం చంద్రబాబు జ్యూరిచ్‌లో అక్కడి పారిశ్రామిక వేత్తలతో భేటీ అయ్యారు.

### జ్యూరిచ్‌లో పారిశ్రామికవేత్తలతో చంద్రబాబు భేటీ

- పెట్టుబడులు పెట్టేందుకు ఆంధ్రప్రదేశ్ అనుకూలంగా ఉంది
- పెద్ద ఎత్తున ఇన్వెస్ట్ చేసేందుకు ముందుకు రావాలి
- ఇప్పటి వరకు పశ్చిమాసియా, అమెరికా దేశాలకు పెద్దఎత్తున ప్రవాసాంధ్రులు తరలివెళ్లారు..
- ఇప్పుడు యూరప్‌లోనూ విస్తృత అవకాశాలు ఉన్నాయి
- వర్కర్లకు ఇమ్మిగ్రేషన్ పాలసీలు అనుకూలంగా మారుతున్నాయి
- యూరప్‌లో క్రిప్టో తరహా ఆర్థిక వ్యవస్థను స్టార్టప్‌గా పెట్టాం
- ఏపీని క్రిప్టోజోన్, క్రిప్టో ఇన్నోవేషన్ హబ్‌గా తీర్చిదిద్దే అవకాశముంది
- పలు ఆసక్తికర ప్రశ్నలు అడిగి సమాధానాలు తెలుసుకున్న సీఎం
- అనుమతులన్నీ 15 రోజుల్లో ఇచ్చేలా ఎకనమిక్ డెవలప్‌మెంట్ బోర్డు ఏర్పాటు చేశాం
- ఏపీలో తీరప్రాంతం, విశాలమైన రోడ్లు, ఎయిర్ కనెక్టివిటీ ఉన్నాయి

2లో

దావోస్ ప్రపంచ ఆర్థిక సదస్సులో పాల్గొనేందుకు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అక్కడకు చేరుకున్నారు.



రాష్ట్రానికి పెట్టుబడులు సాధించడమే లక్ష్యంగా ప్రపంచ ఆర్థిక సదస్సులో పాల్గొనేందుకు దావోస్ వెళ్లిన సీఎం చంద్రబాబు బృందం జ్యూరిచ్‌లో అక్కడి తెలుగు పారిశ్రామికవేత్తలతో భేటీ అయింది. పెట్టుబడులు పెట్టేందుకు ఆంధ్రప్రదేశ్ అనుకూలంగా ఉందని, పెద్ద ఎత్తున ఇన్వెస్ట్ చేసేందుకు ముందుకు రావాలని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. 'జాబ్స్ ఫర్ తెలుగు' కార్యక్రమంలో భాగంగా ఏపీలోనూ, యూరప్ లోనూ ఉద్యోగ, ఉపాధి, పెట్టుబడి అవకాశాలపై తెలుగు పారిశ్రామిక వేత్తలు ప్రెజెంటేషన్ ఇచ్చారు. ఇప్పటి వరకు పశ్చిమాసియా, అమెరికా దేశాలకు పెద్దఎత్తున ప్రవాసాంధ్రులు తరలివెళ్లారని, ఇప్పుడు యూరప్‌లోనూ విస్తృత

సూర్య


# దావోస్‌లో తెలుగు రాష్ట్రాల పెట్టుబడుల రేస్..

## జ్యూరిక్‌లో చంద్రబాబు, రేవంత్ భేటీ

**దావోస్ ప్రపంచ ఆర్థిక సదస్సులో పాల్గొనేందుకు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అక్కడకు చేరుకున్నారు. ఈ సందర్భంగా జ్యూరక్ విమానా శ్రయంలో చంద్రబాబును రేవంత్ రెడ్డి కలిశారు. ఈ భేటీకి తెలంగాణ మంత్రి శ్రీధర్‌బాబు, ఏపీ మంత్రి నారా లోకేష్, కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు తదితరులు హాజరయ్యారు.** తెలుగు రాష్ట్రాలు ఏపీ, తెలంగాణ మధ్య పెట్టుబడుల రేస్ మొదలైంది. రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు దావోస్‌ను టార్గెట్ చేసుకున్నారు. తమ తమ రాష్ట్రాలకు పెట్టుబడులు ఆకర్షించడానికి పోటీపడుతున్నారు. దావోస్‌లో జరిగే ప్రపంచ ఆర్థిక సదస్సులో పాల్గొనేందుకు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, తెలంగాణ రేవంత్ రెడ్డి జ్యూరక్ చేరుకున్నారు. జ్యూరక్ విమానాశ్రయంలో చంద్రబాబును రేవంత్ రెడ్డి కలిశారు. ఈ భేటీకి తెలంగాణ మంత్రి శ్రీధర్‌బాబు, ఏపీ మంత్రి నారా లోకేష్, కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు తదితరులు హాజరయ్యారు. రెండు రాష్ట్రాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, వివిధ పెట్టుబడులపై ముఖ్యమంత్రుల మధ్య చర్చ జరిగింది. జ్యూరిక్ విమానాశ్రయంలో సీఎం చంద్రబాబు నాయుడు,



మంత్రులకు యూరప్ టీడీపీ ఫోరం సభ్యులు, ప్రవాసాంధ్రులు స్వాగతం పలికారు. అలాగే జ్యూరక్‌లోని హొటల్ హిల్టన్‌లో "తెలుగు డయాస్పోరా మీట్"లో చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. యూరప్ దేశాల్లో నివసిస్తున్న తెలుగు పారిశ్రామికవేత్తలు..పలు కంపెనీల CEOలు పాల్గొన్నారు. దావోస్‌లో తనకు స్వాగతం పలికిన యూరఫ్‌లోని తెలుగు వారికి సీఎం చంద్రబాబు నాయుడు



కృతజ్ఞతలు తెలిపారు. దావోస్‌లో వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సుకు జ్యూరిచ్ వెళ్లిన ఏపీ అత్యున్నత స్థాయి బృందంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో పాటు మంత్రులు నారా లోకేష్, టీజీ భరత్, అధికారుల బృందం, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఉన్నారు.

### రాష్ట్రానికి పెట్టుబడులు...


# సాధించడమే లక్ష్యం..!!

**(మొదటిపేజి తరువాయి)** అవకాశాలు ఉన్నాయని చెప్పారు. వర్కర్లకు ఇమ్మిగ్రేషన్ పాలసీలు అనుకూలంగా మారుతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా యూరప్‌లో తెలుగు యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలకు సంబంధించిన పుస్తకాన్ని చంద్రబాబు ఆవిష్కరించారు. యూరప్‌లో క్రిప్టో తరహా ఆర్థిక వ్యవస్థను స్టార్టప్‌గా పెట్టామని తెలుగు పారిశ్రామిక వేత్తలు వివరించారు. ఏపీని క్రిప్టోజోన్, క్రిప్టో ఇన్నోవేషన్ హబ్‌గా తీర్చిదిద్దే అవకాశముందని తెలిపారు. దీనిపై చంద్రబాబు పలు ఆసక్తికర ప్రశ్నలు అడిగి సమాధానాలు తెలుసుకున్నారు. ఆయన వెంట కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, మంత్రి నారా లోకేశ్, ఎంపీ టీజీ భరత్ ఉన్నారు. ఏపీలో మ్యానుఫ్యాక్చరింగ్, ఆర్ అండ్ డీ, మెకానికల్, ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్, ప్రెసిషన్ ఇన్‌స్ట్రుమెంట్స్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని నారా లోకేశ్ కోరారు. పరిశ్రమల ఏర్పాటుకు ఏపీలో పూర్తి సానుకూల వాతావరణం ఉందన్నారు. "మా ప్రభుత్వం ఇన్వెస్టర్ ఫ్రెండ్లీ విధానాలు అమలు చేస్తోంది. దేశంలో ఎక్కడా లేని విధంగా పారిశ్రామిక ప్రోత్సాహకాలు ఇస్తున్నాం. అనుమతులన్నీ 15 రోజుల్లో ఇచ్చేలా ఎకనమిక్ డెవలప్‌మెంట్ బోర్డు ఏర్పాటు చేశాం. ఏపీలో తీరప్రాంతం, విశాలమైన రోడ్లు, ఎయిర్ కనెక్టివిటీ ఉన్నాయి. విశాఖపట్నం, కాకినాడ, కృష్ణపట్నం నౌకాశ్రయాలు ఉన్నాయి. త్వరలో భోగాపురం ఎయిర్‌పోర్టు, మచిలీపట్నం, రామాయపట్నం పోర్టులు అందుబాటులోకి వస్తాయి" అని లోకేశ్ తెలిపారు.

### మరో జన్మ ఉంటే తెలుగువాడిగానే పుట్టించాలని

# దేవుడిని కోరుకుంటున్నా..

**(మొదటిపేజి తరువాయి)** ఆర్థిక సదస్సులో పాల్గొనేందుకు దావోస్ వెళ్లిన ఆయన జ్యూరిచ్‌లో అక్కడి పారిశ్రామికవేత్తలతో భేటీ అయ్యారు. యూరప్‌లోని 12 దేశాల నుంచి వ్యాపారవేత్తలు ఈ సమావేశానికి రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ప్రపంచంలోని



అన్ని దేశాల్లోనూ తెలుగువారుంటారని, అవకాశం ఉన్న ప్రతిచోటుకీ మనవాళ్లు వెళ్లిపోతారని చెప్పారు. "అన్ని దేశాల్లో తెలుగువాళ్ల ఫుట్ ప్రింట్ ఉంటుంది. అదే మన గొప్పతనం. తెలుగువాళ్లు ఎక్కడైనా గొప్పగా పని చేస్తారు. రాణిస్తారు. పట్టుదల ఎక్కువ. నైపుణ్యాలు పెంచుకుంటారు. నేను జైల్లో చేసిన న్యాయ పోరాటానికి మద్దతుగా నిలిచారు. అప్పుడు ఇన్ని దేశాల్లో తెలుగువాళ్లు ఉన్నారా? అని ఆశ్చర్యపోయా. మరో జన్మ ఉంటే తెలుగువాడిగానే పుట్టించాలని దేవుడిని కోరుకుంటున్నా. యువతలో సరికొత్త ఆలోచనలు రావాలి. చైతన్యవంతులు కావాలి" "ఆ రోజుల్లో ఐటీకి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చా. అనేక మంది యువత గ్రామాల నుంచి నగరాలకు వచ్చి ఇంజినీరింగ్ విద్యను అభ్యసించి, ఐటీ రంగంలోకి వచ్చారు. హైదరాబాద్‌లో భూములు అమ్ముకోవద్దని అనేకమందికి చెప్పా. ఇక్క డి భూములకు మంచి ధర వస్తుందని ఆనాడే చెప్పా. తెలంగాణలో అత్యధిక తలసరి ఆదా యానికి హైదరాబాద్ సంపదే కారణం. చదువులో ఆడపిల్లలపై వివక్ష చూపించొద్దని ఆనా డే చెప్పాను. ఇప్పుడు ఏ ఐటీ కంపెనీకి వెళ్లినా అమ్మాయిలు కనిపిస్తున్నారు. ప్రస్తుతం యు వకుల కంటే యువతులకే ఎక్కువ ఆదాయం వస్తోంది. వాస్తవానికి పురుషుల కంటే మహి ళలే తెలివైన వాళ్లు. పరిశోధనలు కూడా అదే చెబుతున్నాయి" అని చంద్రబాబు అన్నారు.

### గ్రామాల్లో కొత్త క్లస్టర్ల విభజన, గ్రేడ్ల కేటాయింపుపై

# కమిటీ ఏర్పాటు..!!

**(మొదటిపేజి తరువాయి)** సరఫరా, వీధి దీపాల నిర్వహణ, అంతర్గత రోడ్ల నిర్మాణం, పారిశుద్ధ్య మెరుగుదలకు తగినంత మంది సిబ్బంది ఉండాలన్నారు. వీటిపై అధ్యయనం చేసి పంచాయతీల్లో పరిపాలన సులభతరం చేసేందుకు కమిటీ వేయాలని డిప్యూటీ సీఎం చెప్పారు. కొత్త క్లస్టర్ల విభజన, గ్రేడ్ల కేటాయింపుపై ఈ కమిటీ ప్రభుత్వానికి సిఫార్సులు చేయనుంది. పంచాయతీరాజ్ శాఖ నుంచి నలుగురు ఉన్నతాధికారులతో కమిటీ ఏర్పాటు కానుంది. జిల్లా ఒక యూనిట్ ప్రాతిపదికన రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఉన్న పంచాయతీల ఆదాయం, జనాభాను ప్రాతిపదికన జిల్లాల కలెక్టర్లు ఇచ్చిన నివేదికలను కమిటీ పరిశీలిస్తుంది. వీటిని కమిటీ పరిశీలించిన తర్వాత పంచాయతీల క్లస్టర్ గ్రేడ్ల విభజనకు సంబంధించిన సిఫార్సులను ప్రభుత్వానికి కమిటీ నివేదించనుంది. దీనిని అనుసరించి గ్రేడ్ల ప్రకారం పంచాయతీ, సచివాలయ సిబ్బందిని పంపిణీ చేయడానికి మార్గదర్శకాలను రూపొందిస్తారు.

### 'నారా లోకేశ్‌కు డిప్యూటీ సీఎం' అంశం..

# తెదేపా అధిష్ఠానం కీలక ఆదేశాలు

**(మొదటిపేజి తరువాయి)** ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు కూడా నారా లోకేశ్‌ను డిప్యూటీ సీఎంను చేయాలని బహిరంగంగా వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో ఎవరి వ్యక్తిగత అభిప్రాయాలు వారు చెప్పడం సరికాదని పార్టీ అధిష్ఠానం భావించింది. ఇలాంటి సున్నితమైన అంశాలపై కూటమి నేతలు చర్చించి నిర్ణయం తీసుకుంటారని స్పష్టత ఇచ్చింది. ఈ నేపథ్యంలో ఈ అంశంపై ఎవరూ మాట్లాడవద్దని పార్టీ నేతలకు ఆదేశాలు జారీ చేసింది.

### ఆ సమయం నా జీవితంలో

# అత్యంత కష్టమైన కాలం



**(మొదటిపేజి తరువాయి)** రాజకీయాలే కాదు.. వ్యాపార రంగాల్లోనూ అనుభవం ఉన్న వ్యక్తి. ఆయన మూడు సంస్థలు పెట్టి విఫలమైనా.. ఏమాత్రం అధైర్యపడకుండా పట్టుదలతో నాలుగో సంస్థ (హెరిటేజ్)ను స్థాపించారు. అనుకున్నది సాధించారు. రాజకీయాల్లో ఎన్నో ఎత్తుపల్లాలుంటాయి. ఆయన్ను అరెస్టు చేసిన సమయం నా జీవితంలో అత్యంత కష్టమైన సమయం. కానీ, ఆయన మాత్రం భయపడలేదు. ఆ సమయంలోనూ ప్రజల గురించే ఆలోచించారు. ప్రపంచం, దేశం మొత్తం ఆయన వైపు చూసే విధంగా చంద్రబాబు ఎదిగారు. పారిశ్రామికవేత్తగా, రాజకీయనేతగా అహర్నిశలూ శ్రమించారు"

**ప్రపంచానికి ఏపీ అంటే ఏమిటో చూపించాలనుకుంటున్నాం...** అందరూ 'ఎన్ఆర్ఐ' అంటారు. కానీ, మీరంతా 'మోస్ట్ రిలయబుల్ ఇండియన్స్'. 2019-24 వరకూ రాష్ట్రం పరువుపోతోందని అంతా బాధపడ్డారు. కలిసికట్టుగా పోరాడితేనే దుష్టశక్తులను వెళ్లగొట్టొచ్చని సమష్టిగా పనిచేశాం. మానవ వనరుల మంత్రిగా తెలుగువాళ్ల నైపుణ్యం పెంచే ప్రయత్నాలు చేస్తున్నాం. 'ఓమ్ క్యాప్' అనే సంస్థ ద్వారా మిడిల్ ఈస్ట్‌కు వెళ్లే తెలుగువారి అభ్యున్నతికి కృషి చేస్తున్నాం. సీఎం చంద్రబాబుతో కలిసి పని చేయడం మామూలు విషయం కాదు. ఇప్పుడు రాష్ట్రం కష్టాల్లో ఉంది. ఏపీ పునర్నిర్మాణం కోసం అంతా కలిసి పనిచేయాలి. మీ సహకారం, తోడ్పాటు రాష్ట్రానికి అవసరం. రానున్న ఐదేళ్లలో ఏపీ అంటే ఏమిటో ప్రపంచానికి చూపించాలనుకుంటున్నాం" అని మంత్రి లోకేశ్ అన్నారు.

### పవన్ భద్రతపై జనసైనికులు ఆందోళన ఇందుకే..

# వరుసగా 4 ఘటనలు

**పవన్ భద్రతకు సంబంధించి ప్రతి అంశాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నామని ఏపీ పోలీసులు చెబుతున్నారు. కానీ పదే, పదే భద్రతావైఫల్యంపై అటు జనసేన నాయకులు, కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పవన్‌కు భద్రతను పెంచాలని.. జెడ్ లేదా జెడ్ ప్లస్ కేటగిరి భద్రత ఇవ్వాలని కోరుతున్నారు....**



జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ భద్రతపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు జనసేన నేతలు,.. అభిమానులు. డిప్యూటీ సీఎంగా, జనసేన అధినేతగా ఉన్న పవన్ కల్యాణ్‌కు వై ప్లస్ సెక్యూరిటీ ఉన్నా.. ఈ మధ్య జరుగుతున్న వరుస ఘటనలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అసలు పవన్ సెక్యూరిటీ లాప్స్‌లో ఇప్పటివరకు ఏమేం జరిగింది. ఒక్కో ఘటనను క్లియర్‌గా తెలుసుకుందాం

**ఇన్సిడెంట్ -1**

గత డిసెంబర్‌లో పవన్‌ను చంపేస్తామని బెదిరింపు కాల్

తిరువూరుకు చెందిన వ్యక్తి మద్యం మత్తులో కాల్ చేశాడని గుర్తింపు

గతేడాది డిసెంబర్‌లో పవన్ కల్యాణ్‌ను చంపేస్తామంటూ ఆయన ఓఎస్డీ వెంకటకృష్ణకు ఓ వ్యక్తి ఫోన్ చేసి బెదిరించారు. దీంతో అప్రమత్తమైన విజయవాడ పోలీసులు.. నిందితుడిని అరెస్టు చేశారు. ఎన్టీఆర్ జిల్లా తిరువూరుకు చెందిన నూక మల్లికార్జునరావును అదుపులోకి తీసుకున్నారు. అతను మద్యం మత్తులో ఉండి ఇలా చేశాడని గుర్తించారు.

**ఇన్సిడెంట్ -2**

పవన్ మన్యం పర్యటనలో నకిలీ ఐపీఎస్ హడావుడి

ఫేక్ ఐపీఎస్ సూర్యప్రకాశ్‌ను అరెస్ట్ చేసిన పోలీసులు

ఇటీవల పవన్‌కల్యాణ్ మన్యం పర్యటనలో నకిలీ ఐపీఎస్ హడావుడి అంశం కూడా పెద్ద చర్చే జరిగింది. పార్వతీపురం మన్యం జిల్లాలో పవన్ పర్యటించారు. ఈ సమయంలోనే సెక్యూరిటీ లోపం వెలుగులోకి వచ్చింది. సమాచారమందుకున్న వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు.. ఫేక్ ఐపీఎస్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఐపీఎస్ యూనిఫారమ్‌లో వచ్చిన వ్యక్తిని సూర్య ప్రకాష్‌గా గుర్తించారు అధికారులు.

**ఇన్సిడెంట్ -3**

విజయవాడ బుక్ ఫెయిర్‌లో విద్యుత్ అంతరాయం

పవన్ బుక్ ఫెయిర్‌లో ఉండగానే కరెంట్ కట్

కొద్దిరోజుల క్రితం విజయవాడలో జరిగిన బుక్ ఫెయిర్‌లోనూ ఇలాంటి సంఘటన చోటు చేసుకుంది. పవన్ బుక్ స్టాల్స్ దగ్గర ఉండగా విద్యుత్‌కు అంతరాయం ఏర్పడింది. దీంతో పవన్ భద్రతాధికారులు వెంటనే అప్రమత్తమయ్యారు. ఇలా ఎందుకు జరిగిందని నిర్వాహకులను ఆరా తీశారు.

**ఇన్సిడెంట్ -4**

గత శనివారం పవన్ ఆఫీస్‌పై ఎగిరిన డ్రోన్

దర్యాప్తు చేసి ఫైబర్ నెట్ డ్రోన్‌గా తేల్చిన పోలీసులు


తాజాగా ఈ నెల 18న పవన్‌కల్యాణ్ క్యాంపు కార్యాలయంపై డ్రోన్ ఎగరడం చర్చనీయాంశంగా మారింది. మంగళగిరిలోని నిర్మాణంలో ఉన్న జనసేన పార్టీ కార్యాలయ భవనంపై శనివారం మధ్యాహ్నం ఒకటిన్నర సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు డ్రోన్ ఎగరవేశారు. డీజీపీ, కలెక్టర్, ఎస్పీలకు పవన్‌కల్యాణ్ కార్యాలయ సిబ్బంది ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు.. ఫైబర్ నెట్ సిబ్బంది డ్రోన్ ఎగరేసినట్లుగా గుర్తించారు. ట్రాఫిక్, రోడ్లపై పైలెట్ ప్రాజెక్ట్‌లో భాగంగా.. ఫైబర్ నెట్ అధికారులు డ్రోన్ ఎగర వేశారని తేల్చారు. అయినా.. పవన్ భద్రతపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు జనసేన నాయకులు, అభిమానులు. డిప్యూటీ సీఎంకు కూడా జెడ్ ప్లస్ సెక్యూరిటీ కేటాయించాలని డిమాండ్ చేస్తున్నారు.

### గుడ్ న్యూస్.. అరకులోయలో పారాగ్లైడింగ్

# ట్రయల్ రన్ సక్సెస్

**పారా గ్లైడింగ్ ... మరిచిపోలేని థ్రిల్లింగ్ ఎక్స్‌పీరియన్స్‌ను ఇస్తోంది. పారా గ్లైడింగ్ కోసం భారత టూరిస్టులు, సినీప్రముఖులు పనిగట్టుకుని విదేశాలకు వెళ్తారు పర్వతాలు, లోయలలో పారాగ్లైడింగ్ చేసి గొప్ప అనుభూతిని పొందుతారు. ఇక మీదట పారా గ్లైడింగ్ కోసం మనవాళ్లెవరూ విదేశాలకు వెళ్లాల్సిన అవసరం లేదు..**

మన్యంలో ప్రకృతి పరవశిస్తోంది. అరకు అందాలు కనువిందు చేస్తున్నాయి. వెండిమబ్బులు గాల్లో తేలుతున్న అక్కడి ఆహ్లాదకర వాతావరణం, అందమైన దృశ్యాలు కనువిందు చేస్తున్నాయి. అరకు లోయతో పాటు లంబసింగి, వంజంగిలోని ఈ మేఘాల



కొండలు మైమరిపిస్తున్నాయి. ఆకాశమే దిగివచ్చిందా అన్నట్లు ఈ అద్భుత దృశ్యాలు ఔరా అనిపిస్తున్నాయి. అరకులో ఉన్నామా%ొ% ఆకాశంలో విహరిస్తున్నామా అన్న అనుమానాలు కలిగిస్తున్నాయి. మన అరకువ్యాలీ ఇప్పుడు ఇంకా చాలా డెవలప్ అయింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అరకులో పారాగ్లైడింగ్ అకవకాశాన్ని కల్పించబోతోంది. ఇప్పటికే అందాల అరకులోయ అద్భుతసోయగాలతో పర్యాటకులను ఫిదా చేస్తోంది. ప్రకృతి వరప్రసాదం అరకువ్యాలీకి అదనపు హంగులు అద్దుతోంది ఆంధ్ర ప్రదేశ్ సర్కార్ అరకు లోయలో ఇక పారాగ్లైడింగ్ అందుబాటులోకి రాబోతోంది. ట్రయల్ రన్ సక్సెస్ అయింది. మాడగడ సన్‌రైజ్ వ్యూపాయింట్ దగ్గర ట్రయల్ రన్ నిర్వహించారు కోచ్ విజయ్. హిమాచల్‌కు చెందిన పైలెట్లు పారాగ్లైడింగ్ చేశారు. నెలాఖరు నుంచి అందుబాటులో తెచ్చేలా ప్రణాళికలు అరకు ప్రాంతంలో గాలివాటాన్ని అంచనా వేసి.. వాతావరణ పరిస్థితులు ఎంత వరకూ అనుకులిస్తాయనే దానిపై ఓ అంచనాకు వచ్చాక ట్రయల్ రన్ చేశారు. ట్రయల్ రన్ సక్సెస్ కావడంపై కోచ్, పైలట్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అరకులోయ పారాగ్లైడింగ్ ఎంతో అనుకూలంగా ఉందన్నారు. ఈ నెలాఖరులో నిర్వహించే అరకు ఉత్సవాల నాటికి పారా గ్లైడింగ్ అందుబాటులోకి తేనున్నారు. ఇందుకోసం అధికారులు అన్నిఏర్పాట్లు చేస్తున్నారు. థర్డ్ హాట్ ఎయిర్ బెలూన్ రైడ్‌లు, పారామోటర్ రైడింగ్ అడ్వెంచర్‌తో అరకు వ్యాలీ గత కొన్ని నెలలుగా పర్యాటకుల సాహస క్రీడలకు హబ్‌గా మారింది. ఇప్పుడు ఉత్సవాలకు పారాగ్లైడింగ్ ప్రత్యేక ఆకర్షణగా ఉండబోతోంది.

# ఛాతిలో నొప్పి వస్తే గ్యాస్ ట్యాబ్లెట్ వేసుకున్నాడు..

## ఆ తర్వాత క్లాసులో పాఠాలు చెబుతూ...

**మనిషి గుండె ఎప్పుడు, ఎక్కడ, ఎలా ఆగుతుందో అర్థం కావడం లేదు. రీసెంట్ టైమ్స్‌లో హార్ట్ ఎటాక్స్ డేంజర్ బెల్స్ మోగిస్తున్నాయి. చిన్నా, పెద్ద తేడా లేకుండా.. కళ్లముందే కుప్పకూలి ప్రాణాలిడుస్తున్నారు. ఏ క్షణమైనా ఎవ్వరికైనా హార్ట్ ఎటాక్ వస్తోంది. నిలబడ్డవాళ్లు సడెన్‌గా కుప్ప కూలిపోతున్నారు. ఏమైందో చూసే లోపే ప్రాణాలు విడుస్తున్నారు.**

ప్రస్తుతకాలంలో రోజురోజుకీ గుండెపోటు మరణాలు ఎక్కువ అవుతున్నాయి. ఆ వయస్సు..ఈ వయస్సు అనే తేడా లేకుండా..చిన్న పిల్లలు నుంచి పెద్ద వయస్సు వరకు హార్ట్ స్ట్రోక్‌తో మరణిస్తున్నారు..ఇది ఆందోళన కలిగిస్తోంది. ఉరుకుల పరుగుల జీవితం, స్ట్రెస్, ఆహారపు అలవాట్లు ఇవ్వన్నీ గుండెపోటుకు కారణం అవుతున్నాయి..అప్పటి వరకు హుషారుగా పని చేస్తూ..అందరితో కలివిడిగా గడిపిన వారు ఒక్కసారిగా కుప్పకూలి మరణిస్తున్నారు.. తాజాగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో క్లాస్ రూమ్‌లో పాఠాలు బోధిస్తూ ఉపాధ్యాయుడు పిల్లి రమేష్(44) ఒక్కసారిగా కుప్పకూలి గుండెపోటుతో మరణించాడు ప్రభుత్వ ఉపాధ్యాయుడు.



దీంతో విద్యార్థులు ,తోటి ఉపాధ్యాయులు.. ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. రమేష్ ప్రతి రోజూ ఖమ్మం నుంచి ఇల్లందు ప్రభుత్వ పాఠశాలకు వచ్చి విధులు నిర్వర్తిస్తున్నారు. సోమవారం ఉదయం ఉపాధ్యాయుడు రమేష్ ఎప్పటి లాగానే ఇల్లందుకు చేరుకోగానే చాతిలో కొంచెం నొప్పి అనిపించడంతో.. ఇల్లందు ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లి గ్యాస్ సమస్యకు సంబంధించిన టాబ్లెట్స్ తీసుకొని వేసుకున్నారు. కాస్త ఉపశమనం అనిపించగానే పాఠశాలకు వెళ్లాడు. పాఠశాలకు వెళ్లి క్లాస్ రూమ్‌లో విద్యార్థులకు పాఠాలు బోధిస్తూ ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. తోటి ఉపాధ్యాయులు ఆయన్ను హుటాహుటిన ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడి డాక్టర్లు సిపిఆర్ చేసి విశ్వప్రయత్నం చేసినప్పటికీ ప్రాణాలు నిలవలేదు. పరీక్షించిన వైద్యులు ఉపాధ్యాయుడు మృతి చెందాడని తెలపగానే తోటి ఉపాధ్యాయులు , విద్యార్థులు కన్నీటి పర్యంతం అయ్యారు. మృతి చెందిన ఉపాధ్యాయుడు స్కూల్ అసిస్టెంట్ హోదాలో ఫిజిక్స్ బోధిస్తున్నారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

### పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో
## ఉచిత పశు వైద్య శిబిరం

**బిక్కవోలు జనవరి 20సూర్య న్యూస్:** మండలంలోని పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో బిక్కవోలు మండల పరిధిలో ఉచిత పశువైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు అనపర్తి



ప్రాంతీయ సహాయ సంచాలకులు డాక్టర్. వై. శ్రీనివాస రావు మీడియాకు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 21వ తేది నుండి 27 వ తేది వరకు అనగా21వ తేదిన రంగాపురం 22 వ తేదీన ఇల్లపల్లి 23వ తేదీన తోసిపూడి24వ తేదీన కోమరిపాలెం, వూలపల్లి 25 వ తేదీన అరికరేవుల, కాపవరం27వ తేదీన బలభద్రపురం, కొంకుదురు నిర్వహించడం జరుగుతుందని ఈ షెడ్యూల్ ప్రకారం గ్రామాలలో నట్టల నివారణ, సన్న జీవల టీకాలు, వ్యాధుల నిర్ధారణ,చికిత్స మరియు సాధారణ ఆరోగ్య సమస్యలను వైద్యులు గుర్తించి చికిత్స అందచేస్తారని కావున పాడి రైతులందరూ తమ పశువులను ఉచిత వైద్య శిబిరానికి తీసుకుని వచ్చి ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలి ఆయన కోరారు.

## రావణాసురుడి మనవడు తపస్సు చేసిన స్థలం



**సింహాద్రిపురం జనవరి 20 సూర్య న్యూస్:** మండలంలోని భాను కోటలో రావణాసురుని మనవడు బాణాసురుడు శివుని కోసం పెద్ద గుండు క్రింద ఘోర తపస్సు చేసినట్లు దానితో సోమేశ్వరుడు ప్రత్యక్షమైనట్లు ఎక్కడ పురాణగాథ అక్కడ గృహ, పెద్ద గుండు రాళ్లు, ఇప్పటికీ ఉన్నాయని స్థానికులు పేర్కొన్నారు. పైనుంచి కిందకి నీటి జలధార వస్తూ ఉంటుంది ఈ స్థలం శివ క్షేత్రం గా ప్రసిద్ధి కాంచింది, ఈ క్షేత్రంలో మహాశివరాత్రి ,కార్తీక, మాసం మాఘ మాసంలో, ఇక్కడ ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.

## ప్రధానోపాధ్యాయురాలు మృతి

**తాళ్ళపూడి జనవరి 20 సూర్య న్యూస్ :** తాళ్లపూడి మండల పరిషత్ జూనియర్ బేసిక్ పాఠశాల వేగేశ్వరపురం ప్రధానోపాధ్యాయురాలు తైలం సాయి చంద్ర (50 ) ఈమె



శనివారం ఉదయం గుండెపోటుతో నర్సీపట్నంలో మృతి చెందారు ఈమె సంక్రాంతి సెలవులకు భర్త, మరియు పిల్లలతో నర్సీపట్నం వెళ్లారు ఆమె అదివారంతో సెలవులు ముగిసి సోమవారం నాడు పాఠశాలకు హాజరవ్వాలి ఉండగా చాలా కాలంగా హృద్రోగ సమస్యలతో ఇబ్బంది పడుతున్న ఆమె అకస్మాత్తుగా శనివారం ఉదయం మృతిచెందారు.ఈ సందర్భంగా ఆమె మృతి పట్ల ఏపీటీఫ్ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు దున్నా దుర్గారావు, మండల అధ్యక్షులు రఘువీర శాస్త్రి, ప్రధాన కార్యదర్శి యాదం శంకరం, ఉపాధ్యక్షులు కనకదుర్గ, రాజారత్నం, కార్యదర్శులు జీవికె రాజు, పద్మశ్రీ మణి తదితరులు తీవ్ర సంతాపం తెలియజేసారు.

### నాసన్ ,బెల్ ,ఎయిర్ బస్ నిర్వాసితులకు
## పునరావాసం ఇవ్వాలి

**పేదల ఆధీనంలో ఉన్న సాగు భూములు , ఇండ్ల స్థలాలకు హక్కులు ఇవ్వాలి**

**పెత్తందారుల చేతుల్లో ఉన్న ప్రభుత్వ భూములు స్వాధీనం చేసుకోవాలని**

**ప్రజా దర్బార్ లో మంత్రి సవిత కు వినతి పత్రం ఇచ్చిన**

**వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ**


**సోమందేపల్లి జనవరి 20 సూర్య న్యూస్ :** సోమందేపల్లి తహసీల్దార్ కార్యాలయం లో మంత్రి సబితమ్మ, నిర్వహించిన ప్రజా దర్బార్ లో వ్యవసాయ కార్మిక సంఘం




ఆధ్వర్యంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న పలు విషయాలు మంత్రి గారి దృష్టికి తెలపడం జరిగింది. వాటిలో ప్రధానమైనవి సోమందేపల్లి నక్కలగుట్ట వద్ద ప్రభుత్వం పేదల ఇండ్ల స్థలాల కోసం సేకరించిన భూమి సుమారు 25 ఎకరాలు వరకు కొంతమంది పెత్తందారుల చేతుల్లో ఉంది. వాటి రక్షణ కోసం అధికార పార్టీ రాజకీయాలను ఉపయోగించుకొంటున్నారని తక్షణం ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకుని ఇళ్ల స్థలాల కోసం దరఖాస్తు చేసుకున్న పేదలకు పంచాలని కోరారు.నాసన్ , బెల్ , ఎయిర్ బస్ భూ నిర్వాసితులకు సుమారు 230 మందికి %=డ=% ప్యాకేజ్ చెల్లింపులకు సుమారు 10 కోట్లు అవసరం ఉందని ఉన్నతాధికారులు నివేదించారు. నిధులు కేటాయింపుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు.సోమందేపల్లి , కోగిర , దేమాకేతే పల్లి గ్రామ దళితులు , మైనారిటీలు , బీసీ లు ప్రభుత్వ భూములను సాగు చేస్తున్నారు. అదేవిదంగా సోమందేపల్లి , పాలసముద్రం , పెనుకొండ ప్రాంతాల్లో పేదలు గుడిసెలు వేసుకొని నివాసం ఉన్నారు.వీరందరికీ సాగు భూమిలో మరి ఇండ్ల పట్టాల హక్కులు కల్పించాలని అనంతరం మంత్రి సవితమ్మ, మాట్లాడుతూ %=డ=% తో పాటు సాగు భూములు , ఇండ్ల స్థలాలు విషయాలు దృష్టిలో ఉన్నాయని పరిశీలించి తదుపరి చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది,ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు స్వర్ణలత భవన నిర్మాణ కార్మిక సంఘం నియోజకవర్గ కన్వీనర్ కొండా వెంకటేశులు భూ నిర్వాసితులు నారాయణప్ప , వెంకట్రాంరెడ్డి , గంగమ్మ , సాగుదారులు అంబికా , శ్యామల , వరలక్ష్మి మరియు తదితరులు పాల్గొన్నారు.

## రెగ్యులర్ సర్వేయర్ ను నియమించాలి

**ఆలూరు జనవరి 20 సూర్య న్యూస్ :** మండలంలోని పెద్దహొతూరు గ్రామానికి రెగ్యులర్ సర్వేయర్ 8 నెలలుగా లేక పోవడంతో గ్రామ ప్రజలు ఇబ్బందులు



పడుతున్నారాని పోలం సమస్యలు, అదేవిధంగా గ్రామంలో ఇంటి నిర్మాణం చేసు కోవడానికి గృహనిర్మాణ శాఖ అధికారులు ఫోజిషన్ సర్టిఫికేట్ అడుగుతున్నారు. ఫోజిషన్ సర్టిఫికేట్ కొరకు తహసిల్దార్ కార్యాలయంలో అర్జీ పెట్టుకుంటే గృహనికి సంబంధించి కొలతలు స్కెచ్ కావాలని అడుగుతున్నారు. గ్రామ సర్వేయర్ లేకపోవడంతో గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కనుక వెంటనే రెర్యులర్ సర్వేయర్ నియమించాలని. కోరుతూ ఆలూరు సిపిఎం మండల కన్వీనర్ హనుమంతు తహాశీల్దార్ గోవింద్ సింగ్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు కృష్ణ,నాగరాజు డివైఎఫ్ఐ మండల కార్యదర్శి మైన, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి గిరి మూర్తి,నాయకులు బసవరాజు తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరు నూతన ప్రెస్ క్లబ్ ఏకగ్రీవంగా ఎన్నిక

### అధ్యక్షులుగా పిండిగా వెంకట్, కార్యదర్శిగా మారుతి శ్రీనివాస్

**మణుగూరు జనవరి 20 సూర్య న్యూస్:** మణుగూరు ప్రింట్ మీడియా నూతన ప్రెస్ క్లబ్ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది. సోమవారం పట్టణంలోని మౌనిక రెస్టారెంట్ వేదికగా సీనియర్ జర్నలిస్ట్ పూజారి చందు ఆధ్వర్యంలో ప్రింట్ మీడియా సమావేశం నిర్వహించి ఏకగ్రీవ తీర్మానంగా ప్రకటన చేశారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా పిండిగా వెంకట్, కార్యదర్శిగా మారుతి శ్రీనివాస్ యాదవ్, కోశాధికారిగా సాబీర్ పాషా లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులు కలిసి మిగతా కమిటీలను ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా ఈరెల్లి కిషోర్, దామళ్ల వెంకన్న, చీఫ్ అడ్వైజర్లుగా పూజారి చందు, మాచర్ల శ్రీనివాస్, వంగూరి నాగేశ్వరరావు, క్రమశిక్షణ కమిటీ చైర్మన్లుగా బిల్లా సీతారామయ్య, మల్లిడి భాస్కర్, ఉపాధ్యక్షులుగా నాదెళ్ల సతీష్, డి. వెంకట్, ఆర్గనైజింగ్ సెక్రెటరీలుగా స్టాలిన్, మిట్టపల్లి శ్యామ్, కనుకు రమేష్, సహాయ కార్యదర్శులుగా కంపాటి రాజేంద్రప్రసాద్, భోగా ఓదెలు, స్పోర్ట్స్ విభాగంకు నక్క సురేష్, పొడుతూరి ప్రసాద్, కలవల వెంకట్, కల్చరల్ విభాగంకు ఉల్లి రామారావు, పులిపాటి పాపారావులను కమిటిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ కరోనా సమయంలో ఏర్పడిన ప్రెస్ క్లబ్ తర్వాత మనస్పర్థలతో



చిన్నాభిన్నమై అస్తవ్యస్తంగా తయారైందని గుర్తు చేశారు. ప్రస్తుతం ప్రింట్ మీడియా అందరూ ఒకతాటి పైకొచ్చి 50 మందితో నూతన క్లబ్ ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వం నుండి జర్నలిస్టులకు వచ్చే సంక్షేమ ఫలాలు అందరికి అందే విధంగా కృషి చేస్తామని వారు అన్నారు. గత రెండు సంవత్సరాలుగా ప్రెస్ క్లబ్ లేకపోవడంతో జర్నలిస్టులు అనేక ఇబ్బందులకు గురయ్యారని తెలియజేశారు. యూనియన్లకు అతీతంగా జర్నలిస్టుల సంక్షేమం కోసం పనిచేయుటకు కట్టుబడి ఉన్నామని వారు పేర్కొన్నారు.

**నూతన ప్రెస్ క్లబ్ కమిటీని సన్మానించిన ఎమ్మెల్యే పాయం...**



ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం (ప్రజా భవన్)లో నూతనంగా ఎన్నికైన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పిండిగా వెంకట్, కార్యదర్శి మారుతి శ్రీనివాస్, కోశాధికారి సాబీర్ పాషాలకు పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పూల బుక్కె అందించి శాలువాతో సత్కరించారు. నూతనంగా ఎన్నికైన ప్రెస్ క్లబ్ కమిటికీ కాంగ్రెస్ పార్టీ మండల,పట్టణ అధ్యక్షులు,రాజకీయ పార్టీల నేతలు, పట్టణ ప్రముఖులు, వ్యాపారస్తులు, వివిధ స్వచ్ఛంద సంస్థలు, ప్రజా సంఘాలు, కుల సంఘాలు శుభాకాంక్షలు తెలిపారు.

### నేటి నుండి జనవరి 31 వరకు...
## ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు

**: జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు( కలెక్టరేట్) జనవరి 20సూర్య న్యూస్** నేటి నుండి జనవరి 31వరకు జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను పాడి రైతులు సద్వినియోగం



చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పిలుపునిచ్చారు. కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో కలెక్టర్ ఉచిత పశు ఆరోగ్య శిబిరాలకు సంబంధించిన పోస్టర్లను మరియు కర పత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పశు పోషకులకు అత్యధిక ప్రాధాన్యమిస్తూ, వారి ఆర్థికాభివృద్ధికి తోడ్పాటును అందిస్తోందన్నారు.పశువుల ఆరోగ్య పరిరక్షణ, పాల ఉత్పాదకతను పెంచడానికి, వ్యాధులను నియంత్రించడానికి ప్రభుత్వం ఉచితంగా గ్రామాల్లో పశు ఆరోగ్య శిబిరాలను నిర్వహిస్తోందన్నారు.పశు ఆరోగ్య శిబిరాల ద్వారా పశు వైద్య చికిత్సలు,నట్టల నివారణ మందుల పంపిణీ, గర్భకోశ వ్యాధులకు చికిత్స, పశు వ్యాధి నిర్ధారణ పరీక్షలు,వ్యాధి నిరోధక టీకాలు, శాస్త్రీయ యాజమాన్యంపై అవగాహన లాంటి సేవలు అందిస్తారని కలెక్టర్ తెలిపారు.ఈ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ రైతులకు విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, ఇన్చార్జి డిఆర్ఓ వెంకటేశ్వర్లు, పశుసంవర్థక అధికారి డా.జి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### సైబర్ నేరగాళ్లు ప్రజల..
## అప్రమత్తంగా ఉండాలి

### రక్త బంధం ట్రస్ట్ రజనీ ట్రస్ట్ కన్నా వెంకటేష్

**ధర్మవరం జనవరి 20 సూర్య న్యూస్ :** పట్టణానికి చెందిన రక్త బంధం ట్రస్టు వ్యవస్థాపకులు కన్నా వెంకటేష్ మాట్లాడుతూ రామగిరి మండలానికి చెందిన శివయ్య అనే వ్యక్తి రక్త బంధం



ట్రస్ట్ గ్రూపులో నుంచి ప్రభుత్వ ఆసుపత్రిలో ఒక నెల నుంచి రక్తదానం చేస్తా అని చెప్పి దాదాపు 30 వేల రూపాయలు తీసుకున్నారని అనంతపురం రెండో పట్టణ పోలీస్ స్టేషన్ సీఐ శివయ్య అనే ముద్దాయిని అరెస్టు చేశారని సోషల్ మీడియా ద్వారా తెలియడం జరిగింది.రక్త బంధం ట్రస్ట్ సభ్యులు 4000 మంది పైగానే రక్తదానం చేయడం జరిగింది ఉచితంగా వెళ్లి రక్తదానం చేయడం జరుగుతుంది శివయ్య అనే వ్యక్తి ఎటువంటి సంబంధం లేదు ఎప్పుడైనా సోషల్ మీడియా ద్వారా మానవత్వంతో చెప్పడం ద్వారా గ్రూప్ లో యాడ్ చేయడం జరిగింది కానీ తను ఇలాంటి వ్యక్తి మాకు తెలియదు అని అనంతపురం రెండో పట్టణ పోలీస్ స్టేషన్లో సీఐ శ్రీకాంత్ కి ఫిర్యాదు చేయడం జరిగింది వెంకటేష్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ఏ ట్రస్టు సభ్యులు డబ్బులు కావాలని ఫోన్ పే ఎవరు అడగరు ఇది ప్రజలు గమనించాలని ఈ సందర్భంగా తెలియజేశారు అలాంటివారు ఎవరైనా సమాజంలో తెలిసిన వెంటనే స్థానికంగా ఉన్న పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు.

## ప్రజలతో క్యాలండర్ విడుదల చేసిన మోహన్

**పామిడి జనవరి 20 సూర్య న్యూస్ :** మండలం కేంద్రం పాళ్యంతాండ గ్రామము స్కూల్ ఆవరణలో హరిత దివ్యాంగుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు, బి.మోహన్ నాయక్ ప్రజలతో కలిసి క్యాలెండర్ విడుదల చేశారు బి.మోహన్ నాయక్



మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సంక్రాంతి క్యాలెండర్ విడుదల చేస్తున్నామని తెలిపారు సంక్రాంతి పండగ శుభాకాంక్షలు తెలిపారు ప్రతి ఒక్కరు సంక్రాంతి పండగను సంతోషంగా జరుపుకుని భోగభాగ్యాలతో విరజిల్లాలని భగవంతుని ప్రార్థిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గోపాల్, రమణ, రామకృష్ణ, భాస్కర్, అశోక్, రమేష్, రామంజి, చంటి, రాజశేఖర్, శ్రీనివాస్ నాయక్, అంజనేయలునాయక్, ధరణి నాయక్, రవినాయక్ కుమర్, నాయక్, మణికంఠ నాయక్ దితరులు పాల్గొన్నారు.

## సరిహద్దు గాంధీ వర్ధంతి వేడుకలు

**తాళ్ళపూడి జనవరి 20 సూర్య న్యూస్ :** మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల రాగోలపల్లిలో సోమవారం సరిహద్దు గాంధీ వర్ధంతి నిర్వహించబడినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు




దున్నా దుర్గారావు తెలిపారు ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయుడు, విద్యార్థులు సరిహద్దు గాంధీ చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు ప్రధానోపాధ్యాయుడు సరిహద్దు గాంధీ గురించి వివరిస్తూ సరిహద్దు గాంధీ అసలు పేరు ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ ఈయన భారత స్వాతంత్ర్య సమరయోధుడు, గాంధేయవాది భారత రత్న పొందిన మొట్టమొదటి భారతీయేతరుడు ఎర్ర చొక్కాల ఉద్యమం ప్రారంభించిన ప్రముఖుడు ఇతని అనుచరులను భగవత్సేవకులు అని పిలిచే వారు ఇతను పక్టూనిస్తాన్ కు చెందిన రాజకీయ, ధార్మిక నాయకుడు భారత విభజనను తీవ్రంగా వ్యతిరేకించాడు భారత రాజకీయ నాయకులతో కలిసి భారత స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నాడు ముఖ్యంగా గాంధీ, నెహ్రూ, కాంగ్రెస్ తో కలిసి పోరాటం చేసాడు సరిహద్దు ప్రాంతపు ముస్లిం లీడర్లు ఈయనను ముస్లిం ద్రోహి అని ఇతనిపై హత్యాయత్నం చేశారు సరిహద్దు ప్రాంతంలో దేశ విభజనకు వ్యతిరేకంగా పోరాటం చేయడం వలన ఇతనికి సరిహద్దు గాంధీ అని పేరు వచ్చింది అని చెప్పారు. ఈ కార్యక్రమంలో మ.భో.కార్మికురాలు వరలక్ష్మి, విద్యార్థులు ఉన్నారు.


# వైసీపీ నుండి 27 కుటుంబాలు టీడీపీలో చేరిక

### సాధారణంగా ఆహ్వానించిన రాష్ట్ర మంత్రి సవితమ్మ

**పెనుకొండ/గోరంట్ల జనవరి 20 సూర్య న్యూస్ :**




గోరంట్ల మండలం లో వైఎస్ఆర్ సీపీ మాజీ మండల కన్వీనర్ మలసముద్రం పంచాయతీ కు చెందిన లక్ష్మీ నరసప్ప తో పాటు 27 వైసిపి కుటుంబాలు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. వారందరికీ మంత్రి సవితమ్మ కండువా కప్పి పార్టీ లోకి సాధారణంగా ఆహ్వానించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 7 నెలల లోనే జరుగుతున్న అభివృద్ధిని




చూసి టిడిపి వైపు ఆకర్షితులైనట్లు పార్టీలో చేరిన నేతలు చెబుతున్నారు.గత వైసిపి ప్రభుత్వం లో రాష్ట్రం అభివృద్ధి జరగలేదని కూటమీ ప్రభుత్వం లో ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు, వేగంగా అభివృద్ధి చేస్తున్నారని కొనియాడారు. ప్రత్యేకించి పెనుకొండ నియోజకవర్గం ను మంత్రి సవితమ్మ ప్రగతి పథంలో పరుగులు పెట్టిస్తున్నారని



తెలిపారు.. నియోజకవర్గాన్ని అందరి సహకారంతో సమిష్టిగా అభివృద్ధి చేసుకుందామని ఈ సందర్భంగా మంత్రి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గోరంట్ల టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పశుసంపత్తిని పెంపొందించుకోవాలి...కాగిత

**పెడన జనవరి 20 సూర్య న్యూస్:** గ్రామాల్లో నానాటికి పసుపు సంపద జరిగిపోతుందని ప్రతి రైతు, రైతు కూలీ పశుసంపదను పెంపొందించుకోవాల్సిన అవశ్యకత ఎంతైనా



ఉందని ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు. పెడన మండలం జింజర్ గ్రామంలో పశు ఆరోగ్య శిబిరమును సోమవారం ఎమ్మెల్యే కాగిత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశుపోషకులకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వం నిధులు కేటాయిస్తుందని, ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం తోడ్పాటునందిస్తుందని పశువుల ఆరోగ్యానికీ, వ్యాధులను నియంత్రించడానికి పశుపోషణ ఖర్చులు తగ్గించడానికి ఆర్థికంగా ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. అన్ని గ్రామాల్లో 11 రోజులు పాటు జరిగే కార్యక్రమాన్ని రైతులు రైతు కూలీలు వినియోగించుకోవాలన్నారు. పశు పోషణకు అవసరమైన దాన, గడ్డి ఆహారానికి సంబంధించినవి అన్ని పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో హాస్పిటల్స్ లో దొరుకుతాయి అని సబ్సిడీపై ప్రభుత్వం అందిస్తుందని ఆయన అన్నారు. పాడి ఉంటేనే ఆ కుటుంబం ఆర్థికంగా ఎదుగుతుందని చేదోడుగా ఉంటుందని, గతంలో తెలుగుదేశం ప్రభుత్వంలో ప్రతి ఇంటికి పాడి గేదెలు ఇచ్చి పశువుల ఉత్పత్తి పాల ఉత్పత్తి పెంపొందించామన్నారు. కూటమి ప్రభుత్వం పశు సంరక్షణ కొరకై అత్యధిక ప్రాధాన్యతరిస్తుందన్నారు ప్రతి గ్రామంలోనూ పశువుల సంరక్షణ కొరకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు ఈ సదస్సులకు విరుగుడుగా పాల్గొని పశు పోషణ పై అవగాహన కలిగించుకుని ప్రతి ఒక్కరు కూడా పశుసంపదను పెంపొందించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో నందమూరి ప్రతిసావార్ధక శాఖ హాస్పిటల్ డాక్టర్ అన్వర్, మండల పార్టీ అధ్యక్షుడు సెలబటి ప్రసాదు జడ్పిటిసి అబ్జా వెంకట నగేష్ గ్రామ సర్పంచి తదితరులు పాల్గొన్నారు.

### పలు అభివృద్ధి కార్యక్రమాలు...

## ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే కాగిత

**పెడన జనవరి 20 సూర్య న్యూస్ :** పెడన నియోజకవర్గంలోనే గూదూరు మండలంలో పలు అభివృద్ధి పనులకు సోమవారం స్థానిక ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్



ప్రారంభోత్సవం చేశారు. గూదూరు మండలం గురజాపల్లి గ్రామంలో ముక్కొల్లు ఆర్ అండ్ బి రోడ్ నుండి ఎంపీపీ స్కూల్ వరకు 21 లక్షల రూపాయలతో సిసి రోడ్డు నిర్మించుగా ప్రారంభించారు. కంకటావ పంచాయతీ కత్తులు వారి పాలెం లో 34. 9 లక్షలతో సిసి రోడ్లు ప్రారంభించారు. అలాగే రామ్ రాజుపాలెం గ్రామంలోనే 13.5 0 లక్షల నిర్మించిన అంగన్వాడి భవనాన్ని ప్రారంభించారు. దాని ప్రక్కనే 23.30 లక్షలతో నిర్మించినహాస్పటల్ బిల్డింగు భవనాన్ని ప్రారంభోత్సవం చేశారు. ఆకుమర్రు గ్రామంలో 20.8 లక్షలతో నిర్మించినపబ్లిక్ హెల్త్ సెంటర్ ను ఎమ్మెల్యే కాటిక కృష్ణ ప్రసాద్ ప్రారంభించారు. పర్ణశాల గ్రామంలో పది లక్షలతో నిర్మించిన సిసి రోడ్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడు నెలల్లోనే కోట్లాది రూపాయల అభివృద్ధి చేశామని ఆయన అన్నారు. ప్రతి గ్రామంలో సిసి రోడ్లు నిర్మించడానికి కూటం ప్రభుత్వం ముందుంది అన్నారు. గతంలో ఎన్ ఆర్ జి ఎస్ నిధులు దుర్వినియోగం చేశారని, కుటుంబ ప్రభుత్వం ఎనర్జీ ఎస్సీ నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతుందన్నారు. రానున్న రోజుల్లో ఇంకా అభివృద్ధి చేసి చూపిస్తామని ఆయన సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు, బీసీ చైర్మన్ పోతన వెంకట లక్ష్మీనరసింహస్వామి, జనసేన నాయకుడు తలుపుల హనుమంతరావు, ఎంపీడీవో బి రాజేశ్వరి, పంచాయతీరాజ్ ఏజీ ఆర్ఆర్ జవహర్లాల్, కూటమి ప్రభుత్వ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మానవతను చాటుకున్న సంధా రాఘవ





**ధర్మవరం జనవరి 20 సూర్య న్యూస్ :** పట్టణం లో వైయస్సార్ కాలనీకి చెందిన శ్రీరాములు అనే వ్యక్తి అనాధగా మృతి చెందారు. సంతానం లేకపోవడంతో కట్టుకున్న భార్య అనారోగ్యంతో హాస్పిటల్ లో ఉండడంతో అంత్యక్రియలకు జరపడానికి ఇబ్బంది పడుతున్న విషయాన్ని తారక్ చేయుట ట్రస్ట్ అధ్యక్షులు రామాంజి. ప్రముఖ పట్టణ దానశీలి అయిన సంద రాఘవ దృష్టికి తారక్ చైతన్ వారు తెలియజేయడంతో. వెంటనే అంత్యక్రియల నిమిత్తం 6000 రూపాయలను కుటుంబ సభ్యులకు ట్రస్టు ద్వారా సందారాఘవ అందజేశారు. ఈ సందర్భంగా తారచైత ట్రస్ట్ వారు సంధ రాఘవా కు కృతజ్ఞతలు తెలియజేశారు.

### టిడిపి మహిళా కార్యకర్త కుటుంబానికి...

## ఆర్థిక సహాయం అందించిన సందా రాఘవ

**ధర్మవరం జనవరి 20 సూర్య న్యూస్ :** పట్టణం లో 23వ వార్డుకు చెందిన టిడిపి మహిళా కార్యకర్త హయాబీ తమ్ముడు కాజు అనారోగ్యం కారణముతో మృతి చెందడం



జరిగింది. మృతుడు కార్పెంటర్ పనిచేస్తూ కుటుంబాన్ని పోషించేవాడు. నిరుపేద కుటుంబం మరణించిన వ్యక్తి కొడుకు అనారోగ్య సమస్యలతో మతి సమితం లేకుండా మంచానికే పరిమితం కావడం. అదేవిధంగా అతని భార్య కూడా అనారోగ్య పరిస్థితుల కారణం చేత ఏ పని చేయలేక ఆర్థిక ఇబ్బందులతో గురవుతున్నారు. సమాచారం అందుకున్న తారక్ చేయూత ట్రస్ట్ అధ్యక్షులు రామాంజి పట్టణ ప్రముఖులు. దాన శీల హృదయుడూ సంద రాఘవ కు సమాచారాన్ని అందించారు. తక్షణమే ఆ కుటుంబ పరిస్థితులు విన్న దాత వెనివెంటనే 16 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. దీంతో అంత్యక్రియలు నిర్వహించే లేకపోవడంతో ఈ సహాయమును చేయడం జరిగిందని తారచేయుత ట్రస్ట్ వారు తెలిపారు.

### ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకాన్ని అర్హులందరూ...

# సద్వినియోగం చేసుకోవాలి

**భారతీయ జనతా పార్టీ నాయకులు, రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు**

**తూర్పుగోదావరి /గోకవరం జనవరి 20 సూర్య న్యూస్:** నిరుపేద, సామాన్య, మధ్య తరగతి ప్రజలకు సొంతింటి కలనెరవేర్చాలనే సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకాన్ని లబ్ధిదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని, భారతీయ జనతా పార్టీ నాయకులు, రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు కోరారు. స్థానిక తంటికొండ రోడ్డులోని బీజేపీ నియోజకవర్గ కార్యాలయంవద్ద సోమవారం సాయంత్రం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తరింప చేస్తామని వెల్లడించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకానికి ఎవరెవరు అర్హులు, ఎలా అప్లై చేసుకోవాలి, కావలసిన పూర్తి సమాచారం, తదితర వివరాలను, తాము అందిస్తామన్నారు. మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సారధ్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అనేక సంక్షేమ పథకాలను నిరుపేదలకు, అర్హులైన ప్రతి లబ్ధిదారులకు అందేలా భారతీయ జనతా పార్టీ తరుపున చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అభివృద్ధిలో భారతదేశాన్ని బీజేపీ ప్రభుత్వం పరుగులు పెట్టిస్తుందన్నారు. రాష్ట్రంలో కేంద్రం నుండి వస్తున్న నిధులతో ప్రతీ పల్లెటూరులోనూ రహదారుల నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో గృహ నిర్మాణాలు చేపట్టడానికి దరఖాస్తులు



ప్రారంభం అయ్యాయన్నారు. లబ్ధిదారులు ఈ పథకానికి దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. రంపచోడవరం, జగ్గంపేట, రాజానగరం నియోజకవర్గాల్లో అర్హతలు గల లబ్ధిదారులకు ఇంటి నిర్మాణాలు చేపట్టడానికి బీజేపీ నాయకులు చర్యలు తీసుకుంటారన్నారు. కేంద్ర ప్రభుత్వం నుండి వస్తున్న ప్రతి పథకాన్ని క్షేత్రస్థాయిలోకి తీసుకువెళ్లడానికి గ్రామస్థాయిలో బీజేపీ నాయకులు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం తరుపున (బీజేపీ, టీడీపీ, జనసేన) నాయకుల పర్యవేక్షణలో అర్హులైన లబ్ధిదారులకు సొంత ఇంటి కళను నిజం చేయడానికి కృషి చేస్తున్నామన్నారు. అమిత్ షా ఆదేశాల మేరకు మూడు నియోజకవర్గాల్లో ప్రతి ఒక్కరూ సొంత ఇల్లు కలిగి ఉండే విధంగా అలాగే లబ్ధిదారులకు గృహాలు మంజూరు అయ్యేవిధంగా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం బీజేపీ నాయకులు ఇనకోటి బాపన్న దొర, వరసాల ప్రసాద్ మాట్లాడుతూ పథకం యొక్క పూర్తి వివరాలను ప్రజలు వివరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రామసేన సభ్యులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

### మండలంలో ప్రభుత్వ పాఠశాలల

## పనితీరు అగమ్య గోచరం ..!

**ఉపాధ్యాయులు సమయానికి రారు.. !**

**బడి టైము ముగియక ముందే ఇంటికి పయనం..!**

**విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపణలు**

**మహబూబాబాద్ జనవరి 20 సూర్య న్యూస్:** బయ్యారం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల పనితీరు అడిగే వారు లేక, పర్యవేక్షణ చేసే అధికారులు రాక, కొంతమంది





ఉపాధ్యాయులు వారు వచ్చిందే టైం.. వారు వెళ్ళిందే టైం. దీనితో గ్రామాలలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులకు చదువులు చెప్పవలసి సమయం ఉన్నా,సమయ పాలన కొరవడి,వారి చదువు లు అందని ద్రాక్ష లా మారాయని, అందుకే గ్రామస్తులు పిల్లలను ప్రయివేటు పాఠశాలలకు పంపిస్తున్నారని ఆయా గ్రామాల విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. మండలంలోని చెరువు ముందు కొత్తగూడెం పంచాయతీ పరిధిలో ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలోకీ ఉపాధ్యాయులు రోజు ఉదయం గంట ఆలస్యంగా హాజరవుతూ, సాయంత్రం 4 గంటలకే బడిలోని పిల్లలను రోజు ఇంటికి పంపిస్తూ కాలం వెళ్ల దీస్తున్నట్లు గ్రామ స్తులు సోమవారం ఆరోపిస్తున్నారు.

**కొత్తగూడెం స్తానికుడు: పూనెం ఆదిరాజు :-** కొత్తగూడెం గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు రోజు ఉదయం 9 గంటలకు రావాల్సి ఉండగా గంట లేటుగా వస్తున్నారు. అర గంట ముందుగా ఇంటికి వెళుతున్నాను.వారు సమయం పాలన పాటిస్తలేరు. దీనిపై మండల విద్యాశాఖ అధికారి, దేవేంద్ర చారిని వివరణ కోరగా ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు ఉదయము 9 గంటలకు పాఠశాలకు హాజరై సాయంత్రం 4.15 నిమిషాల వరకు బడిలో విధులు నిర్వహించవలసి ఉండాలని అన్నారు .

### సావిత్రిబాయి జ్యోతిరావు పూలే ఐకాన్ అవార్డ్ అందుకున్న

### ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్

## బియస్ నారాయణరెడ్డి సంఘ సేవకులు

**హిందూపురం జనవరి 20సూర్య న్యూస్ :** హైదరాబాదులోని రవీంద్ర భారతి ఆడిటోరియంలో అభిలాష హెల్పింగ్ హాండ్స్ ఐదవ వార్షికోత్సవము సందర్భంగా




సావిత్రిబాయి జ్యోతిరావు పూలే ఐకాన్ అవార్డ్ ఫంక్షన్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ సరోజినమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు గా మాజీ మంత్రివర్యులు శ్రీని వాస్ గౌడ్, సినీ నటులు మాణిక్ రావు, జ్యోతి స్వరూప్, డాక్టర్ సరోజినమ్మ చేతుల మీదుగా అవార్డ్ ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి సంఘ సేవకులు అందుకున్నారు. సావిత్రిబాయి జ్యోతిరావు పూలే ఐకాన్ అవార్డ్ 2025 కు అందుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. పలు రకాల సేవా కార్యక్రమాలు చేస్తున్నందుకు ముఖ్యంగా అనాధ శవాలకు అంత్యక్రియలు నిర్వహించడం , కడుపేదలైనటువంటి పేదవారికి మిగులు భోజన సౌకర్యం ఏర్పాటు చేయడం, మానవాళికి చెట్లే జీవనాధారం అని నమ్మి చెట్టు నాటే కార్యక్రమం చేపట్టడం, ప్రకృతి వ్యవసాయం గురించి అవగాహన కల్పించడం, వేరు వేరు రకాల నిరంతర సేవలో ఉన్న నన్ను గుర్తించి అవార్డ్ కు ఎన్నిక చేసినందుకు అభిలాష హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ సరోజినమ్మకు కృతజ్ఞతలు తెలిపిన బి యస్ నారాయణరెడ్డి ఈ కార్యక్రమంలో ప్రజాశక్తి విలేఖరి డాక్టర్ ఖాదర్ బాషా,నేటి అమరావతి చీఫ్ ఎడిటర్ మున్నంగి చిన్న సుబ్బారెడ్డి, బిజెపి నాయకులు సరస్వతి, సింగర్ సమ్మన్న ముదిరాజ్, దివ్య హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు లొక్కు శరత్,స్వచ్ఛంద సంస్థ యజమానులు,తదితరులు పాల్గొన్నారు.


# కోరుకొండ దేవస్థానంలో మద్యం సీసాల రగడ..!

**సస్పెండ్ అయిన ఉద్యోగి కే తిరిగి బాధ్యతలు..!... చేతులెత్తేసిన అన్నవరం అధికారులు...!...కాకా పడితే ప్రజాప్రతినిధుల అనుగ్రహం**

**తూర్పుగోదావరి /కోరుకొండ జనవరి 20సూర్య న్యూస్:** రాష్ట్రంలోనే ప్రముఖ దేవాలయం అయిన కోరుకొండ శ్రీ









లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం కార్యాలయ భవనంలో మద్యం సీసాల ఫోటోలు సోషల్ మీడియాలో కనిపించడంతో భక్తులు అవాక్కయ్యారు. ఈ ఫోటోలు కార్యాలయ భవనంలో తీసినవిగా తెలుస్తున్నది. ఈ దేవస్థానంలో హుండీల దొంగతనం జరిగిన, మద్యం సీసాలు ఉన్నా, స్వామివారి సొమ్ము మింగిన పట్టించుకునే నాధుడే లేడని భక్తుల ఆవేదన. గతంలో అనేక దపాలు స్వామివారి కొండపైన హుండీలో దొంగతనం జరిగాయి. ఈ క్రమంలో ప్రైవేట్ సెక్యూరిటీని ఏర్పాటు చేశారు .అదేవిధంగా సిసి కెమెరాలు ఉన్నాయి. కార్యాలయ భవనం తాళాలు సిబ్బంది వద్దే ఉంటాయి. ఇలాంటి పరిస్థితులలో దేవస్థాన కార్యాలయ భవనంలో మద్యం సీసాలు ఎవరో పెట్టారని సిబ్బంది అనడం ఎంతవరకు సమంజసం అనే భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొంతకాలం క్రితం స్వామి వారి యొక్క నిధులు సుమారు 14 లక్షల రూపాయలు కాజేసారని ముగ్గురు ఉద్యోగులను అన్నవరం దేవస్థానం అధికారులు సస్పెండ్ చేశారు. వారిలో ఒకరు గుమస్తా రవి. ఇతడు కోరుకొండ దేవస్థానంలోనే చాలా కాలం నుండి పనిచేస్తున్నట్లు తెలుస్తున్నది. సస్పెండ్ అయినటువంటి రవిని తిరిగి ఇదే ఆలయంలో బాధ్యతలు అప్పజెప్పడంపై ఎండోమెంట్ ఉన్నతాధికారుల పై భక్తులకు అనుమానం కలుగుతున్నది. ఎండోమెంట్ ఉన్నతాధికారులకు గుమస్తా రవి ముడుపులు అందించి తిరిగి ఇక్కడే పోస్టింగ్ వేయించుకున్నట్లుగా పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఫోటోలు చాలా కాలం క్రితం తీసినవి అని ప్రస్తుతం ఉన్న సిబ్బంది చెప్తున్నప్పుడు కార్యాలయ భవనంలోకి మద్యం సీసాలు ఎలా వచ్చాయి అనేది కూడా వారు చెప్పవలసి ఉన్నది. అదేవిధంగా మద్యం సీసాల సంఘటనను పోలీసులకు ఫిర్యాదు చేయవలసి ఉన్నది. ఇలాంటి పని ఏమీ జరగకపోవడంతో సిబ్బందిపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. కోరుకొండ దేవస్థానంలో వచ్చేటటువంటి అనేకమైనటువంటి కానుకలను కూడా వీరు మాయం చేసినట్లుగా తెలుస్తున్నది. వీటిపై సమగ్రంగా దర్యాప్తు జరపాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు. ఇంత పెద్ద దేవస్థానంలో జరిగే అక్రమాలను అన్నవరం దేవస్థానం అధికారులు పట్టించుకోకపోవడం పై పలు అనుమానాలు భక్తులు వ్యక్తం చేస్తున్నారు. ఆలయం బాగుపడుతుంది అభివృద్ధి చెందుతుంది అని అన్నవరం దేవస్థానంకు దత్తత ఇస్తే గతంలో కంటే దిగజారిపోయే పరిస్థితులను అన్నవరం అధికారులు కల్పించడం శోచనీయం. కాగా గ్రామస్తులు ఈ సంఘటన పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గుమస్తాల పాలనలో దేవస్థానం దిగజారిందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ప్రజా ప్రతినిధులను కాకాపడితే ఎన్ని తప్పులు చేసినా ఇక్కడే ఉండవచ్చు అని ఇక్కడి సిబ్బంది యొక్క నమ్మకం.దానిని నిజం చేస్తూ ప్రజా ప్రతినిధులు పాలన చేయడం ఆ లక్ష్మీనరసింహస్వామి వారి యొక్క ఆగ్రహానికి గురికాక తప్పదని భక్తులు వ్యాఖ్యానిస్తున్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

# గోగ్రాస సమర్పణ




**జగ్గయ్యపేట జనవరి20 సూర్య న్యూస్** : తెలంగాణ రాష్ట్రం సూర్యాపేట జిల్లా కోదాడ మండలం గొండ్రియాల గ్రామానికి చెందిన రైతు బండ్ల కృష్ణారావు ఎన్టీఆర్ జిల్లా పెనుగంచి ప్రోలు గ్రామంలో కొలువై ఉన్న శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం గోవులకు సోమవారం 70 వరిగడ్డి కట్టలు వారి సొంత ఖర్చులతో సమర్పించారు. వారికి ఆలయ కార్య నిర్వహణ అధికారి, చైర్మన్ ,ధర్మ కర్తల మండలి సభ్యులు అభినందనలు తెలిపి అమ్మవారి ప్రసాదాలు అందజేశారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేత




**తాళ్ళపూడి జనవరి 20 సూర్య న్యూస్** : వైద్య సేవలు పొంది ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్న తాళ్లపూడి మండలానికి చెందిన ఇరువురికి రెండు చెక్కులు మంజూరు కాగా, వాటిని తాళ్లపూడి మండల అభివృద్ధి కార్యాలయానికి వచ్చిన కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు సోమవారం ఆయా కుటుంబాలకు అందజేసారు పడాల నాగ సురేష్ కు రూ. 49,937, చిట్టాల నాగ సత్యనారాయణకు రూ. 85,561 చెక్కును ముఖ్యమంత్రి సహాయానిధి నుండి పంపిణీ చేసారు.

## విచారణ జరిపి చట్టపరంగా

# న్యాయం చేస్తాం

**: జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్**

**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)**

**కార్యక్రమానికి 78 ఫిర్యాదులు**

**కర్నూలు జనవరి 20సూర్య న్యూస్** : ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో జి. బిందు మాధవ్ ఐపియస్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 78 ఫిర్యాదులు వచ్చాయి.




**వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని..** 1)కర్నూలు కు చెందిన హసీనా బేగం, మహబూబ్ భాషా కలిసి కర్నూలులోని , మద్దూర్ నగర్ లో జాబ్ కన్సల్టెన్సీ నిర్వహిస్తున్నారు. బెంగుళూరు లో సాఫ్ట్ వేర్ ఉద్యోగం ఇప్పిస్తామని రూ. 1 లక్ష 80 వేలు తీసుకొని మోసం చేశారని కర్నూలు , ఎల్బీఎస్ నగర్ కు చెందిన వీర అరుణ్ కుమార్ ఫిర్యాదు చేశారు. 2)30 గొర్రెలు దొంగతనం చేసిన బాలు, నాగరాజు, దుబ్బ రామకృష్ణల పై చర్యలు తీసుకోని న్యాయం చేయాలని సి.బెలగల్ మండలం, పోలుకల్లు గ్రామానికి చెందిన పలుదొడ్డి జమ్మన్న ఫిర్యాదు చేశారు. 3)కుమారుడు ఇబ్బందులకు గురి చేస్తున్నాడని కర్నూలు, సోమిశెట్టి నగర్ కు చెందిన రామయ్య ఫిర్యాదు చేశారు. 4)మా కుమార్తె చనిపోయింది. ఇద్దరు కుమార్తెలకు ఆస్తి ఇవ్వకుండా నా అల్లుడు ఇబ్బందులకు గురి చేస్తున్నాడని కొత్తపల్లి మండలం, నందికుంటగ్రామం కు చెందిన జి. వెంకటలక్షమమ్మ ఫిర్యాదు చేశారు. 5)నాకు తెలియకుండానే నా పేరు మీద రూ. 1 లక్ష గొర్రెల లోన్ తీసుకొని బ్యాంకులో పని చేసే చంద్ర, చాంథ్ భాషా లు కలిసి మోసం చేశారని దేవనకొండ మండలం, బండగట్టు గ్రామానికి చెందిన అరుణమ్మ ఫిర్యాదు చేశారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్ హామీ ఇచ్చారు.ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు,సిఐ శివశంకర్ పాల్గొన్నారు.

## పేటలో మెరుగైన క్రీడా సౌకర్యాలు కల్పించండి

**శాప్ కు ఎమ్మెల్యే తాతయ్య వినతి**

**జగ్గయ్యపేట జనవరి20 సూర్య న్యూస్** : విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో స్పోర్ట్స్ అథారిటీ శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడు, ఎండి పిఎస్ గిరీషాను జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర సోమవారం కలిసారు.ఈ సందర్భంగా జగ్గయ్యపేట పట్టణంలో ఉన్న స్విమ్మింగ్ పూల్ ను మున్సిపాలిటీకి ఇవ్వాలని శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడును కోరారు.జగ్గయ్యపేటలో ఉన్న రెండు శాప్ క్రీడ ప్రాంగణాలను అభివృద్ధి చేస్తామని, సౌకర్యాలు మెరుగుపరుస్తామని, కావలసిన వసతులన్నీ కల్పించడానికి అధికారుల బృందాన్ని పర్యవేక్షణకు పంపిస్తామని వారు వచ్చి,నివేదిక సమర్పించినాక అన్ని వసతులు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. త్వరలో జగ్గయ్యపేట ప్రాంతం నుంచి అత్యుత్తమ క్రీడాకారులు తయారు కావడానికి వారికి వసతులు, మౌలిక సదుపాయాలు కల్పిస్తామని శాప్ చైర్మన్ ,ఎండి ఎమ్మెల్యేకు మాట ఇచ్చారు.



# తక్షణమే ప్రజా సమస్యలను పరిష్కరించాలి

**త్వరలో అన్ని చెరువులకు నీటి నింపుతాం...రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవిత**

**ప్రజాదర్బార్ లో వచ్చిన సమస్యలకు వెంటనే పరిష్కారం చూపించాలని అధికారులకు మంత్రి సవితమ్మ ఆదేశాలు**





**సోమందేపల్లి జనవరి 20 సూర్య న్యూస్**

తక్షణమే ప్రజా సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.సోమందేపల్లి మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయంలో మంత్రి ప్రజాదర్బార్ ను నిర్వహించారు. ఇందులో భాగంగా పలువురు ప్రజలు, నాయకుల నుంచి పలురకాల అర్జీలను మంత్రి స్వీకరించారు. అక్కడికక్కడే పరిష్కరించాల్సిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా మంత్రి సవిత, మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నాయకత్వంలో సుపరిపాలన దిశగా తమ ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. ప్రజాదర్బార్ లో వచ్చిన సమస్యలను ఎలాంటి ఆలస్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ఎలాంటి ఆలస్యం చేయకుండా సమస్యలను సకాలంలో పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రెవెన్యూ సదస్సులు, పల్లె పండుగలు , పొలం పిలుస్తోంది అంటూ అధికారులు ప్రజల వద్దకే పరిపాలన చేస్తున్నారు ఒకపక్క సంక్షేమంతో పాటు, అభివృద్ధి పనులు పోలవరం అమరావతి పనులు సాగుతున్నాయని మంత్రి తెలిపారు. సచివాలయ ఉద్యోగులు బాధ్యతతో పని చేయాలని విధుల పట్ల నిర్లక్ష్యంగా వహిస్తే సహించేది లేదని ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలోనే పరిష్కరించాలని తెలిపారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నాం ఆరు నెలల్లోనే సిసి రోడ్లు డ్రైనేజీలు గోకులం షెడ్లు తో పాటు మరెన్నో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టాం. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నాం ఉచిత గ్యాస్ సిలిండర్ ఇచ్చాం ఇచ్చిన మాట ప్రకారం 4000 పెన్షన్లు పెంచాం అన్న క్యాంటీన్లు ఓపెన్ చేసాం త్వరలోనే తల్లికి వందనం ,మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం,రైతు భరోసా , కొత్త రేషన్ కార్డులతో పాటు ,కొత్త పెన్షన్లు, ఎన్టీఆర్ హౌసింగ్ పిల్లను మంజూరు చేస్తామని అదేవిధంగా నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న చెరువులను నీటితో నింపుతామని తెలియజేసిన మంత్రి సవితమ్మ,ఈ కార్యక్రమంలో ఆర్.డి.వో ఆనందరావు, డి.ఎస్.పి వెంకటేశ్వర్లు వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

## అర్జీదారుల సమస్యలను సత్వరమే...

# పరిష్కారం చేయాలి



**కొవ్వూరు జనవరి 20 సూర్య న్యూస్** : అర్జీదారులు వ్యయ ప్రయాసలుపడి ఆర్డీఓ కార్యాలయం వరకు రానవసరం లేదని కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత అన్నారు సోమవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన 'పి. జి. ఆర్. ఎస్ – మీ కోసం' వేదికలో వచ్చిన అర్జీలను ఆమె స్వీకరించారు ఈ సందర్భంగా సుస్మిత మాట్లాడుతూ డివిజన్ లో ఉన్న మండల తహసీల్దార్ కార్యాలయాల్లో మీ కోసం అర్జీలు సమర్పించుకోవచ్చని అని అన్నారు.

## బెల్లాల చెరువు గ్రామంలో పశు ఆరోగ్య

# వైద్య శిబిరం కార్యక్రమం

**గోరంట్ల జనవరి 20 సూర్య న్యూస్** : మండల పరిధి లోని పాలసముద్రం పంచాయతీ బెల్లాల చెరువు గ్రామంలో సోమవారం పశు ఆరోగ్య వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పశు ఆరోగ్య వైద్య శిబిరం కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా గ్రామాల్లో ఏర్పాటు చేశారు.అందులో భాగంగా పాలసముద్రం పంచాయతీ బెల్లాల చెరువు గ్రామంలో నిర్వహించారు. ఈకార్య క్రమంల ఐ ఎస్ ఏ యశ్వంత్, ఏ హెచ్ ఏ శ్రీనివాసులు, భాను, పశు వైద్య సిబ్బంది మరియు స్థానిక తెలుగు దేశం పార్టీ నాయకులు తెలుగు దేశం పార్టీ రాష్ట్ర వాల్మీకి సాధికారిక సమితి స్టేట్ మెంబర్ బెల్లాలచెరువు చంద్ర మరియు క్లస్టర్ ఇంచార్జ్ మనోహర్, జయచంద్ర రెడ్డి,గంగాధర్,అంజినప్ప,వెంకట రమణ,ఫీల్డ్ అసిస్టెంట్ అంజి, కాటే పల్లి అంజి, కిష్ట, పరమేష్ నాయక్,లెజెండ్ శీన, గ్రామస్తులు,రైతులు, తదితరులు పాల్గొన్నారు.




## ఏపీలో ఫిబ్రవరి 1 నుంచి వాళ్లందరికీ పింఛన్లు కట్..!




**పులివెందుల జనవరి 20 సూర్య న్యూస్:** ఆంధ్రప్రదేశ్ లో చాలావరకు అర్హతలు లేకుండానే పింఛన్లు తీసుకుంటున్న వారిని ఏరివేసేందుకు అధికార యంత్రాంగం తనిఖీలు మొదలుపెట్టింది, తాజాగా దివ్యాంగుల కేటగిరీలో అర్హత లేని వారిని గుర్తించేందుకు అధికారులు సన్నద్ధం అవుతున్నారు.ఈ నెల 22 నుంచి 30 వరకు పీజీ వైద్య విద్యార్థులు రోజుకు 200మంది లబ్ధిదారులకు చొప్పున పరీక్షలు నిర్వహించనున్నారు. ఒకవేళ వైద్య పరీక్షలకు వెళ్లకపోతే ఫిబ్రవరి 1 నుంచి అనర్హులకు పింఛన్ను నిలిపి వేయనున్నారు.

## ఆంధ్రజ్యోతి ఎండి రాధాకృష్ణ కు

# నాన్ బైలబుల్ వారెంట్..!

**ఎన్టీఆర్ బ్యూరో జనవరి 20 సూర్య న్యూస్ :** ఆంధ్రజ్యోతి ఎండి రాధాకృష్ణ తో పాటు మరో ఐదుగురికి జగ్గయ్యపేట న్యాయస్థానం నాన్ బైలబుల్ వారెంట్ జారీ చేశారు. 2017 వ సంవత్సరంలో నమస్తే తెలుగు దినపత్రిక సంపాదకులు ముత్యాల సైదేశ్వర రావు పై అసత్య వార్తలను ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రసరించడం పై పరువు నష్టం దావాను సీనియర్ న్యాయవాది సామినేని వెంకటేశ్వరరావు ద్వారా జగ్గయ్యపేట కోర్టులో ఆంధ్రజ్యోతి మేనేజింగ్ డైరెక్టర్ రాధాకృష్ణ, ఎడిటర్ శ్రీనివాస్, సబ్ ఎడిటర్ మాధవి జగ్గయ్యపేట పాత్రికేయులు కాకరపర్తి వెంకటరమేష్,బుడ్డి నాగేశ్వరరావు, నారాయణ కృష్ణారావు లపై వేయడం జరిగింది.ఈ కేసులో వారు వాయిదాలకు హాజరుకానందున జగ్గయ్యపేట న్యాయస్థానం ప్రత్యేకంగా లాయర్ కమిషనర్ గా న్యాయవాది దాసరి వెంకట కృష్ణ నునియమించడం జరిగింది.


# అరటిపండు యొక్క ఉపయోగాలు



**పులివెందుల జనవరి20 సూర్య న్యూస్:** ఆంధ్రప్రదేశ్, తెలంగాణతో పాటు దేశంలో ఎక్కువగా ఇష్టపడే పండ్లలో అరటి పండు ఒకటి వీటిలో చాలా రకాలు ఉన్నాయి. అరటి పండ్లలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి, శరీరానికి శక్తినిచ్చే కార్బొహైడ్రేట్లు, గుండెను పదిలంగా ఉంచే పొటాషియం బాగా లభిస్తాయి తియ్యదనంతో, పసుపు రంగులో ఉండే అరటిపండ్లు మనకు ఎక్కువగా లభిస్తాయి. ఆకుపచ్చ అరటి పండ్లు కూడా మనకు అందుబాటులో ఉంటాయి, ఆకుపచ్చ అరటి పండ్లను కూరగాయ రూపంలో ఎక్కువగా వినియోగిస్తారు. సుమారు 80 గ్రాముల అరటిపండులో లభించే పోషకాలు, ఎనర్జీ 65 కిలో క్యాలరీలు ప్రొటీన్, 1 గ్రాము ఫ్యాట్, 0.1 శాతం కార్బొహైడ్రేట్స్ ,16.2 గ్రాములుఫైబర్,1.1 గ్రాములు పొటాషియం,264 మిల్లీ గ్రాములు రోజు ఒక అరటి పండు తినడం వల్లఎన్నోరకాల ఉపయోగాలు,ఆరోగ్యవంతమైన లక్షణాలున్న పండు అరటిపండు...

## మున్సిపల్ ఎన్నికల ధ్యేయంగా తెదేపా నాయకులు కార్యకర్తలు పని చేయాలి

**తెదేపా జిల్లా తెలుగు యువత జనరల్ సెక్రటరీ విజయ్ కుమార్ రెడ్డి**



**పులివెందుల జనవరి 20 సూర్య న్యూస్:** మున్సిపల్ ఎన్నికల ధ్యేయంగా తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పని చేయాలి అని కడప జిల్లా తెలుగు యువత జనరల్ సెక్రెటరీ విజయకుమార్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన నివాసంలో పత్రిక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా విజయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాల కు పాల్పడితే ఎటువంటి వారినైనా ఉపేక్షించవద్దు, అని పులివెందులలో గత కొన్ని రోజులుగా అసాంఘి కార్యక్రమంలో తెదేపా పేరు వినిపిస్తుందని మా దృష్టికి వచ్చింది,అసాంఘిక కార్యక్రమాలకు నియోజకవర్గ ఇన్చార్జ్ బీటెక్ రవి కానీ టిడిపి నాయకులకు గానీ ఎటువంటి సంబంధం లేదు, అని ఎవరైనా పార్టీ పేరు చెప్పుకుంటూఅసాంఘిక కార్యక్రమాలలో చేస్తే పోలీసులు వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని అలాగే గతంలో మట్కా పై ఉక్కు పాదం మోపిన పోలీసులు అదే కోవలోనే అసాంఘిక కార్యక్రమాలపై ఉక్కు పాదం మోపాలి అని అన్నారు.

# రాజకీయ లబ్ధి కోసమే బిఆర్ఎస్ ధర్నాలు

**వ్యక్తిగత స్వలాభం కోసమే కాంగ్రెస్ పార్టీని బదనం చేస్తుండ్రు...మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు**

**మిర్యాలగూడ జనవరి 20 సూర్య న్యూస్** : మిర్యాలగూడ పరిధిలోని బొర్రాయపాలెం,అన్నారం గ్రామపంచాయతీ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సమావేశం నిర్వహించారు.వారు మాట్లాడుతూ రాజకీయ లబ్ధి కోసమే బిఆర్ఎస్ పార్టీ ధర్నాలను చేస్తున్నారని, గ్రామాలలో వ్యక్తిగత స్వలాభం కోసమే కాంగ్రెస్ పార్టీని బదనం చేస్తూ, ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలు పేదలకు దరి చేరవు అంటూ దుష్ప్రచారాలు చేస్తే సహించేది లేదని అన్నారు. గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని,అప్పుడు ధర్నాలు కూడా ముందుకు రాని అప్పటి నాయకులు ఊసరవెల్లిలా పార్టీలు మారుతూ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో రేషన్ కార్డులు ఇస్తుంటే గ్రామాలలో బిఆర్ఎస్ నాయకులు దుష్ప్రచారాలు చేయడం సహించేది లేదని హెచ్చరించారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అందరికీ ,రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇవ్వడం జరుగుతుందన్నారు. గ్రామాలలో ఎలాంటి సమస్యలు ఉన్న ఈనెల 21 నుండి గ్రామసభలు నిర్వహిస్తమని ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హులైన వారందరూ గ్రామ పంచాయతీ,ఎంపీడీవో కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.ఇది ప్రజా ప్రభుత్వమని పేదలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని గ్రామాలలో అందరం కలిసికట్టుగా ఉంటేనే గ్రామం అభివృద్ధి చెందుతుందని గ్రామాలలో ఎలాంటి సమస్యలు ఉన్న ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను వెంటనే పరిష్కరించు కోవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బిక్షపతి,మాజీ సర్పంచ్ బ్రహ్మయ్య, సైదాచారి, కందుల మధుసూదన్ రెడ్డి, మాజీ హై స్కూల్ చైర్మన్ వీరయ్య, జానకిరెడ్డి, భార్గవ్,రెడ్డి, మధు, ఆంజనేయులు, సురేష్, వీరశేఖర్,కిలారి సురేష్, సతీష్, రామచంద్రు, వెంకటయ్య, సైదయ్య, శ్రీనివాస్ రెడ్డి, బుచ్చయ్య, మధు, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



సూర్య
మంగళవారం 21 జనవరి, 2025

# రహదారి భద్రతపై వాహదారులకు అవగాహన

**జనవరి 16 నుండి ఫిబ్రవరి 15 వరకు జరగబోయే జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు**

**డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ ఎస్ శాంత కుమారి**

**కర్నూలు జనవరి 20సూర్య న్యూస్** : మండల పరిధిలో ని బి తండ్రపాడులోని క్రెడో స్కూల్ లో జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల కార్యక్రమాలు డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ శాంత కుమారి ఆధ్వర్యంలో నిర్వహించారు. క్రెడో స్కూల్లో రోడ్డు భద్రతా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈ ఐ బి డ్రైవర్లు %డ% అటెండర్లు, పాఠశాల సిబ్బంది హాజరయ్యారు. పిల్లల బస్సు భద్రత, డ్రైవర్ల క్రమం తప్పకుండా ఆరోగ్య తనిఖీలపై సూచనలు ఇచ్చారు. విద్యార్థులను ఇంటి నుండి పాఠశాలకు మరియు పాఠశాల నుండి నివాసానికి తీసుకెళ్లడానికి మరియు భద్రతను గూర్చి సూచనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు ఎస్ నాగరాజా నాయక్, ఎం వి సుధాకర్ రెడ్డి లు మాట్లాడుతూ జనవరి 16 నుండి ఫిబ్రవరి 15 వరకు నిర్వహించే రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా వాహనదారులు, ప్రజలు, విద్యార్థులను భాగస్వామ్యం చేసి రహదారి భద్రతలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సంపూర్ణ అవగాహన కల్పించరు. వాహనదారులు మద్యం సేవించి వాహనం నడపకూడదన్నారు, మోటార్ సైకిల్ నడుపుతున్నప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి, రాష్ డ్రైవింగ్, అధిక వేగం అత్యంత ప్రమాదకరమన్నారు, వాహనదారులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. ముఖ్యంగా సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు డ్రైవింగ్ చేయడం ఎంతో ప్రమాదకరమన్నారు. అదే విధంగా కారులో ప్రయాణిస్తున్నప్పుడు సీట్ బెల్ట్ ను ధరించడం దాని యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. ఆటోలో పరిమితికి మించి ప్రయాణించరాదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు ఎస్. నాగరాజ నాయక్, ఎం.వి.సుధాకర్ రెడ్డి, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు వి. బాబు కిషోర్, ఎన్. గణేష్ బాబు, ట్రాన్స్పోర్ట్ హెడ్ కానిస్టేబుల్లు చలపతి, వి. విజయ భాస్కర్, మరియు హోమ్ గార్డు. డైరెక్టర్ ఎస్.బి.కార్తీక్ కుమార్, స్కూల్ ఇంచార్జ్. కె. ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.






## ఆకుల రామకృష్ణ నూతన సంవత్సరం సందర్భంగా

# విద్యార్థులకు పుస్తకాలు, పెన్నలు పంపిణీ

**రావులపాలెం జనవరి 20సూర్య న్యూస్ :** ఆకుల ఆధ్వర్యంలో పాఠశాలల విద్యార్థులకు ఎన్డీఏ కూటమి నాయకులు పుస్తకాలు పెన్నలు పెన్సిలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సీనియర్ రాజకీయ నాయకులు. ఎన్డియే నేత తెలుగురైతు ప్రధానకార్యదర్శి. కాపు ఉద్యమ నేత ఆకుల రామకృష్ణకు నూతన సంవత్సరం పురస్కరించుకొని, ఆయన జ్ఞాపకార్థం సుమారు ఆరువందల పెన్నలు పుస్తకాలు పెన్సిళ్లను మండలం పరిధిలోని ఈతకోట గ్రామంలో పాఠశాలలకు పంపించారని తెలిపారు. విద్యార్థులకు ఈతకోట గ్రామానికి చెందిన ఎన్డీఏ కూటమి నాయకులు ఆధ్వర్యంలో సోమవారం నాడు గ్రామంలోని మెయిన్ రోడ్డులో ఉన్న జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాలకు పాఠశాలలోని అంగన్వాడీ విద్యార్థులకు .బాబా నగర్లోని మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలల్లో అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు మండల అధ్యక్షులు యర్రంశెట్టి నాగేశ్వరరావు (బుజ్జి ).గోపాలపురం నీటి సంఘం మాజీ అధ్యక్షులు ఆకుల శ్రీనివాస్. బీజేపీ కొత్తపేట అసెంబ్లీ కో కన్వీనర్ గండ్రోతు వీరగోవిందరావు. మాజీ ఎంపిటిసి మానే గోవిందు. జెడ్పి పాఠశాల కమిటీ చైర్మన్ పిప్పర రమేష్. జనిపిరెడ్డి వెంకట సురేష్. తోట నాగరాజు. ఆకుల శ్రీను( టీవీ శ్రీను )జనసేన పార్టీ వీర మహిళా. సమాజ సేవకురాలు గండ్రోతు దుర్గాదేవి. గొర్రెల నాగరాజు. ఆకుల శివ. మల్లేశ్వరపు శ్రీనివాస్. గండ్రోతు దుర్గా సురేష్. తదితరులు చేతులు మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాలల హెచ్ ఎమ్ లు కొవ్వూరి కృష్ణారెడ్డి. వర సోమయ్య .పిఈటీ టేకి రామకృష్ణ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ఎల్లప్పుడు నిత్యం సమాజ సేవలో కొనసాగుతు పాఠశాలల అభివృద్ధికి తోడ్పాటును అందిస్తు విద్యార్థులకు చేయూత నిచ్చిన పెద్దలు రామకృష్ణను అభినందించారు.



## అభివృద్ధికి సహకరించండి

# అందరికీ న్యాయం చేస్తా..

**ప్రభుత్వ ఆసుపత్రి కమిటీ మెంబర్స్‌గా ఉప్పర రాజగోపాల్,పూజారి లక్ష్మీదేవి**

**పామిడి జనవరి 20 సూర్య న్యూస్ :** గుంతకల్ నియోజకవర్గం శాసనసభ్యుడు గుమ్మనూరు జయరాం పామిడి పట్టణంలో పర్యటించి రోడ్డు విస్తరణ చేస్తున్న సంగతి అందరికీ తెలిసినది అక్కడ ఉన్నటువంటి కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ మీకు ప్రతి ఒక్కరికి న్యాయం చేసి తీరుతాను మీరు అభివృద్ధికి సహకరించా లనారు ఒకటే గతంలో ఏ ప్రభుత్వం చేయలేని పని పామిడి పట్టణంలో అభివృద్ధి చేసి చూపిస్తామని గతంలో ఎన్నికల సమయంలో మాట చెప్పాం అందులో భాగంగానే ఎన్ని కష్టాలు ఎన్ని అవమానాలు పడిన చివరకు మాత్రం మీకు న్యాయం చేసే రోడ్డు విస్తరణ చేస్తామని ముక్తకంఠంతో తెలియజేశారు బస్టాండ్ కాంపౌండ్ వాల్ మరియు ఎన్నికైనటువంటి ఆస్పత్రి కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసిన అనంతరం ఎమ్మెల్యే ప్రజలతో మాట్లాడుతూ గత ప్రభుత్వాలు అభివృద్ధి చేయకుండా కాలయాపన చేసి సమయాన్నంతా వృధా చేసిన సంగతి మీ అందరికీ తెలిసినదే అలా కాకుండా పామిడి మండలంలో పట్టణంలో గతంలో ఎవరు కనివిధి ఎరుగని రీతిలో అభివృద్ధి చేసి చూపిస్తాను. మి నుండి నాకు కావాల్సింది ప్రతి ఒక్కరూ సహకరిస్తే ప్రతి ఇంటిలో గుర్తుండిపోయేలా అభివృద్ధి చేస్తాను ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిరంతరం ప్రతి గ్రామంలో అభివృద్ధి చేసే విధంగా చూడాలని చాలా సందర్భాల్లో ఎమ్మెల్యేలకు చెప్తూ ఉంటారు. మేము కూడా ప్రతి గ్రామంలో మంచినీటి సమస్య రోడ్లు సమస్య లు ఉన్న పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తాం గతంలో పామిడి పట్టణంలో చాలామంది ఎవరే గాని రోడ్డు విస్తరణ చేస్తే మాకేం లాభం అనే విధంగా కాలయాపన చేశారు నేను మాత్రం మీరు నన్ను నమ్మి ఓట్లు వేసినందుకు గాను గంగా ఎవరికి ఇబ్బంది పెట్టకుండా అందరిని ఆప్యాయంగా ఒప్పించి అభివృద్ధి చేసి చూపిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పామిడి మండల ఇంచార్జ్ ఈశ్వర్ కత్తిరిమల ప్రభాకర్ చౌదరి జనసేన పార్టీ నాయకులు బిజెపి పార్టీ నాయకులు తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





## సీ.బెళగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన...

# రాష్ట్రీయ బాల స్వస్తిక సమన్వయకర్త డాక్టర్ శైలేష్ కుమార్

**సి.బెళగల్ జనవరి 20 సూర్య న్యూస్** : మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని రాష్ట్రీయ బాల స్వస్తిక సమన్వయకర్త డాక్టర్ శైలేష్ కుమార్ సందర్శించారు,మహిళా ఆరోగ్య కార్యకర్తలు,సామాజిక ఆరోగ్య అధికారుల సమావేశంలో పాల్గొని అసంక్రమిత వ్యాధులపై సమీక్షించినారు. అనంతరం మండలంలోని రెండవ సచివాలయ పరిధిలో ఇంటింటి సర్వే నిర్వహించి కుష్టు వ్యాధి గ్రస్తులను గుర్తించే కార్యక్రమము పాల్గొన్నారు, అనంతరం డాక్టర్ శైలెస్ కుమార్ మాట్లాడుతూ ఈనెల 20.01.2025 నుండి 02.02.2025 వరకు పట్టణ మరియు గ్రామీణ ప్రాంతములో కుష్టు వ్యాధిపై ఇంటింటి సర్వే జరుగుతుందని తెలియ చేసినారు. అంగవైకల్యాన్ని నివారించేందుకు ముందుగానే కుష్టు వ్యాధి గుర్తింపు కార్యక్రమాన్ని 15రోజులపాటు చేపడుతున్నామని,ప్రతి ఆశా కర్తకర్త కుటుంబములోని మహిళలను మరియు పురుష వాలంటీర్స్ పురుషులను భౌతికంగా పరీక్ష చేస్తారు. కుష్టు అనుమానిత లక్షణములు ఉంటే ఆరోగ్య కేంద్రము లోని వైద్యాధిగారిచే వ్యాధి నిర్ధారణ చేసి ఎమ్.డి.టీ. మందులు ఉచితంగా అందజేస్తారని తెలియజేసినారు. చర్మముపై స్పర్శ లేని మచ్చలు,చెవులపై కణితులు, చేతులనుండివస్తువులు జారి పోవడము, కాళ్ళలో పుండ్లు, చెప్పులు జారిపోవడం, స్పర్శలేని మచ్చలు,రాగి రంగు మచ్చలు, చర్మంపై బుడిపెలు మొదలగునవి కుష్టు వ్యాధి లక్షణములుంటే వెంటనే పరీక్షలు చేయించుకోవాలన్నారు, వ్యాధి నిర్ధారణ అయితే 6 నెలల నుంచి 12నెలల పాటు చికిత్స తీసుకుంటే వ్యాధి నయం అవుతుందన్నారు, సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ వ్యాధి లక్షణాలపై స్వీయ పరీక్షలు చేసుకునేలా ప్రజలకు అవగాహనా కల్పించాలని తెలిపినారు. సి. బెళగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మిథున్ కుమార్ రెడ్డి గారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతము లోని కుష్టు వ్యాధి అనుమానితులు ప్రభుత్వ ఆసుపత్రి, ఓ.పి.నెంబర్ 37లో పరీక్ష చేయించుకోవాలని తెలియజేసినారు. కుష్టు రోగుల పట్ల సమాజము లో చిన్న చూపు, వివక్ష చూపరాదన్నారు. ఈ కార్యక్రమములో సి. హెచ్.ఓ ఉమా మహేశ్వరి ,పర్యవేక్షకులు మద్దిలేటి గారు,మహిళా ఆరోగ్య ఆరోగ్య కార్యకర్త పుష్పలత మరియు ఆశా కార్యకర్తలు,మగ వాలంటీర్లు మరియు ప్రొజెక్షనిస్ట్ ఖలీల్ పాల్గొన్నారు.



## బయ్యారం ప్రెస్ క్లబ్

# క్యాలెండర్ ఆవిష్కరణ

**జర్నలిస్టులు సమాజానికి ఆదర్శప్రాయులు- ఎమ్మెల్యే కోరం కనకయ్య**


**మహబూబాబాద్ జనవరి 20 సూర్య న్యూస్:** నిత్యం సమాజంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో విలువైనదని, సమాజానికి, ప్రభుత్వం నాకు దిక్సూచి లాంటివారని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయడంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో విలువైనదని ,ఇల్లెందు శాసనసభ్యులు కోరం కనకయ్య అన్నారు. ఆదివారం మండ లంలోని బయ్యారం ప్రెస్ క్లబ్ రిజిస్ట్రేషన్ నెం 348/2021 కార్యాలయంలో, 2025 క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సంకపల్లి సుమన్ రెడ్డి అధ్యక్షతన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాల్గొని, క్యాలెండర్ ఆవిష్కరణ చేసి , మాట్లాడుతూ, మండలంలో 2021 సంవవత్సరంలో బయ్యారం -ప్రెస్ క్లబ్ రిజిస్ట్రేషన్ చేసుకుని ఎంతో సఖ్యతగా ఉంటూ , ఇండిపెండెంట్ గా అన్ని వర్గాల వారి వార్తలను ,నిత్యం ,అందిస్తూ జిల్లాలో పలు సంఘాలకు, అధికారులకు,ఆదర్శంగా నిలుస్తూ ఉన్నారని, ప్రెస్ క్లబ్ వ్యవస్థాపకులను, అధ్యక్షులను, కమిటీ వారిని కొనియాడారు. బయ్యారం ప్రెస్ క్లబ్ సంఘానికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో బయ్యారం ప్రెస్ క్లబ్ క్యాలెండర్ కు సహకరించిన దాతలు,నాయకులు భూక్య ప్రవీణ్ నాయక్ ,తిరుమల ప్రభాకర్ రెడ్డి, చెరుకుపల్లి నరేందర్, మండ నాగరాజు, షేర్ వెంకన్న ,చెరుకుపల్లి నరసయ్య ,నాగమణి, పెద్దినేని వెంకటేశ్వరరావు, పోతుగంటి సుమన్, గుంజా వీరస్వామి,తమ్మిశెట్టి వెంకటపతి ,వీరబోయిన సంపత్, కవిత, వేల్పుల శ్రీనివాస్, సూరం సుధాకర్ రెడ్డి , ఎర్రిపోతుల మధూకర్ రాజ్,తదితరులను ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో వారిని శాలువాలతో ఎమ్మెల్యే ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలోబయ్యారం ప్రెస్ క్లబ్,గౌరవ సలహాదారులు నాయిని ఇంద్రారెడ్డి, సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి , పగడాల శ్రీనివాస్, ప్రెస్ క్లబ్ సభ్యులు,షేక్.జిలాని, బాణోత్ స్వామి ,ప్రకాష్ ,సతీష్, కపిల్, సందీప్ ,వినయ్,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## రాజీవ్ రంజన్ మిశ్రా కు వినతి పత్రం అందచేసిన

# ఏంఎస్ఫ్ నాయకుడు

**హిందూపురం జనవరి 20సూర్య న్యూస్** కేంద్ర ప్రభుత్వం నియమించిన రాజీవ్ రంజన్ మిశ్రానుని కలసి అనంతపురం కలెక్టర్ కార్యాలయం లోసోమవారం వినతిపత్రం అందచేసిన ఏం ఎస్ ఫ్ జిల్లా అద్యక్షుడు రవికుమార్. ఈ సందర్బంగా రవి కుమార్ మాట్లాడుతూ SC వర్గీకరణకు చట్టబద్దత కల్పించే దిశగా ఉమ్మడి జిల్లాల్లో SC, ఉపకులాల జాబితా సేకరణ అంశంపై ఏకసభ్య కమిషన్ రాజీవ్ రంజన్ మిశ్రా కు వినతిపత్రం ఇచ్చి రాష్ట్ర, దేశ వెప్తంగా మాదిగ, మాదిగ ఉపకులాలు విద్య, వైద్య,సామాజిక అన్నిరంగాల్లో నష్టపోతూ ఉన్నత చదువులు చదివిన ఉద్యోగా అవకాశాలు రాక అందని ద్రాక్షాగా మారాయని మాదిగ, మాదిగ ఉపకులాలకు వర్గీకరనే పెద్ద దిక్కు అని వర్గీకరణతోనే మాదిగలకు సముచిత న్యాయం దక్కుతుందని సమానవాటా,సామాజిక న్యాయం వర్గీకరణతోనే జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దళిత సమైక్య జిల్లా అద్యక్షుడు నారాయణ, నాయకులు,జైభీం భారత్ పార్టీ నాయకులు ఊటుకూరు నాయరాజు, ఏం ఎస్ ఫ్ నాయకులు,లోకేష్,ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి రాజ్యాంగ వ్యతిరేక విధానాలతో...

# రాష్ట్రాల స్వయం ప్రతిపత్తికి పౌరహక్కులకూ ప్రమాదం

**సిపిఐ( యం.యల్) లిబరేషన్ పార్టీ పొలిటి బ్యూరో సభ్యులు కామ్రేడ్ వి.శంకర్**

**కర్నూలు జనవరి 20 సూర్య న్యూస్ :** జనవరి 20 వ తారీఖు సోమవారం కర్నూలు నగరంలోని అంబేద్కర్ భవన్లో సిపిఐ(యమ్.యల్) లిబరేషన్ ఆధ్వర్యంలో రాయలసీమ జిల్లాల "రాజ్యాంగ పరిరక్షణ" సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా లిబరేషన్ పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు కామ్రేడ్ వి. శంకర్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి బి.బంగార్రావు పాల్గొన్నారు. సౌహార్ద అతిథులుగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మునెప్ప పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి పార్టీ ఉమ్మడి కర్నూలు జిల్లా నాయకులు పిక్కిలి వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కామ్రేడ్ వి.శంకర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో ఏమాత్రం భాగస్వామ్యం లేని ఆర్.ఎస్.ఎస్ సంస్థ అధినేత మోహన్ భగవత్ దేశ స్వాతంత్ర్యానికి కొత్త భాష్యం చెపుతున్నారని, ఇటువంటి శక్తుల చేతుల్లో దేశం ఎక్కువ కాలం ఉంటే దేశం 100 ఏళ్ళు వెనక్కి వెళుతుందని. అటువంటి లక్ష్యంతోనే మోడీ, అమిత్ షా ల నేతృత్వంలో బిజెపి పాలన కొనసాగిస్తూ రాజ్యాంగాన్ని మార్చాలని ప్రయత్నం చేస్తోందని చెప్పారు. ప్రజలు వారి ప్రయత్నాలను తిప్పికొట్టి రాజ్యాంగాన్ని కాపాడుకోవాలనీ, తెలుగు నేలపై నుంచి మతోన్మాద రాజకీయాలను తరిమి కొట్టాలనీ పిలుపునిచ్చారు. రాష్ట్ర కార్యదర్శి బి బంగార్రావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో బిజెపి అధికారంలో లేకపోయినా టిడిపి, జనసేనల భుజాలపై స్వారి చేస్తూ వారి మతోన్మాద రాజకీయాలను ఇక్కడ వ్యాప్తి చేసే విధంగా వ్యవహరిస్తుందనీ, అందుకు సహకరించడం తప్ప నిరాకరించలేని బలహీన పరిస్థితుల్లో టిడిపి జనసేనలు ఉన్నాయని చెప్పారు. రాష్ట్ర ప్రజలు నిత్యావసరాల నుంచి హక్కుల సాధన వరకూ చైతన్యవంతమైన పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర స్టాండింగ్ కమిటీ సభ్యులు ఉదయ్ కిరణ్, రాష్ట్ర కమిటీ సభ్యులు రమణయ్య, ఏ నాగరాజు, హెచ్ వేమన, పార్టీ కడప జిల్లా నాయకులు బి.ఓబయ్య,చంద్రశేఖర్, అన్నమయ్య జిల్లా నాయకులు విశ్వనాథ్,చెన్నయ్య అనంతపూర్ జిల్లా నాయకులు టీఎస్.వలి, కర్నూలు జిల్లా నాయకులు నాగార్జున, మునిస్వామి తదితరులు ప్రసంగించారు. ఈ సదస్సుకు రాయలసీమ అన్ని జిల్లాల నుండి 200 మంది కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.




## ఉచిత పశు వైద్య శిబిరంను

# సద్వినియోగం చేసుకోండి

**: పశు వైద్యులు డాక్టర్ శివానంద్**

**మహానంది జనవరి 20 సూర్య న్యూస్** మండల పరిధిలో ని గాజులపల్లె గ్రామంలో ఉచిత పశువైద్య శిబిరంను పాడి రైతులు సద్వినియోగం చేసు కోవాలని గాజులపల్లె పశు వైద్యులు డాక్టర్ శివానంద్ పేర్కొన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ.. మహానంది మండలం గాజులపల్లి గ్రామంలోని పశు వైద్య కేంద్రంలో, మంగళవారం నిర్వహించే పశు వైద్య శిబిరంను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో 20వ తేదీ నుంచి 31వ తేదీ వరకు గ్రామాల్లో ఉచిత పశువైద్య ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తుందన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.






# కీయా పరిశ్రమరాకతో వేలాదిమందికి ఉపాధి

**కియా సెల్ఫీ స్పాట్ వద్ద సుందరీకరణ పనులు పరిశీలిస్తున్న మంత్రి సవిత**

**సోమందేపల్లి జనవరి 20 సూర్య న్యూస్ :** పెనుకొండ మండలం ఎర్రమంచి గ్రామ వద్ద కియా కంపెనీ ఎదురుగా సెల్ఫీ స్పాట్ వద్ద సుందరీ కరణ పనులు పరిశీలించిన మంత్రి సవిత, సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ విజనరీ లీడర్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, దూర దృష్టితో కియా లాంటి అంతర్జాతీయపరిశ్రమ రాకతో వేలాది మంది ఉద్యోగ ఉపాధి కలిగిందని , గొల్లపల్లి రిజర్వాయర్ రావడంతో వేలాది ఎకరాలకు సాగునీరు తాగునీరు సమస్య తీరిందని , మంత్రి సవితమ్మ తెలిపారు. జాతీయ రహదారి కావడంతో ఇటువైపు వెళుతున్న ప్రయాణికులు కీయా కంపెనీ వద్ద సెల్ఫీ తీసుకుంటున్నారు. మరింత సుందరీకరణ చేయాలని ఉద్దేశంతోనే పనులు ప్రారంభించాలని తెలిపిన మంత్రి సవిత,ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.








# జనవరి 21న అమరావతిలో గ్రీన్ఫీల్డ్ క్యాపిటల్ సిటీ నిర్మాణానికి జాతీయ హరిత ట్రిబ్యునల్ ద్వారా ఏర్పాటు చేసిన కమిటీ సమావేశం

**ఉదయగిరి జనవరి 20 సూర్య న్యూస్** : 2015లో ఈఏఎస్ శర్మ మరి కొంతమంది అమరావతి ప్రాంతం రాజధాని నిర్మాణానికి అనువైన స్థలం కాదని, ముంపుకు గురవుతుందని సుప్రీంకోర్టుకు వెళ్లడం జరిగింది.




ఆ తర్వాత జాతీయ హరిత ట్రిబ్యునల్ కలగజేసుకొని లోతైన అధ్యయనం చేసి 2017లో దీనిపై 145 పేజీల జడ్జిమెంట్ ఇచ్చింది. ఆంధ్ర ప్రదేశ్ రాజధాని నిర్మాణానికి అమరావతి అన్నివిధాలా అనువైన స్థలమని జాతీయ హరిత ట్రిబ్యునల్ నిర్ధారణ చేసి, పర్యావరణానికి అనుగుణంగానే రాజధాని నిర్మాణం జరగాలని ఆదేశాలు ఇచ్చారు. తద్వారా అమరావతి గ్రీన్ఫీల్డ్ క్యాపిటల్ సిటీ నిర్మాణంలో భాగంగా పర్యావరణాన్ని పరిరక్షించేందుకు జాతీయ హరిత ట్రిబ్యునల్ రెండు కమిటీలను తన జడ్జిమెంట్ ద్వారా నియమించింది. అందులో ఒకటి సూపర్వైజర్ కమిటీ, రెండవది ఇంప్లిమెంటేషన్ కమిటీ. ఒక్కో విభాగంలో నలుగురు సభ్యులు మరియు ఒక చైర్మన్ ఉంటారు. అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేతుల మీదుగా అమరావతి రాజధానికి భూమి పూజ జరిగింది. ఇంప్లిమెంటేషన్ కమిటీ మీటింగులో రాజధాని నిర్మాణంలో జరిగే పనుల వివరాలను అన్ని శాఖల అధికారులు నివేదిక సమర్పిస్తారు. కమిటీ క్షేత్రస్థాయిలో కూడా వెళ్లి పరిశీలన చేసి నివేదికను ప్రతి ఆరునెలలకు ఒక సారి జాతీయ హరిత ట్రిబ్యునల్ కి అందించడం జరుగుతుంది. ఈ కమిటీ 2018 ఫిబ్రవరి తర్వాత కాలంలో మూడుసార్లు సమావేశం నిర్వహించడం జరిగింది. ఇలా జరుగుతున్న క్రమంలో 2019లో వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత సిఆర్డిఏ ను రద్దుచేసి మూడు రాజధానులను తెరపైకి తీసుకు వచ్చింది. దీంతో జాతీయ హరిత ట్రిబ్యునల్ ఏర్పాటు చేసిన రెండు కమిటీలు మరుగున పడ్డాయి. 2024లో తిరిగి అధికారంలోకి వచ్చిన టిడిపి ప్రభుత్వం ఇంప్లిమెంటేషన్ కమిటీని పునరుద్దరించి జనవరి 21వ తేదీన సిఆర్డిఏ ద్వారా సమావేశం నిర్వహించనున్నారు. కడియాల వెంకటేశ్వర్లు మైక్రోబయాలజీ విశ్రాంత ప్రొఫెసర్ గా ఉన్నారు. ఆయన ఆచార్య నాగార్జున మరియు శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయాల్లో 32 సంవత్సరాలు అధ్యాపకునిగా, శాస్త్రవేత్తగా, మూడేళ్లు జీవశాస్త్ర డీన్ గా విధులు నిర్వహించి పదవీ విరమణ చేశారు. ప్రపంచ స్థాయి పురస్కారాల ద్వారా బ్రిటన్, అమెరికా, అస్ట్రేలియా లాంటి దేశాలలోని ప్రముఖ యూనివర్సిటీలలో దాదాపు 6 సంవత్సరాలు పరిశోధనలు చేశారు. ఇప్పటికి షుమారు 225 పరిశోధనా పత్రాలను ప్రచురించారు. ఆయన నేతృత్వంలో 12 మంది పరిశోధనా విద్యార్థులు పి హెచ్ డి డీగ్రీలు, 8 మంది ఎంపీ హిల్ డీగ్రీలు పొందారు. దీనికి ప్రతిఫలంగా ప్రొఫెసర్ వెంకటేశ్వర్లు అత్యుత్తమ జాతీయ అవార్డులు అందుకున్నారు. పర్యావరణ శాస్త్ర పరిశొధనలో ఆయనకున్న అపార అనుభవం ఆధారంగా ప్రొఫెసర్ వెంకటేశ్వర్లు ని ఇంప్లిమెంటేషన్ కమిటీ సభ్యునిగా 2017లో జాతీయ హరిత ట్రిబ్యునల్ తన జడ్జిమెంట్ ద్వారా నియమించింది. ఇంప్లిమెంటేషన్ కమిటీలోని నలుగురు సభ్యుల్లో ప్రొఫెసర్ కడియాల వెంకటేశ్వర్లు ఒకరు. నెల్లూరు జిల్లా జలదంకి మండలం కమ్మవారిపాలెం గ్రామానికి చెందిన కడియాల వెంకటేశ్వర్లు కుమార్తె లక్ష్మీ ప్రవీణ ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ సతీమణి కావడం గర్వకారణం. అంతర్జాతీయ స్థాయిలో ఎంతో ప్రతిభ కలిగిన ఇలాంటి ప్రొఫెసర్ మన ప్రాంతంలో ఉండటం అందరికి గర్వకారణం. అమరావతి రాజధాని నిర్మాణంలో ఆయన భాగస్వామ్యం కావడం అంతకంటే గర్వించదగ్గ విషయం.

# ట్రాక్ మాన్ సమస్యలు పరిష్కరించండి

**నిరసన చేపట్టిన రైల్వే ట్రాక్ మామ్ యూనియన్**

**బోగోలు జనవరి 20 సూర్య న్యూస్** ట్రాక్ మ్యాన్ యుద్ధభేరి కార్యక్రమం లో భాగంగా ట్రాక్మెన్ యుద్ధభేరి కార్యక్రమాన్ని బోగోలు మండలం బిట్రగుంట సెక్షన్ ఆఫీస్ నందు



నిరసన కార్యక్రమం చేపట్టారు ప్రధానమైన డిమాండ్లను పరిష్కరిం చాలని వారు ఈ నిరసన కార్యక్రమం నిదానాలు నినాదాలు చేశారు ట్రాక్మాన్ డిమాండ్లు ఈ విధంగా ఉన్నాయి..నైట్ పెట్రోల్ ఇద్దరిని నియమించాలి అని కోరారు. కి మెన్ పని భారం తగ్గించాలి చెప్పారు. మహిళా ట్రాక్మెన్ ను వేరే డిపార్ట్మెంట్ కి పంపించాలి కోరారు.నైట్ పెట్రోల్ మెన్ బీట్ 10 కిలోమీటర్లు లోపలే ఉండాలి తెలిపారు.లాటరల్ ఇండక్షన్ నోటిఫికేషన్ వెంటనే విడుదల చేయాలి, ట్రాక్మెన్ గ్రేట్ పే 4200 మరియు 4600 వేతనాన్ని పెంచాలని డిమాండ్ చేశారు బిట్రగుంట నందు జరిగిన ఈ పై కార్యక్రమంలో సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ బిట్రగుంట బ్రాంచ్ చైర్మన్ మద్దిబోయిన వెంకట శేఖర్, కార్యదర్శి సిహెచ్ వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యులు మధు నరసయ్య, మైఖేల్ శైలజ, రఘు, మహేంద్ర, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు ట్రై సైకిల్స్ పంపిణీ చేసిన ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు ఉదయభాను

**ఎన్టీఆర్ బ్యూరో జనవరి 20సూర్య న్యూస్** జగ్గయ్యపేట నియోజకవర్గం పెనుగంచిప్రోలు మండలం, అనిగండ్లపాడు గ్రామంలో జనసేన జెండా దిమ్మె కార్యక్రమం అనంతరం



జనసేన నాయకులు సెంట్రల్ ఆంధ్ర జోన్ కన్వీనర్ బాడిత శంకర్ సుమారు రూ. 30,000/- సౌజన్యంతో ఏర్పాటు చేసిన ట్రై సైకిల్స్ ను ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను చేతుల మీదుగా అనిగండ్లపాడు గ్రామానికి చెందిన దివ్యాంగులు శాఖముడి చుక్కమ్మ, కోట ప్రభు కుమార్, నునావత్ కార్తీక్ లకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ జనసేన నాయకులు బాడిత శంకర్ మంచి సేవా స్వభావం ఉన్న వ్యక్తి అని, విజయవాడ పట్టణంలో కూడా ఇలాంటి సేవా ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నారని తెలియజేశారు. జనసేన పార్టీ ఒక రాజకీయ పార్టీ మాత్రమే కాదని ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎన్నో నిర్వహిస్తుందని తెలిపారు,అలాగే గ్రామ పార్టీ అధ్యక్షుడు శంకరశెట్టి సాయిని కార్యక్రమం ఏర్పాటు చేసినందుకు అభినందించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఎన్టీఆర్ జిల్లా నాయకులు, జగ్గయ్యపేట నియోజకవర్గ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు.

# ఘనంగా జనయేత్రి ఫౌండేషన్ చతుర్ధ ఆత్మీయ సమ్మేళనం

**ఫౌండేషన్ స్థాపించడం చాలా సంతోషకరం,అభినందనీయం...ఫౌండేషన్ కార్యక్రమాలకు పోలీసులు పూర్తి సహకారం**

**మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజు ...ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ మునీర్ అహ్మద్**

**మిర్యాలగూడ టౌన్ జనవరి 20 సూర్య న్యూస్ :** మిర్యాలగూడ పట్టణంలోని రామచంద్ర గూడెం ఎస్ వి ఫంక్షన్ హాల్ లో జరిగిన జనయేత్రి ఫౌండేషన్ చతుర్ధ ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్యఅతిథిలుగా మిర్యాలగూడ డి ఎస్ పి రాజశేఖర్ రాజు,సినీ నటుడు సంపూర్ణేష్ బాబు, సామాజికవేత్తలు, డాక్టర్స్, ఆర్టిస్ట్ లు, పలువురు విద్యావేత్తలు పాల్గొన్నారు. మంచి సమాజాన్ని తయారు చేద్దామని ఉద్దేశంతో జనయేత్రి ఫౌండేషన్ స్థాపించడం ఎంతో అభినందనీయమ ని మిర్యాలగూడ డి ఎస్ పి రాజశేఖర రాజు అన్నారు. జీవితంలో జనయేత్రి ఫౌండేషన్ మంచి రిజల్ట్ సాధించాలని ఆకాంక్షించారు. ఫౌండేషన్ షీ టీం సహకారంతో సేవలం దించడం చాలా సంతోషకరమని జనయేత్రీ ఫౌండేషన్ కు పోలీస్ సహకారం పూర్తిగా ఉంటుందని పేర్కొన్నారు. యువత చెడు వ్యసనాలకు పోకుండా ఫౌండేషన్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఉద్యోగాల పేరిట మోసగాల చేతుల్లో యువకులు మోసపోవద్దని పేర్కొన్నారు.గిన్నిస్ బుక్ రికార్డు సాధించిన సంపత్ కుమార్ మాట్లాడుతూ జనయేత్రి ఫౌండేషన్ విద్యా వైద్యం మరింత సేవలు అందించాలని అన్నారు. ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో అభినందనీయమన్నారు. ముందు ముందు బడుగు బడిగిన వర్గాలవర్గాల పిల్లలు చదివే పాఠశాలలను స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి పాఠశాలలను బలోపితం చేయాలని కోరారు. నాలుగు సంవత్సరాల క్రితం విత్తనంగా ఉన్న జనయేత్రి ఫౌండేషన్ నేడు పెద్ద వృక్షంగా మారిందని తెలిపారు. హాస్య వినోద సినీ నటులు సంపూర్ణేష్ బాబు మాట్లాడుతూ ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఎందరో రోగులకు రక్తదానం చేసి జనయేత్రి సభ్యులు ప్రాణదాతలుగా నిలుస్తున్నారని అభినందించారు. అదే విధంగా, ఆరోగ్య సంరక్షణపై ప్రతి ఒక్కరూ దృష్టి పెట్టాలని






కోరారు.సమాజ సేవలో చురుకైన పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. జబర్దస్త్ సినీ ఆర్టిస్ట్ వాసు వన్స్ మోర్ మాట్లాడుతూ రెండు రాష్ట్రాలలో నిరుపేద ప్రజలకు సేవలందిస్తున్న జనయేత్రీ ఫౌండేషన్ ముందు ముందు ఇంటర్నేషనల్ స్థాయిలో ఫౌండేషన్ కొనసాగాలని అన్నారు.ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ మునీర్ అహ్మద్ మాట్లాడుతూ కుల,మత, వర్గ,వైషమ్యాలకు తావు లేకుండా, సహృదయంతో సేవానిరతిని పాటిస్తూ నిస్వార్థంగా పేదలకు, నిరుపేద విద్యార్థులకు, రోగులకు, ఆర్తితో తల్లడిల్లే అభాగ్యులకు సహాయ సహకారాలు ఫౌండేషన్ ద్వారా అందిస్తున్నామని పేర్కొన్నారు. నిరుపేద కుటుంబాలకు ఉచిత విద్య,వైద్యం అందచేయాలనే సంకల్పంతో పాటు వివిధ రకాలుగా సేవలు చేస్తూ రక్త దాన శిబిరాలు, అత్యవసర పరిస్థితుల్లో రక్త దానం చేస్తూ,చేపిస్తూ ప్రాణాపాయం నుండి కాపాడుతున్నామని పేర్కొన్నారు. ఉచిత వైద్య శిబిరాలు ,అన్నదానం, దుప్పట్ల పంపిణీ, మజ్జిగ పంపిణీ, చలి వేంద్రాల ఏర్పాటు, అనాథ శరణాలయాలు, వృద్ధాశ్రమాలలో, నిరాశ్రయులకు పండ్లు,భోజనం ఏర్పాట్లు, విద్యార్థులకు పెన్నులు, ప్యాడ్లు పంపిణీ, ఆపదలో ఉన్నవారికి నిత్యావసర సరుకులు, నిస్సహాయులకు ఆర్థికంగా,హార్దికంగా సహాయ సహకారాలు, రక్త దానాలు, ఇంకా ఇలా ఎన్నో సేవలను అందించామని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి అవార్డు గ్రహీత తొలి మహిళా ఆడియో ఇంజనీర్ సాజిదా ఖాన్, కరాటే గ్రాండ్ మాస్టర్ గోల్డ్ మోడల్ లిస్ట్ నర్ర లక్ష్మి సామ్రాజ్యం , మానవ హక్కుల ప్రజా పరిరక్షణ సమితి జాతీయ చైర్పర్సన్ చలమల హైమావతి, సోషల్ వర్కర్ కవి రచయిత తెలంగాణ రాష్ట్ర ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ అజ్మత్ ఖాన్,సామాజికవేత్త, సీనియర్ లెక్చరర్ చిలివేలు శంకర్,హైకోర్టు న్యాయవాది హమీద్,ప్రముఖ వైద్యులు జాడి రాజు,బాలాజీ,తులసి రామ్,నాగుర్,అర్బాష్ ఖాన్,వికాష్,రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత వెంకట్రామ్ నాయక్, మధీహా, ఏయస్ ఐ బిక్షం, రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు కంచర కుంట్ల దయాకర్ రెడ్డి,జాజాల కృష్ణ, గాదె నరసింహ,కోట సైదులు,ఫౌండేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పల్లె కిషోర్ కుమార్,తాజ్ బాబా, సుశ్రిత గ్రామీణ వైద్యుల సంఘం మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షులు ఎస్కే హుస్సేన్, డివిజన్ కార్యదర్శి ఉబ్బని రవి, ఫౌండేషన్ బోర్డు మెంబర్లు అహ్మద్, ఖా జా వరలక్ష్మి,వివిధ జిల్లాల సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# ధర్మవరం చిన్నారి వైద్య సేవలకు... రూ.10 లక్షలు మంజూరు



**ధర్మవరం జనవరి 20 సూర్య న్యూస్** పట్టణం లో చిన్నారి కాలేయ మార్పిడి కోసం రూ. 10 లక్షలను మంత్రి సత్యకుమార్ యాదవ్ మంజూరు చేయించారు.. ఈ మేరకు కుటుంబ సభ్యులకు సీఎంఆర్ఎఫ్ మంజూరు పత్రాన్ని మంత్రి కార్యాలయ సిబ్బంది అందించారు. ధర్మవరంలోని నేసే పేటకు చెందిన అనిల్ కుమార్ కుమార్తె కాలేయ సంబంధిత వ్యాధితో బాధపడుతోంది. ఈ విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకువెళ్లడంతో ఆయన స్పందించి ఈ మొత్తాన్ని మంజూరు చేయించారు.

# బిసి కార్పొరేషన్ ద్వారా రుణాల కోసం దరఖాస్తు చేసుకోండి

**మాట్లాడుతున్న ఎంపీడీవో భాగ్యలక్ష్మి**



**రుద్రవరం జనవరి 20 సూర్య న్యూస్** బీసీ కార్పొరేషన్ ద్వారా రుణాలు తీసుకునేందుకు బీసీ అన్ని వర్గాలు చెందిన వారు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో భాగ్యలక్ష్మి తెలిపారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం ఆమె మాట్లాడుతూ బీసీ కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి పథకం కింద బ్యాంకు లింకు స్కీం ద్వారా రుణాల కొరకు లబ్ధిదారులు ఓబి ఎంఎంఎస్, యాప్ లో ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకోవడానికి అర్హత 21 నుంచి 60 సంవత్సరాల లోపు వారు దారిద్ర రేఖకు దిగువన ఉండి తెల్ల రేషన్ కార్డు కలిగి ఉండాలన్నారు. రుణాలు 1 స్లాబ్ కింద రూ 2 లక్షలు స్లాప్, 2 కింద రూ 3 లక్షలు, స్లాబ్ 3, కింద రూ 5 లక్షలరుణాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. కావున లబ్ధిదారులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో తెలిపారు.

# స్కూల్ బస్సు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలి

**విద్యార్థులను కాపాడండి సారు**

**వైయస్సార్ స్టూడెంట్స్ యూనియన్ లీడర్ మంగమూరు హర్షిత్ రెడ్డి వినతిపత్రం**

**నెల్లూరు జనవరి 20 సూర్య న్యూస్** నెల్లూరు జిల్లాలో ఇటీవల కాలంలో ప్రైవేటు విద్యా సంస్థల బస్సులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నాయని ఈ ప్రమాదాలలో అనేకమంది విద్యార్థులు గాయాల పాలవుతున్నారని వాటిపై నిఘా పెట్టాలని వైఎస్ఆర్సిపి స్టూడెంట్స్ యూనియన్ నెల్లూరు జిల్లా లీడర్ మంగమూరు ఆశ్రిత్ రెడ్డి సోమవారం ప్రజా సమస్యల వేదిక కార్యక్రమంలో కలెక్టర్ ఓ ఆనంద్ కు వినతి పత్రం అందజేశారు.



అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా వివిధ విద్యాసంస్థలకు చెందిన బస్సులు సుమారు 2000 పైగా ఉన్నాయని ఈ బస్సులకు నిబంధనలు మేరకు నడుచు నడుపకుండా యాజమాన్యాల విద్యార్థులు ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని అన్నారు. గడిచిన నాలుగు నెలల కాలంలో జరిగిన స్కూల్ బస్సు ప్రమాదాలు పరిశీలిస్తే ఈ విషయం అర్థం అవుతుందని కలెక్టర్ కు తెలియజేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ 2024 నవంబర్ 15న మాదరాజు గూడూరు వద్ద ఓ విద్యాసంస్థ బస్సు అతివేగంతో ముందుకు వెళ్తూ లారీని ఢీ కొట్టిందని ఈ ఘటనలో పలువురు విద్యార్థులకు గాయాలయ్యాయి అని గుర్తు చేశారు. అదే నెలలో నెల్లూరు హరినాధపురం లో జెండా దిమ్మెకు ఢీకొని బస్సు ప్రమాదం చోటు జరిగిందని తెలిపారు. తృతిలో పెద్ద ప్రమాదం తప్పడంతో విద్యార్థులు ఊపిరి పీల్చుకున్నారని అన్నారు. 2025 జనవరి 6 తేదీన బుచ్చిరెడ్డిపాలెం బస్సులో బస్సు బోల్తా పడిందని ఈ ప్రమాదంలో విద్యార్థులు గాయపడ్డారని తరచు ఇలా జరుగుతున్న ప్రమాదాలు కారణంగా విద్యార్థులు గాయాల పాలవడంతో పాటు మానసిక ఆందోళనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో బస్సు యాజమానులు కారణాల లోతుగా పరిశీలించి వీటి పైన తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ గారిని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. బస్సు కండిషన్ రెగ్యులర్గా తనిఖీలు చేయాలంటూ డిమాండ్ చేశారు. స్కూల్ బస్ నడిపే డ్రైవర్లకు 5 సంవత్సరాల అనుభవం కచ్చితంగా ఉండాలని లైసెన్స్ కలిగి ఉండాలని షరతులు పెట్టాలన్నారు.గతంలో ఎక్కడైనా ప్రమాదాలు చేశారా లేదా అనే విషయం కూడా పరిశీలించాలన్నారు. అలాగే బస్సు వేగం 40 కిలోమీటర్లకు మించకుండా చూడాలి అని అలాగే వేగ నియంత్రణ బస్సులో ప్రభుత్వం ఆమోదించిన స్పీడ్ గవర్నర్ లను ఏర్పాటు చేయాలన్నారు. బస్సులో సీటింగ్ కెపాసిటీ ఉన్నంతవరకే విద్యార్థులు తరలించేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి బస్సులో విద్యార్థులతో పాటు ఒక ఉపాధ్యాయుడు తప్పకుండా ఉండేలా చూడాలని అన్నారు.బస్సు ఇంజన్ టైర్లు బ్రేకు కండిషన్ రెగ్యులర్ గా ఉందా లేదా తనిఖీ చేయాలన్నారు ఫస్ట్ ఎయిడ్ బాక్స్ ఏర్పాటు చేయడంలో పాటు అవసరమైన వైద్య సామాగ్రి అందుబాటులో ఉన్నాయా లేవా అనే అంశాల పైన కూడా పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తౌఫిక్ చంద్రా లిఖిత్ ఉస్మాన్ సిద్ధ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు కంటి వెలుగును ప్రసాదించడమే రోటరీ క్లబ్ యొక్క ముఖ్య లక్ష్యము

**రోటరీ క్లబ్ అధ్యక్షులు జయసింహా**

**ధర్మవరం జనవరి 20 సూర్య న్యూస్** పేద ప్రజలకు కంటి వెలుగును ప్రసాదించడమే రోటరీ క్లబ్ యొక్క ముఖ్య లక్ష్యము అని రోటరీ క్లబ్ అధ్యక్షులు జయసింహా కార్యదర్శి నాగభూషణ కోశాధికారి సుదర్శన్ గుప్తా. క్యాంపు చైర్మన్ విజయ్ భాస్కర్ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల (వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా) రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో శంకరా కంటి ఆసుపత్రి-బెంగళూరు, జిల్లా అంధత్వ నివారణ సంస్థ అనంతపురం జిల్లా వారి సహకారంతో ఉచిత కంటి ఆపరేషన్ల వైద్య శిబిరమును నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా రోటరీ క్లబ్ పేద ప్రజలకు వివిధ రకాల సేవలను అందించడంతోపాటు కంటి వెలుగులు కూడా ప్రసాదించడం జరుగుతోందని తెలిపారు. ఉచిత వైద్య చికిత్సలు, ఉచిత ఆపరేషన్, ఉచిత కంటి అద్దాలను కూడా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. కంటి నిపుణుల సలహాలతో కళ్ళలలో ఉచిత లెన్స్ కూడా అమర్చబడుతున్నామని



తెలిపారు. ఈ శిబిరానికి దాతలుగా సింగం రెడ్డి వెంకట లక్ష్మమ్మ, సింగం రెడ్డి రామిరెడ్డి, వారి కుమారుడు సింగం రెడ్డి వెంకటరామిరెడ్డి కోడలు సింగం రెడ్డి మమత వ్యవహరించడం పట్ల ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడంతో పాటు ఘనంగా సత్కరించడం జరిగిందని తెలిపారు. ఈ శిబిరంలో 98 మందికి కంటి వైద్య పరీక్షలను నిర్వహించగా 75 మంది కంటి ఆపరేషన్లకు ఎంపిక కావడం జరిగిందని వారు తెలిపారు. వీరందరికీ కూడా తెలిపిన షెడ్యూల్ తేదీ ప్రకారం ఉచిత కంటి ఆపరేషన్లను నిర్వహించి కంటి అద్దాలను కూడా పంపిణీ చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో చార్టర్ ప్రెసిడెంట్ సత్రశాల ప్రసన్నకుమార్, అసిస్టెంట్ గవర్నర్ రత్నశేఖర్ రెడ్డి.శ్రీనివాసరెడ్డి. నరేందర్ రెడ్డి, కృష్ణమూర్తి, రామకృష్ణ, కొండయ్య,రమేష్, పెరుమాల దాస్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య

మంగళవారం 21 జనవరి, 2025

### రక్త బంధం ట్రస్ట్ పైన తప్పుడు ప్రచారంపై ఖండించిన

## రక్త బంధం ట్రస్టు సభ్యులు. జయప్రకాష్

**ధర్మవరం జనవరి 20 సూర్య న్యూస్ :** రక్త బంధం ట్రస్టు సభ్యులు జయప్రకాష్ మాట్లాడుతూ రక్తదాన శిబిరంలో అధికంగా చేస్తూ ఉమ్మడి అనంతపురం జిల్లా




సేవాభావంతో పది మందికి సహకారాలు అందించాలని సంకల్పంతో ఏర్పాటు చేయడం జరిగింది ట్రస్ట్ నియమాలు పాటిస్తూ అనేక సేవా కార్యక్రమాలు చేయడం జరిగింది కేవలం శివయ్య గత నెల బత్తలపల్లి ఆర్డిటి హాస్పిటల్ ఒక చిన్నారికి బ్లడ్ సహాయం చేయడం ద్వారా రేపు పొద్దున మరొకరికి సహాయం చేయాలన్న ఒక ఉద్దేశంతోనే యాడ్ చేయడం జరిగింది శివయ్య అనే వ్యక్తి నేరుగా గాని ప్రత్యక్షంగా కానీ పరోక్షగాని మా ట్రస్ట్ కి ఎటువంటి సంబంధం పోలీసు వారు కూడా సరైన ఎంక్వయిరీ చేయకుండా రక్త బంధం ట్రస్ట్ పేరు పత్రికల్లో సోషల్ మీడియా ఉపయోగించడం చాలా బాధాకరం ఏదైనా పొరపాటు జరిగితే మొదటగా ట్రస్టు సభ్యులు లేదా గ్రూప్ అడ్మిన్ కి సమాచారం ఇవ్వకుండా సోషల్ మీడియా ద్వారా శివయ్య వ్యక్తి సభ్యునిగా ఇప్పటికైనా పోలీసు వారు సరైన సాక్షాత్తు దారాలు తెలియజేయాలని పూర్తిగా విచారించాలని ఈ సందర్భంగా తెలియజేశారు.

### పలు అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించిన

## ఎమ్మెల్యే సత్యానందరావు

**రావులపాలెం జనవరి 20సూర్య న్యూస్ :** రావులపాలెం క్యాంపు కార్యాలయం వద్ద స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పలు శాఖల అభివృద్ధి పనులపై సమీక్ష



నిర్వహించారు. ఈ సమావేశం లో కొత్తపేట, ఆలమూరు, రావులపాలెం, ఆత్రేయపురం మండలాల అభివృద్ధి అధికారులు, పంచాయితీ రాజ్ శాఖ అధికారులు పాల్గొన్నారు. ప్రస్తుతం జరుగుతున్న పనులను అధికారులను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే త్వరిగతిన అభివృద్ధి పనులన్నీ పూర్తి చేయాలని ఆదేశించారు.గ్రామాలను మరింత అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఎమ్మెల్యే సత్యానందరావు అధికారులను ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువ నాయకులు బండారు సంజీవ్ పాల్గొన్నారు.

### అవనిగడ్డ డిఎస్పీగా...

## బాధ్యతలు చేపట్టిన టి.విద్యశ్రీ




**కృష్ణా బ్యూరో జనవరి 20సూర్య న్యూస్ :** అవనిగడ్డసబ్ డివిజన్ నూతన డిఎస్పీగా టి. విద్యశ్రీ సోమవారంబాధ్యతలు చేపట్టారు. అవనిగడ్డ లోని డీఎస్పీ కార్యాలయంలో అధికారికంగా బాధ్యతలు చేపట్టిన టి.విద్యశ్రీకు సబ్ డివిజన్ పరిధిలోని సిఐలు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పుష్పగుచ్చాలు అందిస్తూ స్వాగతం పలికారు.

## అంగన్వాడి సెంటర్ లో ఉద్యోగాలు భర్తీ




**ఆలూరు జనవరి 20 సూర్య న్యూస్ :** మండల పరిధిలోని అంగన్వాడీ సెంటర్లలో అంగన్వాడీ కార్యకర్త, ఆయా ఉద్యోగాలు భర్తీ చేస్తున్నట్లు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని ఆలూరు సిడిపిఓ బాలమణి తెలిపారు అంగన్వాడీ కార్యకర్త ఒక ఉద్యోగం అంగన్వాడి ఆయా ఒక ఉద్యోగం ఒకటి ఖాళీగా ఉందని ముద్దనగేరి గ్రామంలో కార్యకర్త ఉద్యోగం బీసీ ఏ అరికెర సెంటర్ 3 లో ఓసి ఉద్యోగం ఖాళీగా ఉన్నాయని అర్హత గల మహిళ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఆలూరు ఐ సి డి ఎస్ అధికారి బాలమణి ఓ ప్రకటనలో తెలిపారు.

### ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సీఎం, ఆర్,ఎఫ్ చెక్కులను బాధితులకు అందచేసిన

## బత్తుల వెంకటలక్ష్మి

**తూర్పుగోదావరి /రాజానగరం జనవరి 20 సూర్య న్యూస్:** నియోజకవర్గ పరిధిలోని పల్లకడియం గ్రామానికి చెందిన కొట్టుర్తి నాగబాబు కి వైద్య సహాయం కోసం





ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన సీఎం, ఆర్,ఎఫ్ చెక్కు పత్రాలను స్వయంగా అందజేసిన జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు కో-ఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి.ఈ సందర్భంగా బత్తుల వెంకటలక్ష్మి మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలోని పేదల వైద్యానికి అయ్యే ఖర్చులో అత్యధిక భాగాన్ని అందచేస్తున్నారని చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యాన్ని అందచేయడమే కాకుండా అత్యవసర పరిస్థితుల్లో వైద్య చికిత్సలు చేయించుకున్న వారికి సీఎం ఆర్ ఎఫ్ ద్వారా వైద్య ఖర్చులను తిరిగి వారికి అందచేస్తున్నారని, ఇంకా కొందరికి వైద్యం చేయించుకోవడానికి తక్షణం నిదులు లేని వారికి ఎల్.ఒ.సి. ద్వారా అందచేస్తున్నారని తెలిపారు. వైద్య ఖర్చులకు అయ్యే వ్యయం పేదలకు భారం కాకూడదనేది ప్రభుత్వ ఉద్దేశ్యమని అన్నారు. సీఎం ఆర్ ఎఫ్ ద్వారా చెక్కులను అందుకున్న కుటుంబ సభ్యులు బత్తుల వెంకటలక్ష్మి వారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేట మార్కెట్ యార్డ్ చైర్మన్ రేసులో త్రిముఖ పోటీ

**ఎన్టీఆర్ బ్యూరో జనవరి20 సూర్య న్యూస్ :** జగ్గయ్యపేట మార్కెట్ యార్డ్ చైర్మన్ రేస్ లో ముగ్గురు పోటీ పడుతున్నారు.జగ్గయ్యపేట నియోజకవర్గంలో నామినేటెడ్ పోస్ట్ అయిన మార్కెట్ యార్డ్ ఎస్సీ రిజర్వుడు కావడంతో జగ్గయ్యపేట నియోజకవర్గం లోని వత్సవాయి మండలం లింగాల గ్రామానికి చెందిన మాడుగుల సురేష్ సతీమణి , జగ్గయ్యపేట మండలం, చిల్లకల్లు గ్రామానికి చెందిన కారుపాటి డేవిడ్ సతీమణి మణి కుమారి, రావిరాల గ్రామానికి చెందిన, ఇనుపనుర్తి రాజు సతీమణి చైర్మన్ పదవి ఆశిస్తున్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,గ్రామాలలో తెలుగుదేశం పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి నామినేటెడ్ పోస్టులు ఇవ్వాలని నిర్ణయించారు.జగ్గయ్యపేట మండలం, చిల్లకల్లు గ్రామానికి చెందిన కారు పాటి డేవిడ్ సతీమణి. 2006 నుండి 2011 వరకు, చిలకల్లు గ్రామపంచాయతీ సర్పంచ్ గా పనిచేశాను , తన భర్త డేవిడ్ గత 25 సంవత్సరాల నుండి తెలుగుదేశం పార్టీ కోసం సైనికునిలా పనిచేస్తున్నారని 2019,2024, మధ్యకాలంలో జగన్ రెడ్డి, ప్రభుత్వం యొక్క అవినీతిపై, ఎంతో పోరాటం చేశారు.2024, ఎలక్షన్లో చిల్లకల్లు క్లస్టర్2 ఇన్చార్జిగా, తను వంతు పని చేసుకుంటూ,2024 ఎలక్షన్లో పార్టీ యొక్క పిలుపుమేరకు జనరల్ ఎలక్షన్ లో మెజార్టీ ఓట్లు సంపాదించడానికి శక్తికి మించి. కష్టపడి పని చేసినట్లు, మణికుమారి తెలిపారు .







జగ్గయ్యపేట మార్కెట్ యార్డ్ చైర్మన్, మహిళా రిజర్వేషన్ కావడంతో, చైర్మన్ పదవి కోసం నియోజకవర్గ ప్రజలందరూ తనకు అవకాశం కల్పించాలని ఆమె కోరారు జగ్గయ్యపేట మండలం, రావిరాల గ్రామానికి చెందిన, ఇనపనూర్తి రాజు1999 నుండి, 2004 వరకు.జగ్గయ్యపేట మండలం తెలుగుదేశం పార్టీ, ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శిగా, ఆ తర్వాత. 2007 వరకు మండల తెలుగుదేశం, ఎస్సీ సెల్ అధ్యక్షులుగా,2001 నుండి. 2019 వరకు, గ్రామపంచాయతీ వార్డ్ మెంబర్ గా.20 19 నుండి. జగ్గయ్యపేట నియోజకవర్గం ఎస్సీ సెల్. అధికార ప్రతినిధిగా పనిచేశారు, జగ్గయ్యపేట నియోజకవర్గ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధిగా పనిచేస్తున్నారు, జగ్గయ్యపేట మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గా పని చేశారు,వత్సవాయి మండలం లింగాల గ్రామానికి చెందిన,మాడుగుల సురేష్. ప్రస్తుతం నివాసం జగ్గయ్యపేట పట్టణంలో ఉంటున్నాడు. అనేక మందికి ప్రార్థన మందిరాలకి , సహాయ సహకారాలు అందించారు, చిల్లకల్లు లోని నిరుపేదలకు తన సొంత డబ్బులతో ఇల్లు కట్టించారు, మాడుగుల సురేష్ సతీమణి ప్రమీల,డిగ్రీ బిఎస్సి,చదువుకున్న వ్యక్తి నియోజకవర్గ ప్రజలకు నిరుపేదలు వికలాంగులకు వృద్ధులకు, అనేకమందికి తన వంతు సహాయ సహకారాలు సురేష్ అందించారు.బిఏ చదువుకున్న వ్యక్తి .ఇదే కాకుండా వీరు అనేక సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీ కోసం ఎన్ని ఇబ్బందులైనా అప్పటి పాలకులతో భయపడకుండా పార్టీలో తనకంటూ గుర్తింపు తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తూ పార్టీ మనుగడకు పార్టీ నుండి ఎలాంటి పారితోషకం తీసుకోకుండా పార్టీ కార్యక్రమాలు సక్రమంగా నిర్వహిస్తూ మాజీ మంత్రి నెట్టెం రఘురాం ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ల దృష్టిలో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు.కాబట్టి చైర్మన్ ముగ్గురిలో ఎవరో ఒకరు చైర్మన్ కావొచ్చని పలువురు భావిస్తున్నారు,ఇప్పుడు మార్కెట్ యార్డ్ చైర్మన్ మహిళా రిజర్వేషన్ కావడంతో అన్ని రకాలుగా అర్హత ఉన్నది కాబట్టి ఇవ్వడం సమంజసం అని పలువురు విశ్లేషకులు కూడా మాజీ ఎమ్మెల్సీ తొండపు జనార్ధన్ ,నెట్టెం రఘురాం దృష్టికి తీసుకువస్తున్నారు.

### మన రక్తదానం మరొకరి...

## ప్రాణదానం : ఆటో రాజా

**అనంతపురం జనవరి 20 సూర్య న్యూస్ :** పట్టణం లో ఫస్ట్ రోడ్ ఆటో స్టాండ్ యూనియన్ ఆధ్వర్యంలో అనంతపురం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో



సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు కామ్రేడ్ సి పెద్దన్న గారి మొదటి వర్ధంతి సందర్భంగా మెగా రక్త దాన శిబిరంలో దాదాపు 30 మంది రక్తదాత రక్తదానం చేసే విజయవంతం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఫస్ట్ రోడ్ ఆటో యూనియన్ సభ్యులు రాజా మాట్లాడుతూ మంచికి మారుపేరు అలుపెరుగని పోరాట యోధులు శ్రామికుల శ్రేయస్ కోసం అనుక్షణం పోరాడిన ప్రియతమైన నేత సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ సి పెద్దన్న గారి మొదటి వర్ధంతి సందర్భంగా ఈ యొక్క కార్యక్రమం చేయడం చాలా సంతోషమని అని తెలియజేశారు ఆటో స్టాండ్ సభ్యులు శ్రీన మాట్లాడుతూ మన రక్తదానం మరొకరి ప్రాణదానం అనే నిదానంతో ఈ యొక్క కార్యక్రమం విజయవంత చేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి దాదాపు 30 మంది రక్తదాతలు అందరికీ పేరుపేరునా ధన్యవాదములు తెలియజేస్తున్నాము భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది మరియు ఆటో స్టాండ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చల్లపల్లి గ్రామానికి స్వచ్ఛ చల్లపల్లి ఒక వరం

**కృష్ణా బ్యూరో జనవరి 20సూర్య న్యూస్:** చల్లపల్లి గ్రామానికి స్వచ్ఛ చల్లపల్లి కార్యక్రమం వరం అని సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి అన్నారు. సోమవారం చల్లపల్లి గ్రామ




పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన గ్రామ సభలో లోక్ నాయక్ ఫౌండేషన్ పురస్కారం అందుకున్న స్వచ్ఛ చల్లపల్లి కార్యకర్తలను సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కృష్ణకుమారి మాట్లాడుతూ గత పదేళ్లుగా ప్రముఖ వైద్యులు డాక్టర్ డి.ఆర్.కే ప్రసాద్ - డాక్టర్ తరిగోపుల పద్మావతి ఆధ్వర్యంలో గ్రామంలోని స్వచ్ఛ కార్యకర్తలు అందిస్తున్న సేవలతో గ్రామ రూపురేఖలు మారిపోయాయన్నారు. డీ.ఆర్.కే ప్రసాద్ - పద్మావతి దంపతులు, స్వచ్ఛ కార్యకర్తల శ్రమ వెల కట్టలేనిది అన్నారు. వారందరిని కృషితో స్వచ్ఛ సుందర చల్లపల్లి కార్యక్రమానికి దేశంలోని అనేక ప్రాంతాల్లో సముచిత గుర్తింపు, ప్రాధాన్యత, లభిస్తున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా విశాఖపట్నంలో డీ.ఆర్.కే ప్రసాద్ - పద్మావతి దంపతుల తరపున లోక నాయక్ ఫౌండేషన్ పురస్కారం అందుకున్న స్వచ్ఛ కార్యకర్త ప్రాతూరి ఉదయ శంకర్ శాస్త్రిని, స్వచ్ఛ కార్యకర్తలను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పంచాయతీ ఈఓ మాధవేంద్రరావు, సిబ్బంది పాల్గొన్నారు.

### హెల్మెట్ డ్రైవ్ కండక్ట్ చేసిన

## ట్రాఫిక్ పోలీసులు....!

**కృష్ణా బ్యూరో జనవరి 20సూర్య న్యూస్ :** జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా హెల్మెట్ ను తప్పనిసరి చేస్తూ గౌరవ హైకోర్టు వారు ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం హెల్మెట్ డ్రైవ్ కండక్ట్ చేసిన బందరు ట్రాఫిక్ పోలీసులు. అందులో భాగంగా మచిలీపట్నం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఏ.వి. శివ కుమార్ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. ముఖ్యంగా ట్రాఫిక్ రూల్స్ యొక్క ఆవశ్యకతను తెలుపుతూ ప్రత్యేక ఫ్లెక్సీ ఫ్రేమ్‌లను



ఏర్పాటు చేసి, వాహనదారులకు హెల్మెట్ వినియోగం, సీట్ బెల్ట్ ఉపయోగం వంటి ట్రాఫిక్ నియమాల గురించి విస్తృతంగా తెలియజేయడం జరుగుతుంది. అంతేకాకుండా, వాహన చోదకులతో ట్రాఫిక్ నియమాలను పాటించే విధంగా ప్రతిజ్ఞ చేయించడం జరుగుతుంది.అదేవిధంగా బస్టాండ్ సెంటర్, కోనేరు సెంటర్ మరియు రేవతి సెంటర్ వద్ద ట్రాఫిక్ వాలంటీర్లకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు నిర్వహించి, ట్రాఫిక్ సిగ్నల్స్ గురించి అవగాహన కల్పిస్తూ వారి యొక్క సేవలను వినియోగించుకుంటున్నారు. అంతేకాకుండా విజయవాడ వెళ్ళు జాతీయ రహదారిపై ఇన్స్పెక్టర్ లోకానందం గారితో కలిసి రోడ్డు ప్రమాదాలను గూర్చి వివరిస్తూ ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి, హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనదారులచే ఐఎస్ఐ మార్క్ కలిగిన హెల్మెట్లను కొనుగోలు చేయించి వారిని సురక్షితంగా వారి గమ్యస్థానాలకు పంపించడం జరిగింది.

## స్టేడియం ఏర్పాటు చేయండి

### ఎమ్మెల్యేకు వినతిపత్రం సమర్పించిన జనసైనికులు

**పామిడి జనవరి 20 సూర్య న్యూస్** పట్టణంలో మినీ ఇండోర్ స్టేడియం ఏర్పాటు చేయాలని గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం వినతి పత్రం సమర్పించిన




జనసైనికులు అనంతరం జనసైనికులు మాట్లాడుతూ పామిడి మండలం పట్టణం లో ప్రతి సంవత్సరం నోటిఫికేషన్ కోటాలో విద్యార్థులకు ఏవైనా అవకాశాలు రావాలంటే మీరు ఒక్కసారి పామిడి పట్టణం లో క్రీడాకారుల గురించి ఆలోచన చేసి మినీ ఇండోర్ స్టేడియం ఏర్పాటు చేయించాలని తెలిపారు అనంతరం శాసనసభ్యుడు జయరాం మాట్లాడుతూ రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి తో మాట్లాడి మీకు క్రీడా ఇండోర్ స్టేడియం ఏర్పాటు చేసే అవకాశం ఉంటే కచ్చితంగా ఏర్పాటు చేయిస్తానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాఘవేంద్ర, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

### అక్రమంగా చేపలు పడుతుండగా అడ్డుకున్న గిరిజన కాపలాదారునిపై

# విచక్షణా రహితంగా దాడి

**వరికుంటపాడు జనవరి 20సూర్య న్యూస్ :** జై భీమ్ ఈనెల 13వ తేదీ ప్రకాశం జిల్లా పరిధిలోని పామూరు మండలం మోపాడు ఫిషర్మెన్ కోపరేటివ్ సొసైటీ రిజర్వాయర్ నందు ప్రసాద్ రెడ్డి అనే చెరువు బాగాస్తుడైన వారి కోరిక మేరకు వరికుంటపాడుకు చెందిన గిరిజన బిడ్డ ఏడు నెలల నుండి నూపాడు చెరువు కట్టమీద గల బంగ్లా పక్కనే గుడిసె వేసుకొని చెరువు కాపలా దారుగా పనిచేస్తున్నాడు. ఈ నెల 13వ తేదీన షేక్ కాలేషా, ఓసి సామాజిక వర్గం, 2 ముప్పవరపు కన్నయ్య బీసీ సామాజిక వర్గం, మరియు 3 దావీదు అనే ముగ్గురు దొంగతనంగా చేపలు పట్టడం గమనించిన కాపలాదారు అడ్డుకొనగా అతనిని కింద పడేసి కాళ్లు చేతులు తో తన్ని కొట్టారు . ఇది గమనించిన తోటి కాపలాదారుడైన షేక్ మీరావలి అతని కాపాడి తీసుకోని స్థానిక పామూరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా, అప్పటినుంచి ప్రత్యర్థులకు రాజకీయ అండదండలు ఉండడం వలన పోలీస్ స్టేషన్ కు రాకుండా, వారిని మాత్రం రేపు




రండి, మాపురండి, ఉదయం రండి, సాయంత్రం రండి అని వారం రోజులు చెప్పుచున్న క్రమంలో ఈ సందర్భంగా స్పందించిన గిరిజనుల సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ బృందం అక్కడికి వెళ్లి పరిశీలించి జరిగిందంతా సోమవారం ఎస్పీకి ప్రకాశం జిల్లా గ్రీవెన్స్ లో వినతి పత్రం అందించగా, స్పందించిన ఎస్పీ స్థానిక సీఐ యైన బీమ్లా నాయక్ తో మాట్లాడి గిరిజనులకు న్యాయం చేయాలని సిఫారసు చేశారు. వెంటనే స్పందించిన సిఐ రేపు పామూరు కొచ్చి కలిస్తే న్యాయం చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ బి ఎల్ శేఖర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏలూరు బుచ్చయ్య, రాష్ట్ర మహిళా నాయకురాలు రాగి పోలమ్మ మరియు బాధితులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

# రాజమండ్రి మైక్, లైటింగ్ ఓనర్స్ కుటుంబసభ్యుల గార్డెన్ పార్టీ

**పిల్లలు,మహిళలకు ప్రత్యేక ఆటల పోటీలు**

**ఉత్సాహంగా పాల్గొన్న సభ్యులు...విజేతలకు బహుమతులు అందచేత**

**రాజమహేంద్రవరం (సిటీ ) జనవరి 20సూర్య న్యూస్:** పెళ్ళిళ్ళు,ఇతరశుభకార్యాలు,జాతరలు ఇలా ఫంక్షన్ ఏదైనా వారి మైకు, సౌండ్ సిస్టం వినిపించాల్సిందే.వారు అమర్చే రంగురంగుల విద్యుద్దీ పాలంకరణ కనువిందు చేయాల్సిందే. వృత్తి రీత్యా ఎప్పుడూ ఏదో ఒక ఫంక్షన్ తో తీరిక లేకుండా ఉండే ది.రాజమండ్రి మైక్ అండ్ లైటింగ్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నిర్వాహకులు ఆటవిడుపుగా తమ కుటుంబసభ్యులతో గార్డెన్ పార్టీకి వెళ్ళి సరదాగా సంతోషంగా ఉత్సాహంగా గడిపారు.వృత్తిలో ఉండే అలసటను మరిచి హాయిగా సేద తీరారు. ఆదివారం పాత బొమ్మూరులోని జిపిఆర్ లేఅవుట్ గేటు ఎదురుగా ఉన్న రామకృష్ణ తోటలో జరిగిన ఈ వన సమారాధనలో మహిళలు, పిల్లలు ఉత్సాహంగా పాల్గొని కేరింతలు కొట్టి సందడి చేశారు.ఈ సందర్భంగా మహిళలకు,పిల్లలకు ప్రత్యేక ఆటలు పోటీలు నిర్వహించారు.తగ్గేదేలే అంటూ వారంతా ఈ పోటీల్లో పాల్గొని ఎవరికి వారు గెలవడానికి ప్రయత్నం చేశారు.క్రీడా స్ఫూర్తితో జరిగిన ఈ పోటీల్లో గెలుపొందిన వారందరికీ బహుమతులు అందించి ప్రోత్సహించారు.అసోసియేషన్ అధ్యక్షుడు గుల్లివల్లి వెంకటేశ్వరరావు, కార్యదర్శి పొట్నూరి వసంతకుమార్, కోశాధికారి బెవర రామారావు సారధ్యంలో జరిగిన ఈ గార్డెన్ పార్టీకి కొల్లి గణేష్,కోనా శ్రీను,సారిక శివకుమార్,మోతా వీరాస్వామి,కె.చిట్టిబాబు,ఎన్.రాహుల్,పల్లెడ ప్రకాశరావు, పారామౌంట్ ఎలక్ట్రానిక్స్, సి. హెచ్.శ్రీనివాసరావు,బొట్ల సూర్యారావు,ఆల్తి రమణ, కిరణ్ సహకరించారు.




## ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నమోదయ్యే ప్రతి అర్జీకి పరిష్కారం చూపాలి

**జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ**

**కృష్ణ జనవరి 20సూర్య న్యూస్** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం) కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా తో కలిసి పామర్రు తాహసిల్దార్ కార్యాలయంలో ప్రజల నుండి స్వయంగా అర్జీలు స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం వహించరాదన్నారు. ప్రతి అర్జీని నిశితంగా పరిశీలించి గడువులోగా పరిష్కారం చూపాలన్నారు. అర్జీలు పునరావృతం కాకుండా అధికార యంత్రాంగం పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. ఇప్పటికే పెండింగ్ లో ఉన్న అర్జీలను గడువులోగా పరిష్కరించాలన్నారు. అర్జీలు ఆన్లైన్ లోను నమోదవుతుంటాయని, అధికారులు ఎప్పటికప్పుడు వాటిని కూడా పరిష్కరించాలన్నారు. నమోదైన అర్జీలకు అవసరమైతే క్షేత్రస్థాయిలో పరిశీలించి వాస్తవ పరిస్థితులను తెలుసుకోవాలన్నారు. పరిష్కారం కాని వాటికి తగిన కారణాలను తెలపాలన్నారు. ప్రతి అర్జీకి నిర్దిష్ట కాలపరిమితి ఉంటుందని, పరిమితి లోపు పరిష్కరించి అర్జీదారుల్లో నమ్మకం కలిగించాలన్నారు. అనంతరం అధికారులతో మాట్లాడి ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన అర్జీలను నిశితంగా పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ డీకే బాలాజీ సూచించారు.ఈ కార్యక్రమంలో పామర్రు తహసిల్దార్ గూడపాటి రవికాంత్ తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే ఎదుటే పురుగుల మందు తాగిన జనసైనికుడు..!

**కృష్ణా బ్యూరో జనవరి 20సూర్య న్యూస్ :.** ఎన్నికల్లో కష్టపడి పనిచేసిన తమకు కనీస గౌరవం, గుర్తింపు ఇవ్వడం లేదని ఆరోపిస్తూ కృష్ణా జిల్లా పెడన నియోజకవర్గానికి చెందిన జనసే కార్యకర్త శీరం సంతోష్ ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు.ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ సమక్షంలోనే సంతోష్ పురుగుల మందు సేవించడంతో ఉద్రిక్తత చోటుచేసుకుంది. అధికారంలోకి వచ్చిన తర్వాత నియోజకవర్గంలోని గూడురు మండల టీడీపీ అధ్యక్షుడు తమను దూరం పెడుతున్నారని, ఏ విషయంలోనూ కలుపుకుని వెళ్లడం లేదని, అడిగితే దుర్భాషలాడారని సంతోష్ ఆరోపించాడు.ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ సమక్షంలోనే జనసేన కార్యకర్త పురుగుల మందు తాగడంతో అక్కడ ఉన్నవారంతా కంగుతిన్నారు. వెంటనే తేరుకుని సంతోష్ ను మచిలీపట్నం ఆస్పత్రికి తరలించారు. సోమవారం గూడురు మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే కాగిత కాన్వాయ్ ను తొలుత సంతోష్ అడ్డుకున్నాడు. తన బాధ వినాలంటూ ఎమ్మెల్యే కారును అడ్డగించాడు. అయితే ఎమ్మెల్యే పెద్దగా పట్టించుకోకపోవడంతో వెంటనే తన వద్ద ఉన్న పురుగుల మందు బయటకు తీసి తాగేశాడు. ఈ హఠాత్ పరిణామానికి షాకైన ఎమ్మెల్యే వెంటనే కారు దిగి జనసేన కార్యకర్తకు నచ్చుజెప్పారు.గుడూరు మండల జనసేన ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్న సంతోష్ పట్ల గూడూరు టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు పోతన స్వామి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని జనసేన నేతలు ఆరోపించారు. ఎమ్మెల్యే సూచనలతో సంతోష్ ను మచిలీపట్నం ఆస్పత్రికి తరలించగా, జనసేన నేతలు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకున్నారు. టీడీపీ నేత స్వామి తీరుపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ప్రభుత్వం అధికారంలోకి రాడానికి తాము కూడా కష్టపడి పనిచేశామని, అయితే తమ శ్రమను గుర్తించకపోగా, దుర్భాష లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.జనసేన కార్యకర్త సంతోష్ ఆత్మహత్యాయత్నం కృష్ణా జిల్లాలో కలకలం రేపింది. ఈ సంఘటనతో కూటమిలో క్షేత్రస్థాయిలో నేతల మధ్య సఖ్యత లేదన్న విషయం మరోసారి బయటపడింది. మూడు పార్టీల కార్యకర్తల మధ్య సమన్వయం కోసం ప్రత్యేకంగా కమిటీలు వేసినప్పటికీ అవేవీ పనిచేస్తున్నట్లు కనిపించడం లేదు. ముఖ్యంగా టీడీపీ నేతలు తమను నిర్లక్ష్యం చేస్తున్నారనే భావన జనసేన కార్యకర్తల్లో పెరగిపోతోందంటున్నారు. అందుకే ఇలాంటి సంఘటనలు చోటుచేసుకుంటున్నాయని విశ్లేషిస్తున్నారు.







# కె.వి.ఆర్, శ్రీమేదా ప్రైవేట్ హాస్పిటల్ డాక్టర్స్ పై చర్యలు తీసుకోవాలి

**ప్రజా సంఘాలు విద్యార్థి యువజన సంఘాలా ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు**

**ప్రొద్దుటూరు జనవరి 20 సూర్య న్యూస్ :**

స్థానిక కడప కలెక్టరేట్ నంద ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సోమవారం జిల్లా ప్రజాసంఘాలు విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు పట్టణంలోని గాంధీ రోడ్ లో ఉన్న కె.వి.ఆర్ సూపర్ స్పెషాలిటీ, శ్రీ మేధా ప్రైవేట్ హాస్పిటల్స్ డాక్టర్స్ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా పీడీ ఆనంద్ నాయక్ ప్రజా గ్రీవెన్స్ నందు పిర్యాదు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ బ్రహ్మయ్య వర్గం జిల్లా అధికార ప్రతినిధి గడ్డం నరసింహులు మాదిగ, పిఎస్ వై, ఎఫ్ ఆర్ ఎస్ ఓ, ఎం ఎస్ ఎఫ్ విద్యార్థి యువజన నాయకులు జగన్, ఓబులేష్ కత్తి , బెనర్జీ లు మాట్లాడుతూ పట్టణంలో కొంతమంది ప్రైవేట్ వైద్యులు వైద్యం అందించడానికి లక్షలాది రూపాయలు ప్రజల నుండి దోచుకోవడం జరుగుతా ఉందని, టోకెన్ ఫీజ్ 200 నుండి దాదాపు500 రూపాయలు వరకు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. మందులకు, టాబ్లెట్లు వేల నుండి లక్షల రూపాయలను తీసుకుంటున్నారు. ఎక్కువ మోతాదులో ఉన్న డ్రగ్స్ కు సంబంధించిన మందులను ప్రజలకు ఇస్తూ ప్రజల ప్రాణాలను హరించడం జరుగుతా ఉంది, ప్రజల ప్రాణాలు కాపాడవలసిన డాక్టర్లు మందుల పేరిట రోగుల పాలిట యమ పాషాలుగా మారి, వారి ఆస్తులను హరించి డాక్టర్ల ఆస్తులను పెంపుదల చేసుకుంటూ ప్రజల ప్రాణాలను గాలికి వదిలేయడం జరుగుతా ఉందని తెలిపారు. శనివారం జమ్మలమడుగు నియోజకవర్గంలోని ఎర్రగుంట్ల మండలం తుమ్మల పల్లెకు చెందిన ఒక మహిళ, డాక్టర్ల వైద్యం వికటించి చనిపోవడం జరిగినది. అందుకు బాధ్యత వహించవలసిన డాక్టర్లు బాధ్యత వహించకుండా పేషంట్ బంధువులతో అసభ్యకరంగా ప్రవర్తించడం జరిగింది. గతంలో కరోనా సమయంలో కూడా మైదుకూరు ప్రాంతానికి సంబంధించిన ఒక ముస్లిం కుటుంబాన్ని ఎక్కువ మోతాదులో మత్తు డోస్ మందులు ఇచ్చి వారి కుటుంబంలో చాలా మంది ప్రాణాలు కోల్పోయిన సంఘటన కూడా కె.వి.ఆర్ హాస్పిటల్ లో జరిగిన సంఘటనలో చాలా ఉన్నాయి. ప్రొద్దుటూరు పట్టణానికి చెందిన ఐఎంఏ యూనియన్ కూడా ఇతని పైన బహిష్కరణ వేటు చేయడం జరిగిందని తెలిపారు. డాక్టర్ సర్టిఫికెట్ను కూడా రద్దుకు గత మెడికల్ జిల్లా అధికారులు రెఫర్ చేయడం జరిగిందని తెలియజేశారు. శ్రీ మేధా న్యూరో కేర్ అంటూ ఒక ఇంట్లో హాస్పిటల్ ను ఏర్పాటు చేసి వైద్యమును వ్యాపారంగా మలుచుకోవడం జరుగుతా ఉంది. హాస్పిటల్ కు సంబంధించి నిబంధనలు ఒక్కరు కూడా పాటించకుండా ప్రైవేటు హాస్పిటల్స్ ను నడుపుతా ఉంటే జిల్లా మెడికల్ అధికారులు, జిల్లా డిసిహెచ్ఓ, డిఎంహెచ్వో,గాని ఇలాంటి సంఘటనలు చూసి చూడకుండా వదిలేయడం చాలా బాధాకరమైన విషయం అని తెలిపారు. ప్రజలను రోగాల బారిన కాపాడవలసిన డాక్టర్లు వారి ఎదుగుదల కోసం రోగుల యొక్క ఆస్తులను కరిగించుకొని వారి నుండి లక్షల రూపాయలు వైద్యం రూపంలో దండుకోవడం జరుగుతా ఉంది.చేయవలసిన ఆపరేషన్లు సక్సెస్ అంటూ ఏదో ఒక ఆపరేషన్ చేసి వారిని ఐసి లో ఉంచాము అబ్జర్వేషన్ లో ఉంచాము అంటూ అబద్ధాలు రోగుల బంధువులకు చెబుతూ వారి ప్రాణాలను హరించడం జరుగుతా ఉంది పార్కింగ్ శానిటేషన్ ఫైర్ సేఫ్టీ లేకుండా నడుస్తూ ఉన్నాయి మత్తుమందు ఇచ్చే డాక్టర్లు కూడా కడప తిరుపతి నుండి రావాల్సి ఉంటే వారు రాకుండానే ఇక్కడి డాక్టర్లతోనే మత్తుమందు ఇచ్చి కుని ఆపరేషన్స్ చేయడం జరుగుతా ఉంది ఇలాంటి సంఘటనలు అనేకం జరుగుతా ఉన్న జిల్లా అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం చాలా దుర్మార్గమైన విషయం ఈ విషయం పైన జిల్లా కలెక్టర్ కి ప్రజా సంఘాలు విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో ఫిర్యాదు చేసి ఈ హాస్పిటల్స్ ను తక్షణమే తొలగించాలని, సీజ్ చేయాలని చెప్పేసి సంఘాలుగా కోరుతున్నాము ప్రజల ప్రాణాలను కాపాడాలని "వైద్య నారాయణనో హరి "అనే పదానికి విలువ నివ్వాలని డాక్టర్స్అంటే ప్రజల ప్రాణాలను కాపాడే వ్యక్తులుగా భావించాలి అని చెప్పేసి ప్రజలు అనుకోవాలని అలాకాకుండా లక్షలు దండుకునే వైద్యులు ఉన్నారని ప్రజలు అపోహలకు గురికాకుండా చూడాలనిసంఘాలుగా జిల్లా అధికారులను ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడం జరుగుతుంది ఈ కార్యక్రమంలోప్రజా సంఘాల నాయకులు లింగమయ్య, రాము,బయన్న, రాజు,శ్రావణ్,నరసింహ గోన ఏసుదాసు, చెన్నయ్య ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## గ్రంథాలయం నందు పని వేళలు మార్పు

**ప్రొద్దుటూరు జనవరి 20సూర్య న్యూస్** స్థానిక పట్టణంలో 20 వ తేదీ నుండి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గ్రంథాలయాల సంస్థ డైరెక్టర్ మరియు కడప జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి మౌఖిక ఆదేశాల మేరకు ప్రొద్దుటూరు శాఖా గ్రంధాలయం నందు పుస్తక విభాగము, పత్రిక విభాగము పనివేళలు మార్చడమైనది. ప్రొద్దుటూరు శాఖా గ్రంధాలయము ఉదయం 8.00 గంటల నుండి రాత్రి 8.00 గంటల వరకు పనిచేయబడును . పత్రిక విభాగము ఉదయము 8.00 గంటల నుండి రాత్రి 8.00 గంటల వరకు తెరచి విధులునిర్వహించబడును.అదేవిధంగా పుస్తక విభాగము ఉదయం 8.00 గంటల నుండి మధ్యాహ్నం2:00 గంటల వరకువిధులునిర్వహించబడును పాఠకులు గమనించగలరు అని ప్రథమ శ్రేణి గ్రంథాలయ అధికారిణి టి. తిరుపతమ్మ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

## వెంకటనగరం గ్రామంలో గొంతులమ్మ జాతర ప్రారంభం

**వైభవంగా జరిగే నాలుగు రోజులు జాతర మహోత్సవాలు**

**రాజమహేంద్రవరం (రూరల్) జనవరి 20 సూర్య న్యూస్:** వెంకటనగరం గ్రామంలో ఉప్పులూరి వీర వెంకట సత్యనారాయణ ఆధ్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ గొంతేలమ్మ జాతర మహోత్సవ కార్యక్రమం సోమవారం సాయంత్రం అమ్మవారిని తీసుకు రావడంతో కార్యక్రమం ఘనంగా ప్రారంభం అయ్యింది. అనంతరం రాత్రి 7 గంటలకు వీరాంజనేయ నాదస్వర బృందం కార్యక్రమం నిర్వహించారు . రాత్రి 9 గంటలకు ఆంధ్ర ఫేమస్ విశాఖపట్నం వారి రోషన్లాల్ ఆర్కెస్ట్రా నిర్వహించడం జరిగింది. మంగళవారం 21వ తేదీ ఉదయం కనకమహాలక్ష్మి ఈవెంట్స్ చొప్పెల్ల వారి కోయ డాన్స్ కార్యక్రమం జరుగనున్నది. శ్రీ ప్రసన్న దుర్గ కళానిలయం జగ్గంపేట వారిచే అమ్మవారి వేషాలు, సాయంత్రం 6 గంటలకు కనకమహాలక్ష్మి ఈవెంట్స్ చొప్పెల్ల వారిచే కోలాటం, రాత్రి 9 గంటలకు బాలు రైడర్స్ గాజువాక వారిచే డాన్స్ హంగామా నిర్వహించబడుతుంది. బుధవారం 22 వ తేదీ ఉదయం 9 గంటలకు శ్రీ కనకమహాలక్ష్మి ఈవెంట్స్ వారిచే కోబ్రా డ్యాన్స్ చొప్పెల్ల వారిచే నిర్వహించబడుతుంది. అదేవిధంగా ఉదయం తొమ్మిది గంటలకే శ్రీను మరియు బృందం కేరళ వాయిద్యాలు జగన్నాధపురం వారిచే ప్రదర్శించబడుతుంది. రాత్రి 7 గంటలకు వెదురు మూడీ వడ్లమూరు వారిచే గారడి నృత్యాలు ప్రదర్శించబడతాయి. గురువారం 23వ తేదీ ఉదయం 8:30 గంటలకు అమ్మవారి నిమజ్జన కార్యక్రమం సందర్భంగా గారడీలు తీన్మార్ లతో వైభవంగా జరగనున్నది. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్స్ గుమ్మడి సహదేవుడు, కోల్లపు సత్యనారాయణ, మోత రమేష్ , శ్రీను, పల్లపు సుభకర్, పల్లపు రామకృష్ణ, గుమ్మడి రాజు, తదితరులు పాల్గొన్నారు.






## ఏనుగ బాధితులను... నష్టపరిహారంతో ఆదుకోవాలి

**మండల పార్టీ.అధ్యక్షుడు బెల్లంకొండ మురళి**

**చిన్నగొట్టిగల్లు జనవరి 20 సూర్యా న్యూస్:** ఏనుగుల దాడులలో నష్టపోయిన బాధితులను ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు బెల్లంకొండ మురళి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం బాకరాపేట శ్యామల రేంజ్ అటవీ శాఖ అధికారి వెంకటరమణకు అధ్యక్షుడు బెల్లంకొండ మురళి ఆధ్వర్యంలో కుటుంబ శ్రేణులు రైతులు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు బెల్లంకొండ మురళి స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత రెండు మూడు నెలలుగా ఏనుగులు గుంపు బీభత్సం చేసి రైతు పంటలను నాశనం చేశాయని అన్నారు. అప్పో సప్పో చేసి పంటలను పండించుకుంటున్న రైతులకు ఏనుగుల దాడులతో నిస్సహాయ స్థితిలో కి వెళ్లిపోయారని ఆయన తన అసహనాన్ని వ్యక్తం చేశారు. ఏనుగుల దాడులలో నష్టపోయిన వరి పంట రైతులకు ఎకరాకి లక్ష రూపాయలు టమోటా ఇతరత్రా పంటలకు రెండు లక్షల రూపాయలను నష్టపరిహారంగా ప్రభుత్వం అందించి రైతులను ఆదుకోవాలని కోరారు. నారావారిపల్లి ఉపసర్పంచ్ రాకేష్ కుమార్ ఏనుగుల దాడులలో మరణించడం తమను ఎంతగానో తీవ్రంగా కలచివేసిందన్నారు.వారి కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలన్నారు. ఏనుగుల దాడులలో నష్టపోయిన ప్రతి కుటుంబాన్నికి నష్టపరిహారం అందించాలని ఆ దిశగా అధికారులు చేపట్టాల్సిన చర్యలు వేగవంతం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాగచంగమ నాయుడు మాజీ సర్పంచ్ సుబ్రమణ్యం గ్రామ కమిటీ అధ్యక్షుడు వెంకటరత్నం మునిస్వామి నాయుడు రెడ్డి ముని రామయ్య రెడ్డివారి పల్లి రాధా నాగిరెడ్డి మౌలాలి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ముగ్గుల పోటీలలో విజేతలకు బహుమతి ప్రదానం చేసిన శాసన సభ్యులు బత్తుల బలరాం

**తూర్పుగోదావరి /రాజానగరం జనవరి 20 సూర్య న్యూస్:** రాజానగరం నియోజకవర్గ పాత వెలుగుబంద గ్రామంలో ఎన్డీఏ కూటమి నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన ముగ్గుల పోటీలు కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొని శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ పాల్గొన్నారు. ఈ పోటీల్లో పాల్గొన్న వారికి అభినందనలు తెలియజేసిన శాసనసభ్యులు బత్తుల అనంతరం ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# జీవ వైవిధ్య సంరక్షణా బాధ్యత మనందరిది

**మండల పార్టీ పార్టీ అధ్యక్షుడు బెల్లంకొండ మురళి**

**రైతులు పశు ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి - చిన్న గొట్టిగల్లు మండల క్లస్టర్లస్టర్ ఇన్చార్జ్ కొట్టే శివకుమార్**

**సంక్షేమంతో మెరుగైన జీవనోపాధి-మునస్వామి నాయుడు**

**చిన్నగొట్టిగల్లు జనవరి 21 సూర్య న్యూస్ :** జీవవైవిద్యాన్ని సంరక్షించుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని చిన్నగొట్టిగల్లు మండల అధ్యక్షుడు బెల్లంకొండ మురళి అన్నారు. సోమవారం చిట్టిచర్ల పంచాయతీ సర్పంచ్ నాగ చెంగమ నాయుడు ఆధ్వర్యంలో నగరి నందు పశు ఆరోగ్య శిబిరాన్ని వెటర్నరీ ఏ డి రమణ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడుబెల్లంకొండ మురళి మాట్లాడుతూ పశుపక్షాదుల సంరక్షణ, పశు ఉత్పాదకతను పెంపొందించుట, వ్యాధి నిరోధక శక్తిని పెంపొందించే విషయాలపై వివరించారు. క్లస్టర్ ఇన్చార్జ్ కొట్టే శివకుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పశు ఆరోగ్య శిబిరాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పశు యాజమాన్య పద్ధతులు గురించి తెలుపుతూ పశు ఆరోగ్య చికిత్స అంబులెన్సులను సద్వినియోగం చేసుకొని పశుసంపదను కాపాడుకోవాలని కోరారు. సర్పంచ్ నాగచంగమ నాయుడు మాట్లాడుతూ పశు సంరక్షణ కోసం ఎన్ఆర్ఈజీఎస్ పథకం ద్వారా పశుగ్రాసాలకు ప్రభుత్వం ఆర్థికంగా చేయూతనిస్తున్నదని అన్నారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మునస్వామి నాయుడు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమర్థవంతమైన పాలనలో ప్రభుత్వ పథకాల అమలను,వాటిని సక్రమంగా అర్హులకు అందించడంలో ఎమ్మెల్యే పులివర్తి నాని చేస్తున్న కృషి అభినందనీయన్నారు. పశువుల సంరక్షణ కోసం అమలు చేస్తున్న గోకులాలను పార్టీలకు అతీతంగా, మునుపెన్నడు ఇవ్వనన్ని మిని గోకులాలను ఈ కూటమి ప్రభుత్వం లో అత్యధికంగా రైతులందరికీ మినీ గోకులాలను అందించిన ఘనత ఎమ్మెల్యే పులి వర్తి నానికే దక్కుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని తమ జీవన మనుగడలను మెరుగుపరుచుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో భాకరాపేట వెటర్నరీ డాక్టర్ స్రవంతి టి సురేష్ బాబు భాకరాపేట గ్రామ కమిటీ అధ్యక్షుడు వెంకటరత్నం ఆనంద్ రవీంద్ర గోపి నందు శివ సహదేవ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి రత్న రమణ, చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సూర్య
మంగళవారం 21 జనవరి, 2025

# భారతి మిస్సింగ్ కేసును చేధించాలి

**కుల, ప్రజా, విద్యార్థి, యువజన, మహిళా సంఘాల ఐక్య వేదిక డిమాండ్**

**కర్నూలు జనవరి 20సూర్య న్యూస్** : కల్లూరు మండలం నాయకుల్లు గ్రామంలో జనవరి 1వ తేదీన భారతి ఏ శ్రీలక్ష్మి మిస్సింగ్ కేసును విచారించడంలో పోలీసుల నిర్లక్ష్య ధోరణి నశించాలని,



మిస్సింగ్ కేసు విచారణకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేయాలని నేడు కర్నూలు కలెక్టర్ కార్యాలయం ముందు జరిగిన ధర్నాలో ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూకల్లూరు మండలం నాయకుల్లు గ్రామంలో జనవరి 1వ తేదీన ఉదయం 11 గంటల సమయం నుండి వివాహిత మహిళ భారతి ఏ శ్రీలక్ష్మి కనిపించకుండా కనిపించడం లేదు. భారతి కాలువలో దూకి ఆత్మహత్య చేసుకున్నది అని పోలీసులు చెబుతున్నారు. కానీ కాలువలో దూకి ఆత్మహత్య చేసుకున్న భారతి శవాన్ని గానీ మరి ఇతర ఏలాంటి ఆధారాలు గాని పోలీసులు సేకరించలేదు. ఉలిందకొండ పోలీసు స్టేషన్ హౌస్ ఆఫీసర్ బాధితుల స్టేట్మెంట్ గాని ప్రజాసంఘాల సూచనలను గాని పరిగణలోకి తీసుకోకుండా ఏకపక్ష ధోరణితో వ్యవహరిస్తూ నిర్లక్ష్యంగా విచారణ కొనసాగిస్తూ కేసును నీరు గారిచే ప్రయత్నం చేస్తున్నారు. బాధితలు, గ్రామస్థులు ప్రజాసంఘాల ప్రతినిధులు అందరి ప్రధానమైన ఆరోపణజనవరి ఒకటో తేదీ నుండి కనిపించకుండా పోయిన భారతి తల్లిదండ్రులు అనగా బాధితులు ఈ రోజు వరకు ఉలిందకొండ పోలీసు స్టేషన్ దగ్గర ఉన్నా వారికి సరైన సమాధానం పోలీసు అధికారులు ఇవ్వడం లేదు. పైగా నాయకుల్లు గ్రామంలోని కొంతమంది గతంలో జరిగిన పలు నేరాలల్లో పాల్గొన్నారని, రాజకీయ పలుకుబడితో ఆ నేరాలపై ఏలాంటి విచారణలు జరగలేదన్నది వాస్తవం. ఈరోజు జరిగిన భారతి మిస్సింగ్ కేసు కూడా రాజకీయ పలుకుబడివల్ల విచారణ జరపడంలో పోలీసుల నిర్లక్ష్యం స్పష్టంగా కనబడుతుంది. కేసు విచారణను నిష్పక్షపాతంగా జరపకుండా నిందితులను కాపాడే ధోరణిలో పోలీసు అధికారులు వ్యవహరిస్తున్నారు. గ్రామంలో గుప్త నిధులకోసం తవ్వకాలు జరిగినా, మహిళలపై లైంగిక దాడులు జరిగినా పోలీసులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ నేరాలను అరికట్టడంలో విఫలమయ్యారు. కావున భారతి అదృశ్య కేసును మహిళా పోలీసు ఉన్నతాధికారితో విచారణ జరిపించి వాస్తవాలు బహిర్గతం చేయాలని తమరిని సవినయంగా కోరుచున్నాము. నాయకల్లు గ్రామంలో కొంతమందికి వున్న రాజకీయ పలుకుబడివల్ల విచారణకు నోచుకోని పలు నేరాల కేసులు... 1. ఉలిందకొండ పెట్రోల్ బంకులో దోపిడీ చేసి అందులో పనిచేస్తున్న అబ్బాయిని చంపిన సంఘటన 2. తెలంగాణ రాష్ట్రం ఉండవల్లి మండలం కంచుపాడు గ్రామంలో మాజీ ఎమ్మెల్యే శిఖామణి అల్లుడిని చంపిన సంఘటన 3. వెల్దుర్తి మండలం అల్లుగుండు దగ్గర బస్సు దోపిడీ చేసిన సంఘటన, సంఘటనను చూసిన ప్రత్యక్ష సాక్షిని నరికి చంపిన సంఘటన 4. కిరాయి తీసుకొని చిందుకూరు శివరామిరెడ్డిని చంపిన సంఘటన. 5. నాయకల్లు దళితుడైన సుంకన్నను కొట్టి చంపిన సంఘటన 6. డోన్, బేతంచర్ల మండలాలలో పొలాల్లో మోటార్ల దొంగతనాలు చేసిన సంఘటన. మరియు నాయకల్లు గ్రామంలో గుప్త నిధుల కోసం జరిపిన తవ్వకాల కేసులు. ఈ కార్యక్రమంలో పట్నం రాజేశ్వరి,శేషఫణి,ఎరుకల రాజు,నంది విజయలక్ష్మి, కె జయన్న,క్రాంతి కుమార్, యం.అశోక్ కుమార్,తాటికొండ కుళ్ళయప్ప,నక్కలమిట్ట శ్రీనివాసులు,కైలాష్ నాయక్,భారత్ కుమార్ ఆచారి,పగడాల ఆనంద్ బాబు, ఇక్బాల్, భాస్కర్, భారతమ్మ, పాలెం రాధ,సుంకమ్మ,ఎలిషమ్మ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ ఉపకులాల గుండె చప్పుడు

# (ఏబిసిడి) ఎస్సీ వర్గీకరణ

**రాయలసీమ జిల్లాల అధ్యక్షులు చిప్పగిరి లక్ష్మీనారాయణ మాదిగ**

**గుంతకల్లు జనవరి 20 సూర్య న్యూస్:** ఆంధ్ర వాడు అనంతపురం కలెక్టర్ కార్యాలయంలోని రెవెన్యూ భవన్ నందు ఎస్సీ వర్గీకరణ అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏకసభ్య




కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రాను కలిసి ఎబిసిడి వర్గీకరణ చేయాలని ఎమ్మార్పీఎస్ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఆర్.జె. ప్రకాష్ మాదిగ వర్గం) రాయలసీమ జిల్లాల అధ్యక్షులు చిప్పగిరి లక్ష్మీనారాయణ మాదిగ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రాయలసీమ జిల్లాల అధ్యక్షులు చిప్పగిరి లక్ష్మీనారాయణ మాదిగ మాట్లాడుతూ గత 30 సంవత్సరా లుగా అలుపెరగకుండా మాదిగల యొక్క సంకల్పం ఏబిసిడి వర్గీకరణ పై ఎన్నో పోరాటాలు చేసి ఎంతోమంది మాదిగలు అమరులైన సందర్భాలు ఉన్నాయి. ఇంతవరకు ఏ ప్రభ సత్వాలు వచ్చినా మా తలరాత మారలేదు ఇప్పటికైనా మా మీద కనువిప్పు కలిగించి జవాభా దామాషా ప్రకారం 59 ఉప కులాలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఎంఆరి ఎస్ (ఆర్ జె ప్రకాష్ మాదిగ వర్గం) తరపున డిమాండ్ చేస్తున్నాము. గతంలో ఎస్సీ వర్గీకరణ జరిగినప్పుడు ఏబిసిడిలుగా వర్గీకరించి మాదిగ మాదిగ ఉపకులాలకు 22,000 ఉద్యోగ లు రావడం జరిగింది. అదేవిధంగా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అదేవిధంగా కొనసాగించాలని ఏకసభ్య కమిషన్ రాజీవ్ గంజాస్ మిశ్రాకి అనంతపురం జిల్లా ఏపి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జిల్లా రెవిన్యూ భవనం నందు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఎస్సిలోని ఉప కులాలకు సమాన వాటా సమాజంలో స్వేచ్ఛ, హక్కులు పొందడం ఎంత అవసరమో ప్రభ సత్వ సంక్షేమ ఫలాలు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో సమాన అవకాశాలు దక్కాలన్నారు. న్యాయమైన వర్గీకరణ కోసం ఏళ్ల తరబడి అనేక పోరాటాలు, త్యాగాలు బలి దానాలు చేసిన చరిత్ర మాదిగలకు ఉందన్నారు. ఇప్పటికైనా ఎస్సిల్లోని 59 ఉపకులాలకు న్యాయం జరిగేలా చాడాలని ఎస్సీ ఏక సభ్య కమిషన్ చైర్మన్ ను చిప్పగిరి లక్ష్మీనారాయణ మాదిగ కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కె.యల్. స్వామి దాస్ మాదిగ, రాయలసీమ జిల్లాల అధికార ప్రతినిధి అక్కులప్ప మాదిగ, సత్యసాయి జిల్లా అధ్యక్షులు గంగాద్రి మాదిగ, అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు సంపత్ మాదిగ, ఎస్సీ ఎస్టీ రక్షణ సమితి అధ్యక్షులు మహేంద్ర, కళ్యాణదుర్గం తాలుకా అధ్యక్షులు గోవిందు మాదిగ, మడకశిర తాలుకా అధ్యక్షులు రామాంజనేయులు మాదిగ, ఉరవకొండ తాలుకా అధ్యక్షులు చెన్నప్ప మాదిగ, ఉపాధ్యక్షులు సురేష్ మాదిగ, చిప్పగిరి మండల అధ్యక్షులు కరెంటు గోవిందు మాదిగ, మరియు వీరాంజనేయులు పాల్గొన్నారు.

## అసంఘటిత కార్మికులు ఈ- శ్రామ్ పోర్టల్

# రిజిస్ట్రేషన్ చేసుకోండి

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల జనవరి 20 సూర్య న్యూస్ :** అసంఘటిత కార్మికులకు సామాజిక భద్రత కల్పించేందుకు ఈ- శ్రామ్ పోర్టల్ ను ప్రభుత్వం ప్రవేశపెట్టిందని అసంఘటిత కార్మికులందరూ



నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. భవన కార్మికులు, వలస కార్మికులు, ఇండ్లలో పనిచేసేవారు, వ్యవసాయ కూలీలు, వీధి వ్యాపారస్తులు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ వర్కర్లు, మత్స్య కార్మికులు, ఉపాధి వేతనదారులు, లఘు వ్యాపారస్తులు తదితర కార్మికులందరూ ఈ- శ్రామ్ పోర్టల్ లో నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రమాదవశాత్తు ఏదైనా సంఘటనలు జరిగితే ఒక్కొక్క వ్యక్తికి రెండు లక్షల రూపాయల పరిహారం ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. జిల్లాలో ఇప్పటివరకు ఎనిమిది మంది కార్మికులకు 16 లక్షల రూపాయలను చెల్లించడం జరిగిందన్నారు. ఇంకా 5,20,274 మంది రిజిస్టర్ చేసుకోవాల్సి ఉందని ఇందుకు సంబంధిత అధికారులందరూ ప్రత్యేక దృష్టి సాధించి సంఘటిత కార్మికులను నమోదు చేయించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# రెడ్ బుక్ పేరిట రాక్షస పాలన"- కాకాణి

**పోలీసులు తీరు మార్చుకోకపోతే ప్రైవేట్ కేసులు వేస్తాం...జిల్లావ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలను కూటమి ప్రభుత్వం ఇబ్బంది పెడుతుంది**

**నెల్లూరు జనవరి 20 సూర్య న్యూస్ :** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో తెలుగుదేశం వాళ్ల దాడిలో



గాయాలపాలై, చికిత్స పొందుతున్న ముత్తుకూరు మండల బిట్-2 ఎంపీటీసీ సభ్యులు వెంకటేశ్వర్లును పరామర్శించి, వెంకటేశ్వర్లు ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్న మాజీ మంత్రి వర్యులు మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు డా??కాకాణి గోవర్ధన్ రెడ్డి పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి నిత్యం దాడులు, విధ్వంసాలు ప్రజలని అన్ని రకాల ఇబ్బందులకు గురిచేస్తూ, విధ్వంస పాలనకి శ్రీకారం చుట్టడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో రెడ్ బుక్ పేరిట రాక్షస పాలన జరిగేటువంటి పరిస్థితులు ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా, జిల్లా వ్యాప్తంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల మీద దాడులు చేయడం, వాళ్ల ఆస్తులు ధ్వంసం చేయడం, వాళ్ల భూములను ఆక్రమించడం, ప్రశ్నించినటువంటి వారి మీద దౌర్జన్యం చేయడం, అరాచకాలను అడ్డుకున్న వ్యక్తులపై అక్రమ కేసులు నమోదు చేయిస్తున్నారు. కూటమి ప్రభుత్వ తీరు చూస్తుంటే, మేము దాడులు చేస్తాం, మేము విధ్వంసపాలన కొనసాగిస్తాం, ఎవరైనా ప్రశ్నిస్తే కేసులు పెడతాం అన్నట్లుగా పాలన సాగిస్తున్నారు. నెల్లూరు జిల్లాలో ముత్తుకూరు బిట్-2 ఎంపిటీసి వెంకటేశ్వర్లు మీద హత్యా ప్రయత్నం జరిగింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి సంబంధించినటువంటి నాయకుడు, ఎంపిటీసి గా గెలుపొందినటువంటి వ్యక్తి, ప్రజాప్రతినిధిగా అక్కడ ఉన్నటువంటి ప్రజలకి అవసరాలు తీర్చేటువంటి వ్యక్తి, అటువంటి వ్యక్తి మీద ఈరోజు దాడిచేయడం అనేటువంటిది దారుణం అని తెలిపారు. దాడిలో వెంకటేశ్వర్లు కు తల మీద నాలుగు కుట్లు



పడ్డాయి, తీవ్రమైనటువంటి రక్తస్రావం జరిగింది తొంటె విరిగిపోయింది, ఈరోజు డాక్టర్లు దానికి సర్జరీ చేయాలని చెప్పడం జరిగింది. %ఖ%నిన్న సాయంకాలం దాడి జరిగితే ఉదయం వచ్చి పోలీసులు విచారించారు తప్ప, ఇంతవరకు నిందితుడ్ని అదుపులోకి తీసుకోలేదు అని మంది పడ్డారు. వారి పరిస్థితి చూస్తే నామమాత్రపు కేసులు పెట్టి, వదిలివేస్తారా! అనే అనుమానం ఉందన్నారు. పోలీసులు తెలుగుదేశం పార్టీ నాయకులు ఏం చెప్తే అది చేస్తున్నారు తప్ప చట్టబద్ధంగా వ్యవహరించడం లేదు. నేను జిల్లా ఎస్పీ కి చెప్పేది, ఇదే పందా కొనసాగితే, జిల్లాలో రెడ్ బుక్ పేరిట రాక్షస పాలన గనుక కొనసాగితే, గ్రామాల్లో శాంతిభద్రతలకు ఆటంకం కలుగుతాయి అని హెచ్చరించారు. అధికారులు తెలుగుదేశం పార్టీ నాయకులు చెప్పినట్టుగా చేస్తూ, విర్రవీగితే ఈరోజు మీరు పాపాలకు పాల్పడితే, ఆ పాపాలు శాపాల్లాగా మీకు వెంటాడుతాయి అని చెప్పారు. రేపు మరలా ఈ రాష్ట్రంలో ఎప్పుడు సార్వత్రిక ఎన్నికలు జరిగినా, సార్వత్రికఎన్నికల కౌంటింగ్ ట్రెండింగ్ చూసిన తర్వాత ఈ రాష్ట్రంలో కూడా కూటమి నేతలు ఉండేటువంటి పరిస్థితులు కూడా ఉండవు, ఎక్కడ వాళ్ళు అక్కడ పరారు అవుతారు. మీరు ఉండి ఉద్యోగం చేయాల్సినటువంటి వాళ్లు కాబట్టి అధికారులు ఎవరైనా సరే ఈరోజు మీరు నిష్పక్షపాతంగా వ్యవహరించండి తప్ప పక్షపాత ధోరణితో వ్యవహరిస్తే, భవిష్యత్తులో మీరు అనేక రకాలైనటువంటి ఇబ్బందులు పడాల్సినటువంటి పరిస్థితి ఏర్పడుతుంది అని తెలిపారు. ఏడు నెలల్లోనే ఈరోజు అన్ని వర్గాల ప్రజలు, రైతుల దగ్గర నుంచి, మహిళల దగ్గర నుంచి, ప్రతి ఒక్కరు ఈ ప్రభుత్వానికి ఎందుకు ఓటు వేశామా !, ఈ ప్రభుత్వాన్ని ఎందుకు గద్దెని ఎక్కించామా! ఎందుకు ఈ



విధంగా బ్రతుకులను బుగ్గిచేసుకున్నామా! అనేటువంటి బాధ ప్రజల్లో ఉంది. ఖచ్చితంగా ఈసారి, 175 స్థానాల్లో తెలుగుదేశం పార్టీని, కూటమిని తరిమికొట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు అని చెప్పారు. అన్యాయాలు, అక్రమాలు జరిగినా పోలీసు అధికారులు సరియైన కేసులు పెట్టకుండా, ఉదాసీనంగా వ్యవహరించినటువంటి కేసులను మరలా విచారణ జరిపించి, నిందితులను శిక్షించడంతో పాటు బాధ్యులైనటువంటి వ్యక్తులను, సహకరించిన అధికారులను విడిచిపెట్టేది ఉండదు. పోలీసులు కేసు నమోదు చేసి చర్యలు తీసుకోనటువంటి నేపథ్యంలో తప్పనిసరిగా ప్రైవేట్ కేసులు వేసి, చట్టం ప్రకారం న్యాయ పోరాటం చేస్తాం తెలిపారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎవ్వరూ కూడా భయపడాల్సినటువంటి అవసరం లేదు దాడులు జరుగుతున్నాయి, కేసులు పెడుతున్నారు మీకు అండగా నిలిచి, మీకోసం పోరాడేందుకు మీ వెంట నిలబడేందుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుంది. జగనన్న మరలా ముఖ్యమంత్రిగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మంచి రోజులు, మంచి భవిష్యత్తు ముందుంది ఎవరూ అధైర్యపడవద్దు. నేడు కూటమి నేతలు చేసే ఆరాచకాలకు రేపు తిరిగి భారీ మూల్యం చెల్లించుకోవల్సినటువంటి పరిస్థితి తెలుగుదేశం పార్టీకి చెందిన వారికి, వాళ్ళకి సహకరిస్తున్న అధికారులకి ఏర్పడుతుంది అని చెప్పారు. పై ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


# చేనేత కులస్థులను పరామర్శించిన ఎంపి

**నా అనుకున్న వారి కోసం ఎందాకైన నేనూ వస్తా**

**మన ప్రభుత్వం వచ్చాక కూడా తేదేపా కార్యకర్తలు బాధ పడితే సహించను**

**కార్యకర్త లేనిదే మేము లేము హిందూపురం ఎంపీ బీ.కే పార్థసారథి**

**సోమందేపల్లి జనవరి 20 సూర్య న్యూస్** మండల ఉపాధ్యక్షుడు ఆకుల రమన కుమారులను పరామర్శించారు హిందూపురం పార్లమెంటు సభ్యులు బికే పార్థసారథి,ఆదివారం సోమందేపల్లీ





లోని సప్తగిరికాలనీ లో గల ఆకుల రమన ఇంటికి వచ్చారు ఎంపి పార్థసారథి,ఈ సందర్భంగ రెండు వారాల క్రితం హేమంత్,అనిల్ పై జరిగిన నూని దాడి గురించి అడిగి తెలుసుకున్నారు,దాడికి గల ముఖ్య కారణం ఏంటని ఆరా తీసారు,ఈ సందర్భంగ ఎంపి పార్థసారథి మాట్లాడుతు తెదేపా కోసం కష్ట పడిన ప్రతి కార్యకర్త బాగుండాలని,తేదేపా జెండా మోసిన ప్రతి వీరుడికి అండగ నేను ఉంటానని,మన ప్రభుత్వం వచ్చాక కూడా తేదేపా కార్యకర్త కష్టాల్లో,బాధల్లో ఉన్నాడంటే అది బాధాకరం అని,ఏ క్షణమైన,ఎ అవసరమైన జెండా మొసిన ప్రతి కార్యకర్తకు కొండంత అండగ నేనుంటా అని హామీ ఇచ్చారు,ఇందులో భాగంగ సోమందేపల్లి మండల తొగటవీర క్షత్రీయ సంఘం అద్యక్షులు సిసి హరిదాస్ బికే పార్థసారథిని శాలువాతో సన్మానించి, బోకే అందించారు, ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు ఆకుల రమణ, టిడి బాబా, బోర్ గోపాల్, జేసిబి మారూతి, అశ్వర్థనారాయణ, రంగన గోపాల్,గట్టా మహేంద్ర, గోపాల్ యాదవ్ ,నాగమణి, లబ్లీ సతీష్,మైలరు, అసుర,వడ్డి శివప్ప, మన్సూర్, చంద్రా, రాజేష్, గంగాధర్ తదితరులూ పాల్గోన్నారు.

## గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డు పనులు

# అడ్డుకున్న రైతులు

**తమ పొలాలకు అండర్ పాస్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలని పనులు అడ్డుకున్న రైతులు**

**గోరంట్ల జనవరి 20 సూర్య న్యూస్** మండల పరిధిలోగల కొండాపురం పంచాయతీ మల్లెల మరియు రామపురం గ్రామ రైతులు తమ వ్యవసాయ పొలాలకు



వెళ్లేందుకు అండర్ పాస్ బ్రిడ్జి తో పాటు సర్వీస్ రోడ్డు నుఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ రైతులు సోమవారం పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. దాదాపు రెండు గంటలకు పైగా తమ సమస్యలు పరిష్కరించి రోడ్డు పనులు నిర్వహించాలని రైతులు రోడ్డు పనులు నిర్వహిస్తున్న వాహనాలను అడ్డుకున్నారు,రైతులకు సంబంధించిన 500 ఎకరాలకు పైగా అటువైపు ఉన్నాయని అయితే మధ్యలో గ్రీన్ ఫీల్డ్ హైవే ఆరు వరసల రహదారి నిర్మాణంచేపడుతుండడంతో తమ పొలాలకు వెళ్లేందుకు పూర్తిగా ప్లాన్ మార్క్ లో ఉన్న రహదారి మూసివేసి రోడ్డు నిర్మాణం చేపడుతున్నారని దీంతో మా వ్యవసాయ పొలాలకు వెళ్లేందుకు ఎలాంటి సౌకర్యం లేదని ఆందోళన వ్యక్తం చేశారు,ఇప్పటికే రెవెన్యూ అధికారుల దృష్టికి హైవే అధికారుల దృష్టికి తీసుకెళ్లినపట్టించుకోవడంలేదని వాపోయారు, ఇలాగే నిర్లక్ష్యం చేసి రోడ్డు పనులు పూర్తి చేసి వెళితే తాము ఎలా వ్యవసాయ పనులు చేపట్టాలని ఎవరికీ మా సమస్యలు చెప్పుకోవాలని నేను ఫీల్ హైవే పనుల వద్ద బైఠాయించి నిరసన తెలిపారు, అయితే ఈ విషయంపై తహసిల్దార్ మారుతితో వివరణ కోరగా కొంత దూరంలో అండర్ పాస్ బ్రిడ్జి ఉందని దాని నుండి రెండు వైపులా సర్వీస్ రోడ్డు నిర్మాణం చేపట్టి రైతులకు పొలాలకు వెళ్లేందుకు సౌకర్యం కల్పించేలా హైవే అధికారులకు జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లామని ఆ మేరకు తాము కూడా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# టిడిపితోనే చేనేతలకు స్వర్ణ యుగం

**నేతన్నలను అన్ని విధాలుగా ఆదుకుంటాం...చేనేతకు పూర్వ వైభవం తెస్తాం**

**దేశంలో వ్యవసాయ రంగం తరువాత అతి పెద్ద రంగం చేనేత..పోగు పోగు పోగేసి,దాన్ని చీరగ నేసి ఆడవారి మానాన్ని కాపాడూతున్న ఘనత నేతన్నది**

**సోమందేపల్లి జనవరి 20 సూర్య న్యూస్** సోమందేపల్లి లో స్మాల్ క్లస్టర్ డెవలప్మెంట్ కార్యక్రమంలో భాగంగా 14.40 లక్షలతో



వర్క్ షెడ్లు నిర్మించడానికి 24 మందికి పంపిణీ చేసిన మంత్రి సవిత,ఈసందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలతోనే చేనేతలకు స్వర్ణ యుగమని రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ తెలిపారు. సోమందేపల్లి మండల కేంద్రంలోని చౌడేశ్వరి కళ్యాణ మండపం నందు సోమందేపల్లి క్లస్టర్ చేనేత కార్మికులకు మొదట విడతగా మంజూరైన 24 మందికి 14.40 లక్షల రూపాయలతో వర్క్ షెడ్లు నిర్మించుటకై నిధులు విడుదల చేయడం జరిగిందని చెక్కును పంపిణీ చేసిన మంత్రి సవిత, తెలుగుదేశం పార్టీతోనే చేనేతలకు పూర్వవైభమని మంత్రి సవిత అన్నారు. మొత్తం 80 మంది చేనేత కార్మికుల గాను 21.41 లక్షలతో 240 హుక్స్ జాకార్డ్స్ మోటార్స్ తో కూడిన లిఫ్టింగ్ మిషన్ పరికరాలు మరియు ఫ్రేమ్ రూమ్స్ సెట్స్



అందించడం జరుగుతుందని అందులో భాగంగా మొదట విడతలో భాగంగా 24 మంది చేనేత కార్మికులు గాను 14.40 లక్షలతో షెడ్లు నిర్మించుటకై నిధులు విడుదల చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. అదేవిదంగా చేనేతలకు ఎన్టీఆర్ భరోసా కి పథకం కింద 50 సంవత్సరాలు పైబడిన చేనేత కార్మికులకు ఒక్కొక్కరికి నెలకు 4000 రూపాయలు మొత్తం అందజేస్తున్నదని మంత్రి తెలిపారు. అదేవిధంగా చేనేత ముద్ర పథకం కింద చేనేత వృత్తిపై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్న వారికి 50 వేల నుండి రెండు లక్షల వరకు బ్యాంకుల ద్వారా రుణ సౌకర్యం కల్పించబడుతున్నదని మంత్రి తెలిపారు .జిల్లాలోని సోమందేపల్లి నందు 116.62 లక్షలతో 164 మంది చేనేత కార్మికులకు కొరకు చేనేత క్లస్టర్ ఏర్పాటు చేయబడినదని



అదేవిధంగా హిందూపురంలోని 292 మంది చేనేత కార్మికులకు హిందూపురం చేనేత క్లస్టర్ మంజూరు అయ్యినదని,ధర్మవరం నందు చేనేత కార్మికుల కొరకు ధర్మవరం మెగా చేనేత క్లస్టర్ను ఏర్పాటుకు కొరకు ప్రస్తుతం బేస్ లైన్ సర్వే కొనసాగుతున్నదని మంత్రి సవితమ్మ తెలిపారు. అదేవిధంగా ప్రధానమంత్రి సూర్య ఘర్ సబ్సిడీ సోలార్ పథకాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని తెలియజేసిన మంత్రి సవిత , ఈ కార్యక్రమంలో చేనేత మరియు జౌళి శాఖ విద్యుత్ శాఖ అధికారులు కూటమి నాయకులు చేనేతలు తదిరులు పాల్గొన్నారు.